


తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

Estd : 2002

www.janamsakshi.org

శుక్రవారం 12.01.2024 | సంపుటి : 10 సంచిక : 183 | పేజీలు : 12 వెల: రూ. 4/- | Follow :

RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్







## బీఆర్ఎస్‌గా పేరు మార్పు కూడా

# శాపమే..

**తెలంగాణ శబ్దం వినిపించకపోవడాన్ని మెచ్చని జనం**

**'జనంసాక్షి' అసెంబ్లీ ఎన్నికల సర్వేల్లోనూ పెదవి విరిచిన ఓటర్లు**

### మహారాష్ట్రకు ఇచ్చిన సమయంతో ఆ పార్టీకి మహానష్టం

దక్షిణాది రాష్ట్రాల్లో హ్యాట్రిక్ సీఎంగా రికార్డు కొట్టాలని భావించిన భారాసా పార్టీకి జరిగిన నష్టాల్లో మారిన పేరు కూడా ఒకింత నష్టం చేసింది. తెలంగాణ పదం వినిపించకపోవడం వల్ల ప్రజలకు ఆపార్టీ దూరమైంది. స్వరాష్ట్రంలో ఎన్నికలు ముంచుకొస్తున్న కీలక తరుణంలో మహారాష్ట్రలో పార్టీ విస్తరణ కోసం హెచ్చు సమయం కేటాయించడమూ చేటుచేసింది. ఆ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ వేసుకోవాల్సిన ఎత్తుగడలు వేసుకోకపోవడం వల్లనే తీవ్ర నష్టం జరిగినట్టు తెలుస్తోంది. అధికారం కోల్పోయి నెలరోజులు గడిచిపోతున్నా ఇవే విషయాలు మళ్లీ ప్రస్తావనకు వస్తుండటం, పార్టీలో నేతల మధ్య తీవ్ర చర్చకు దారితీస్తుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

**బీఆర్ఎస్ ఓటమిపై సమీక్ష-1**

**హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి):** 'గుణాత్మక మార్పు' పేరిట జాతీయ స్థాయిలో విస్తరించాలని భావించిన ఆ పార్టీ అధినేత నిర్ణయాల దరిమిలా టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జాతీయ స్థాయి నేతలతో సమాలోచనలు, వరుస భేటీలతో బీఆర్ఎస్ అధినేత బిజీబిజీగా గడిపారు. ఎన్నో వేదికలపై కాంగ్రెస్ మినహా ప్రత్యామ్నాయ ఫ్రంట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ పార్టీతో చెప్పుకోదగ్గ నేతలు కలిసి రాకపోవడం, జాతీయ స్థాయి పార్టీలు కేసీఆర్‌తో జతకట్టేందుకు విముఖత చూపడంతో ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా మారిపోయింది. ప్రత్యామ్నాయ ఫ్రంట్ కూడా అట కెక్కింది. బీఆర్ఎస్ పేరుతో ఆకర్షణ పెరుగుతుం దని అధిష్టానం భావించినా.. విశ్లేషకులు, మేధావులు దానిని ముందు నుంచీ ఏకీభవించలేదు. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు సీఎం కేసీఆర్ ఎక్కువ సమయం కేటాయించారు. అక్కడ సభలూ, సమావేశాల పేరిట రోజుల తరబడి గడిపారు. స్థానిక నాయకులను, కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చుకోవ డంపై ఆసక్తి కనబరిచారు. ప్రగతిభవన్, తెలంగాణభవన్ వేదికగానూ ఈ చేరిక పర్వం కొనసాగించారు. అందులో పేరున్న నేతలెవరూ చేరడంలేదని ప్రతిపక్షాలు విమర్శలు ఎక్కుపెడుతూనే వచ్చాయి. సరిగ్గా తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ పేరును మార్చి తెలంగాణ సెంటిమెంట్‌ను దూరం

మిగతా 2లో..

### 'జనంసాక్షి' సర్వేల్లోనూ వెల్లడి

ఎన్నికల సర్వేల్లో భాగంగా జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్న 'జనంసాక్షి' సంస్థ రాష్ట్రవ్యా ప్తంగా సర్వేలు చేప ట్టిన విషయం విదితమే. లక్షలాది మంది అభిప్రాయాలు బ్యాలెట్ పత్రాల్లో నిక్షిప్తం చేసి పోలింగ్‌కు మూడురోజుల ముందు రిజల్ట్స్ ప్రకటించింది. వాస్తవికతకు దగ్గరగా వచ్చిన ఫలితాలు చూసి మేధావులు, విశ్లేషకులు సైతం ప్రశంసించారు. అయితే, ఎన్నికల ముందునుంచే పలు దఫాలుగా ప్రజా భిప్రాయాన్ని కూడగట్టిన 'జనంసాక్షి' ప లు సందర్భాల్లో టీఆర్ఎస్ పేరు మార్చడాన్ని జనం ఆమో దించ డం లేదని పేర్కొంది. అదేవిధంగా ఆ పార్టీ అధినేత మహారాష్ట్రకు సమయం కేటా యించడం ఎన్ని కల్లో నష్టం చేసిందనే విషయాన్ని సైతం ప్రస్తావిం చింది. తాజాగా ఇవే అంశాలు మళ్లీ తెరపైకి వస్తుండటం గమనార్హం.



### తెలంగాణ ప్రభుత్వంతో

# కలిసిపనిచేస్తాం

**రాష్ట్ర ప్రజల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలు అందిస్తాం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో గూగుల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ భేటీ**

**తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం ● సీఎంతో మైక్రాన్ కంపెనీ సీఈవో భేటీ**



**హైదరాబాద్(జనంసాక్షి):** గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులపై రేవంత్‌తో చంద్రశేఖర్ చర్చించి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.. తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలను అందిం చడానికి విస్తృత సాంకేతికత,

మిగతా 2లో..

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోదండరాం!

- అద్దంకి దయాకర్‌కు కూడా అవకాశం
- వారి పేర్లను పరిశీలించాలని హైకమాండ్‌కు పంపిన సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** రెండు ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల పేర్లను రేవంత్ రెడ్డి హైకమాండ్ కు పంపించారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ తో పాటు అద్దంకి దయాకర్ పేరును ఎమ్మెల్సీ లుగా ఖరారు

మిగతా 2లో..





### ధరణిపై దశలవారీగా

# నివేదికలు

- తప్పుల వల్లే అనేక మంది రైతుల ఇబ్బందులు
- అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు సూచిస్తాం
- పోర్టల్‌పై కమిటీ తొలి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్(జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం గురువారం సచివాలయంలో జరిగింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్ అధ్యక్షతన జరిగిన భేటీలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, విశ్రాంత ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్, సీఎంఆర్‌వో ప్రాజెక్టు డైరెక్టర్ లచ్చిరెడ్డి పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని సీసీఎల్‌ఏ కేంద్రంగా పనిచేయాలని, సమస్యలపై అధ్యయనం కోసం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కమిటీ నిర్ణయించింది. కోదండరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ధరణి పోర్టల్‌లో తప్పుల వల్ల అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటన్నింటిపై అధ్యయనం చేసి పరిష్కార మార్గాలు సూచిస్తామని తుది నివేదికకు దశలవారీగా సమస్యల పరిష్కారానికి మధ్యంతర నివేదికలు ఇస్తామని కమిటీ సభ్యుడు సునీల్ కుమార్ తెలిపారు. రెండో సమావేశం ఈనెల 17న జరుగుతుందని సభ్యుడు లచ్చిరెడ్డి వెల్లడించారు.

### రెండు ఎమ్మెల్సీలకు

# నోటిఫికేషన్

**ఆ రెండు సీట్లు కాంగ్రెస్ ఖాతాలోకే..**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. కాగా.. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.

మిగతా 2లో..






### సోనియాజీ.. తెలంగాణ నుంచి

# పోటీ చెయ్యండి

**రాష్ట్ర కాంగ్రెస్ వినతి ● తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలపై మంత్రులతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే భేటీ**

**14 సీట్లలో గెలుపే లక్ష్యంగా దిశా నిర్దేశం ● కేంద్రంలో కాంగ్రెస్ ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు: మంత్రి పొన్నం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తెలంగాణలో విజయంతో ఊపుమీదున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికలపై కూడా దృష్టి సారించింది. రానున్న ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ స్థానాల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ లోక్‌సభ సమన్వయ కర్తలతో ఢిల్లీలో అధిష్ఠానంకీలక భేటీ నిర్వహించింది. రానున్న ఎన్నికల్లో అమలు చేయాల్సిన వ్యూహాలు, ప్రణాళికలపై సమావేశంలో చర్చించారు నేతలు. కాంగ్రెస్ పార్టీ ఇటీవలే తెలంగాణలోని 17 స్థానాలకు..14 మంది కోఆర్డినేటర్లను నియమించింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటికి శ్రీనివాసరెడ్డికి రెండేసి లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా నేటి సమావేశంలో.. మిత్రపక్షాలతో సమన్వయం చేసుకోవడంపై నేతలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మీద టార్గెట్ 14 గా పెట్టినట్లు తెలుస్తోంది.. ఇదే వ్యూహంతో ముందుకు సాగాలని అధిష్టానం సూచిం చినట్లు సమాచారం.. మరోవైపు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ నుండి 13 నుంచి 14 సీట్లు గెలవబోతున్నామని సమావేశం

మిగతా 2లో..



### అభివృద్ధి ప్రచారం చేసుకోకపోవడం వల్లే

# ఓడిపోయాం:కేటీఆర్

- మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం ● ఓట్ల తేడా కేవలం 1.85 శాతం మాత్రమే
- పార్లమెంటులో సత్తా చాటాలి ● మహబూబాబాద్ సమీక్షలో కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్(జనంసాక్షి):** పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని అన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో

మిగతా 2లో..

# డిసెంబర్‌లో 10 వేల కొవిడ్ మరణాలు

### పండగలకు జనం గుమిగూడటం వల్లే మహమ్మారి విస్తరించింది

**డబ్ల్యూహెచ్‌వో చీఫ్ డైరెక్టర్ వెల్లడి**

**జెనీవా(జనంసాక్షి):** క్రిస్మస్, థ్యాంక్స్ గివింగ్ సెలవుల్లో ప్రజలు గుమిగూడటంతో పాటు కొత్త వేరియంట్ వల్ల గత నెలలో కొవిడ్ మహమ్మారి వ్యాప్తి పెరిగిందని 'ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ వెల్లడించారు. మహమ్మారి కారణంగా డిసెంబర్‌లో దాదాపు 10 వేల మరణాలు నమోదయ్యాయని తెలిపారు. కరోనా లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరినవారి సంఖ్య 42 శాతం పెరిగినట్లు చెప్పారు. ముఖ్యంగా ఐరోపా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా దేశాల్లో కరోనా వ్యాప్తి పెరిగినట్టు వెల్లడించారు. మహమ్మారి తీవ్రత అధికంగా ఉన్న సమయంతో పోలిస్తే గత నెల నమోదైన

మిగతా 2లో..

# 14నుంచి న్యాయ్‌యాత్ర

### మణిపూర్‌లో మొదలు..ముంబైలో ముగింపు




**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జనవరి 14న మణిపూర్ నుంచి ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337

మిగతా 2లో..

## జనవరి 31 నుంచి బడ్జెట్ సమావేశాలు!

**దిల్లీ(జనంసాక్షి):** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఈ సమావేశాలను నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు గురువారం వెల్లడించాయి. తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు.

మిగతా 2లో..



# జాతీయ స్థాయిలో జిహెచ్‌ఎంసికి క్లీన్‌సిటీ అవార్డు

**మొదటి స్థానంలో వరుసగా ఏడోసారి ఇందౌర్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** లక్ష జనాభా పైబడిన నగరాల్లో ఆల్ ఇండియా క్లీన్ సిటీ 9వ ర్యాంకును సాధించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫైవ్ స్టార్ రేటింగ్‌లో స్వచ్ఛ సర్వేక్షణ అవార్డును 2023 సంవత్సరానికి గాను అందుకుంది. ఢిల్లీలో భారత మండపం వేదికగా జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హరీదీప్ సింగ్ పూరి చేతుల మీదుగా అవార్డును జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ప్రాజెక్టు మేనేజర్ సోమ భారత్ సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల అందుకున్నారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రాస్ తో పాటు ఆడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, సిబ్బందిని రవాణా , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ఈ సందర్భంగా నగరానికి క్లీన్ సిటీ అవార్డు రావడం పట్ల హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి

మిగతా 2లో..



# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం భేటి

**హైదరాబాద్(జనంసాక్షి):**అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం డాక్టర్ డొమినిక్ మావో నేతృత్వంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉస్మానియా యూనివర్సిటీలో జనవరి 7వ తేది నుండి నిర్వహిస్తున్న ప్రోగ్రాం ఫర్ సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్డ్ లీడర్‌షిప్ (పీఎస్ఐఎల్-24) కార్యక్రమం గురించి సిఎంకు వివరించారు. పేద విద్యార్థుల కోసం రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలను బలోపేతం, సుసంపన్నం చేయడానికి ఏడాదిపాటు విద్యా కార్యక్రమాలను నిర్వహించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందాన్ని సిఎం కోరారు. జనవరి 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఉస్మానియా యూనివర్సిటీలో తెలంగాణ పాఠశాల విద్యాశాఖ సహకారంతో హార్వర్డ్ యూనివర్సిటీ అధ్యాపకుల బృందం 40 ప్రభుత్వ పాఠశాలల్లోని 100 మంది 10 నుంచి 12వ తరగతి విద్యార్థులకు, 33 జిల్లాల నుండి ఉన్నత పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులకు 5 రోజులపాటు సైంటిఫిక్లీ ఇన్‌స్పైర్డ్ లీడర్‌షిప్ (పీఎస్ఐఎల్-24) శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని అధ్యాపకులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం ఈ కార్యక్రమం గురించి వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.రవీందర్, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఎంఎస్ షెఫాలీ ప్రకాష్, డాక్టర్ ఎండీ రైట్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో ఆగని హింస..

### తండ్రీకొడులతో సహా నలుగురి హత్య

**ఇంఫాల్(జనంసాక్షి):**మణిపూర్‌లో హింస ఆగడం లేదు. తాజాగా తండ్రీకొడుకులతో సహా నలుగురిని హత్య చేశారు. అనుమానిత మిలిటెంట్లు వారిని చంపినట్లు పోలీసులు తెలిపారు. సెర్చ్ సందర్భంగా నలుగురు వ్యక్తుల మృతదేహాలు కనిపించాయని చెప్పారు. చురచంద్‌పూర్, బిష్ణుపూర్ జిల్లాల మధ్య బఫర్ జోన్‌లోని కొండ ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. రాజధాని ఇంఫాల్‌కు 45 కిలోమీటర్ల దూరంలోని బిష్ణుపూర్ జిల్లా అకాసోయ్ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు బుధవారం కట్టెలు సేకరించడానికి సమీపంలోని అటవీ ప్రాంతానికి వెళ్లారు. వారు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా, పోలీసులు గురువారం అటవీ ప్రాంతంలో సెర్చ్ చేశారు. అక్కడ పడి ఉన్న నలుగురు వ్యక్తుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. తిరుగుబాటుదారులు వారిని కిడ్నాప్ చేశారని, ఆ తర్వాత హింసించి చంపారని పోలీసులు తెలిపారు. అనుమానిత మిలిటెంట్ల కోసం ఆ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు కుకీ వర్గానికి చెందిన నలుగురిని తామే చంపినట్లు కొందరు పేర్కొన్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# పటిష్ట సంస్థగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్

### నిబద్దత కలిగిన అధికారిని ఛైర్మన్‌గా నియమించే ఛాన్స్

### రాజకీయాలకు దూరంగా సభ్యుల నియామకం

### కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి11(జనంసాక్షి):**ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా టిపిపిఎస్సీన ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్దం చేస్తోంది. దీనిని పకడ్బందీ సంస్థగా తయారు చేసి, సమర్థులైన అధికారులను నియమించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించే ప్రయత్నంలో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే యూపిపిఎస్సీ ఛైర్మన్‌ను కలసి అక్కడ అనుసరిస్తున్న విధానాలను సిఎం తెలుసుకున్నారు. అదే తరహాలో సర్వీస్ కమిషన్‌ను పునరుద్దరించాలని చూస్తున్నారు. రిటైర్ట్ లేదా సర్వీసులో ఉన్న నిబద్దత కలిగిన ఐఎఎస్ లేదా ఐపిఎస్‌ను ఛైర్మన్‌గా వేసి పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నారు. సభ్యులను కూడ రాజకీయాలతో సంబంధం లేని వారిని, నిష్ణాతులను, అకడమిక్ అనుభవం ఉన్నవారిని వేసే ఆలోచనలో సిఎం ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరీక్ష పేపర్లు లీక్ కావడంతో కమిషన్ అభాసుపాలయ్యింది. ఐఎఎస్ అధికారి ఛైర్మన్‌గా ఉన్నా లాభం లేకుండా పోయింది. పేపర్ల లీకేజీల వ్యవహారంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం పోరాడుతున్నా పట్టించుకోలేదు. సరికాదా లక్షా 40వేల ఉద్యోగాలను భర్తీ చేశామని బుకాయిస్తూ వచ్చారు. ఎక్కడ, ఎప్పుడు, ఎలా భర్తీ చేశారన్నదానికి సమాధానం లేదు. అందుకే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దిని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి ఓకే చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత ఐదు గ్యారంటీల అమలుకు ముందడుగు వేసింది. ప్రజాపాలన - అభయహస్తం పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ఫిబ్రవరి లోనే ఉద్యోగాల నియామకాలు మొదలు పెడుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీంతో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం లక్షలాది విద్యార్థులు ఎదురుచూస్తున్న పరిస్థితి. టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామా ఆమోదంతో ఉద్యోగాల నియామకాలకు అడ్డంకులు తొలగిపోయాయి. అతి త్వరలో టీఎస్పీఎస్సీ బోర్డు ఛైర్మన్, సభ్యులను సర్కార్ నియమించనుంది.

# యూపిలో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు

### పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సిందియా

**న్యూఢిల్లీ:**నెలరోజుల్లో ఉత్తరప్రదేశ్‌లో మరో ఐదు కొత్త విమానాశ్రయాలు అందుబాటు లోకి వస్తాయని, దీంతో ఆ రాష్ట్రంలో మొత్తం విమానాశ్రయాల సంఖ్య 19కి చేరుకుంటుందని కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సిందియా గురువారం వెల్లడించారు. అయోధ్య నుంచి అహ్మదాబాద్‌కు ఇండిగో విమాన సర్వీస్ ప్రారంభం సందర్భంగా వర్చువల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అజంగఢ్, అలిగఢ్, మొరాదాబాద్, చిత్రకోట్, శ్రావస్తి నగరాల్లో ఈ కొత్త విమానాశ్రయాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. అయోధ్య విమానాశ్రయం, రన్‌వే విస్తరించడమౌతుందని, దీనివల్ల పెద్ద విమానాలు, అంతర్జాతీయ విమానాల ఆపరేషన్ సాధ్యమవుతుందని చెప్పారు. అయోధ్య లోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని డిసెంబర్ 30న ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించారు.

# బీఆర్‌ఎస్‌గా పేరు మార్పు కూడా శాపమే!

చేసుకోవడమేగాక, గత లోపాలను సరిదిద్దుకోకపోవడానికి సమయం కేటాయించకపోవడమూ రాష్ట్రంలో చతికిలపడ్డానికి కారణమైందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**పార్టీలో అంతర్మథనం..!**

జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం అటుంచితే.. తెలంగాణలో పార్టీ మనుగడను కోల్పోకుండా చూసుకోవడమే ఇప్పుడు బీఆర్‌ఎస్‌కు టాస్క్‌గా మారింది. త్వరలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోనూ సత్తా చాటుకోవాల్సిన అవసరం అనివార్యమైంది. ఆలోపు బీఆర్‌ఎస్‌ను టీఆర్‌ఎస్‌గా మార్చాలని డిమాండ్ పార్టీ శ్రేణుల్లో పెరుగుతుండటం ఆసక్తికర పరిణామం. రెండ్రోజుల క్రితం కడియం శ్రీహరి కూడా బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చడంతోనే పార్టీ ప్రజలకు దూరమైందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్టు సమాచారం. అయితే తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 39.40 శాతం ఓటు బ్యాంకు సాధించగా.. బీఆర్‌ఎస్ గతానికంటే 10శాతం కోల్పోయి 37.35శాతంతో సరిపెట్టుకుంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకంటే కేవలం 2 శాతం ఓటు బ్యాంకుతో వెనుకబడిపోయింది. ఈ రెండు మూడు శాతమే బీఆర్‌ఎస్ పేరును ఆమోదించని వారై ఉంటారని గులాబీ నేతలు భావిస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ప్రజలను తిరిగి ఆకర్షించాలంటే బీఆర్‌ఎస్‌ను మళ్లీ టీఆర్‌ఎస్‌గా మార్చడమే మేలనే అభిప్రాయాలు ఆ పార్టీలో పెరుగుతున్నట్టు తెలుస్తోంది.

# తెలంగాణ ప్రభుత్వంతో కలిసిపనిచేస్తాం

నైపుణ్యం తమ వద్ద ఉందని చంద్రశేఖర్ వివరించినట్టుగా తెలుస్తోంది. గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి సాధ్యమయ్యే రహదారి భద్రతపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అతి పెద్ద మెమరీ చిప్ తయారీ కంపెనీ మైక్రాన్ టెక్నాలజీ ప్రెసిడెంట్ సీఈవో సంజయ్ మెహ్రోత్రా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. అమెరికా నుంచి ప్రత్యేకంగా సీఎంను కలిసేందుకు వచ్చిన సంజయ్ మెహ్రోత్రా గురువారం సాయంత్రం సీఎం నివాసంలో ఆయనను కలుసుకున్నారు. తెలంగాణలో పెట్టుబడులకు, పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని మైక్రాన్ కంపెనీ ఆసక్తి చూపితే రాష్ట్ర ప్రభుత్వం తగిన సహాయ సహకారాలను అందిస్తుందని ముఖ్యమంత్రికి భరోసా ఇచ్చారు. పరిశ్రమల స్థాపన, నైపుణ్యాల అభివృద్ధి, ఉపాధి కల్పనతో పాటు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి పారిశ్రా మిక వేత్తలు ముందుకు రావాలని తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన ఈ సంస్థ సెమీ కండక్టర్ల తయారీలో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద కంపెనీ. మెమరీ చిప్ తయారు చేసే అతిపెద్ద కంపెనీగా నిలిచింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోదండరాం!

చేయాలని సిఫారసు చేసినట్లుగా తెలుస్తోంది. రెండో ఎమ్మెల్సీ అభ్యర్థిగా మైనార్టీ నాయకులకు అవకాశం కల్పించాలని హైకమాండ్ అనుకుంటే.. ఫిరోజ్‌ఖాన్, షబ్బీర్ అలీ పేర్లను పరిశీలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పేర్లను రేవంత్ హైకమాండ్ కు పంపినందున.. వారి నిర్ణయం మేరకే.. నామినేషన్లు వేయనున్నారు. ఇక దక్షిణాదిలో కర్నాటక , తెలంగాణ విజయంతో ఇప్పుడు ఏపీపై కూడా దృష్టి పెట్టింది..కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే వైఎస్ షర్మిలను పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ..ఏపీలో ఆమెకు కీలక బాధ్యతలను అప్పగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మాణిక్యం ఠాగూర్ రాష్ట్రంలో తొలిసారి పర్యటించారు. విజయవాడలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో సమావేశమై రానున్న ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. పార్టీలో కొత్త చేరికలపై దృష్టిసారించాలని నిర్ణయించారు. వైసీపీ, బీజేపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు మాణిక్కం ఠాగూర్ సూచించారు.

## రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్

దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను గెల్చుకునే అవకాశం ఉంది. అయితే ఎవరిని పోటీలోకి దింపుతారన్నది చూడాలి. పలువురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు ప్రయత్నంలో ఉన్నారు.కాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లూ కాంగ్రెస్ ఖాతాలోకి చేరే అవకాశముంది.

# సోనియాజీ తెలంగాణ నుంచి పోటీ చెయ్యండి



అనంతరం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.. . విజయమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నట్టు చెప్పారు. ఇక రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలోని నేతలంతా పనిచేస్తామని మరో మంత్రి సీతక్క అన్నారు... త్వరలో అభ్యర్థుల పేర్లు అధిష్ఠానానికి నివేదిస్తామని.. ఫిబ్రవరి లోపు ఎంపీ అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని చెప్పారు. నేటి సమావేశంలో ఆయా అంశాలపై రాష్ట్ర నేతలకు హైకమాండ్ దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో కలసికట్టుగా ఎంపి సీట్లను సాధించాలన్నారు. మంత్రులు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తెలంగాణ కాంగ్రెస్ నేతలు గురువారం నాడు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలు చర్చించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి సంబంధించిన పలు విషయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాకు వివరించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రచారం ఎలా ఉండాలి, పోల్ మేనేజ్మెంట్, ప్రజలతో మమేకం అవ్వడంపై ఖర్గే మార్గానిర్దేశం చేశారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని భావిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 17 కి 17 ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయని తెలిపారు. రెండు, మూడు స్థానాల కోసం బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీల మధ్య పోటీ ఉందని అన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని చెప్పారు. 17 కి 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణలో 70 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని మొదట చెప్పింది తానేనని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా పార్లమెంటు సీటును 3 లక్షల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపారు. 14 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ గెలుచు కుంటుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించేందుకు పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ రెడ్డితో పాటు సమన్వయకర్తలను సమీక్షల కోసం ఢిల్లీకి ఆహ్వానించింది. అయితే పలు కారణాల వలన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ రద్దు అయింది.దీంతో మొట్టమొదటి పార్లమెంట్ సమీక్షా సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి దూరం అయ్యారు. పార్లమెంటు ఎన్నికలపై తన అభిప్రాయాన్ని అధిష్ఠానానికి ఇప్పటికే తెలిపినందున రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు అయినట్లుగా తెలుస్తోంది. సీఎం షెడ్యూల్ లో సైతం ఢిల్లీ టూర్ లేదంటున్న సీఎంఓ వర్గాలు ప్రకటించాయి. ఎమ్మెల్సీ అభ్యర్థుల అంశంపై కూడా ఇప్పటికే అధిష్ఠానంతో చర్చించి అనుమతి తీసుకున్నారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. లోక్‌సభ ఎన్నికలపై పార్టీ ఫోకస్ పెట్టింది. తెలంగాణలోని అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలువాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో.. పార్టీ ముఖ్య నేతలు తీవ్రంగా పాటుపడుతున్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ మంత్రులు కొందరు ఢిల్లీకి వెళ్లారు.లోక్ సభ ఎన్నికల సన్నద్ధత సమావేశంలో ఖర్గేతో చర్చించారు. తెలంగాణ లోక్ సభ ఇంచార్జిలతో అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే అయ్యారు. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల అంశంపై చర్చించారు. లోక్ సభ స్థానాల్లో విజయం కోసం ఎలా చేయాలన్న దానిపై తెలంగాణ మంత్రులకు ఖర్గే సూచించారు. అలాగే టిక్కెట్ ఆశిస్తున్నవాళ్ల జాబితాను అధిష్ఠానం ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఉంచారు . అభ్యర్థుల్ని పరిశీలించి అధిష్ఠానం తన నిర్ణయం ప్రకటిస్తుంది. ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

## జాతీయ స్థాయిలో జిహెచ్‌ఎంసికి క్లీన్‌సిటీ అవార్డు

పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో మరిన్ని అవార్డ్ లు అందుకోవాలని ఆకాంక్షించారు.

**'క్లీన్ సిటీ'గా ఏడోసారి ఇండౌర్..**

మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్ నగరం మరోసారి సత్తా చాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలి స్థానం దక్కించుకొంది. 2023 సంవత్సరానికి గానూ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు ల్లో వరుసగా ఏడోసారి కైవసం చేసుకుంది. ఈ ఏడాది ఇండౌర్‌తో పాటు గుజరాత్‌లోని సూరత్ (ఎబీటీజీబి) కూడా సంయుక్తంగా తొలి ర్యాంక్ దక్కించుకుంది. నవీ ముంబయి ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన విశాఖపట్నం (4), విజయవాడ(6), తిరుపతి (8), హైదరాబాద్ (9) నగరాలు టాప్-10లో ఉన్నాయి.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి పాల్గొన్నారు. పరిశుభ్రతలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

## డిసెంబర్‌లో 10 వేల కొవిడ్ మరణాలు

మరణాలు తక్కువే అయినప్పటికీ అవన్నీ నివారించదగినవని టెడ్రోస్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలిపారు. కానీ, వాటిని అధికారికంగా నమోదు చేయడం లేదన్నారు. ఈ విషయంలో అన్ని దేశాలు అప్రమత్తంగా వ్యవహరించి.. బాధితులకు కావాల్సిన చికిత్స అందించాలని సూచించారు.ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జేఎన్.1 వేరియంట్ అత్యధికంగా ప్రబలుతోందని టెడ్రోస్ తెలిపారు. ఇది ఒమిక్రాన్ ఉప వేరియంట్ అయినందున.. ఇప్పటికే తీసుకున్న వ్యాక్సిన్లు కొంత వరకు రక్షణనిస్తాయన్నారు. అవసరమైనప్పుడు మాస్కులు ధరించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహమ్మారి సోకకుండా వ్యాక్సిన్లు ఆపవని.. ఆస్పత్రుల్లో చేరే ముప్పు నుంచి మాత్రమే బయటపడేస్తాయని డబ్ల్యూహెచ్‌వో అత్యవసర విభాగాధిపతి మైఖేల్ ర్యాన్ తెలిపారు.

## జమిలి ఎన్నికలకు మేం వ్యతిరేకం

### ఇది రాజ్యాంగ విరుద్దమన్న మమత

**కోల్‌కతా(జనంసాక్షి):**ఒకే దేశం ఒకే ఎన్నికపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై ఏర్పాటు చేసిన కమిటీకి టీఎంసీ తన అభిప్రాయాన్ని తెలిపింది. అసెంబ్లీ, లోక్ సభకు ఒకేసారి ఎన్నిక నిర్వహించడం అనేది భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి విరుద్ధమని అభిప్రాయపడింది. దేశంలో తొలిసారి 1952లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకేసారి ఎన్నిక జరిగిందని గుర్తుచేసింది. ఆ తర్వాత అసెంబ్లీ, పార్లమెంట్‌లో సంకీర్ణ ప్రభుత్వాలు కూలడంతో ఎన్నికల నిర్వహణ అనివార్యమైందని చెప్పుకొచ్చారు. అందు కోసమే దేశంలో ఒక్కో రాష్ట్రానికి ఒక్కోసారి జరుగు తున్నాయని తెలిపారు. ఇప్పుడు మళ్లీ అలా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం లేదని టీఎంసీ అధినాయకురాలు మమతా బెనర్జీ అభిప్రాయపడ్డారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రతిపాదనతో విభేదిస్తున్నామని స్పష్టంచేశారు.

# పారమిత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి) :**

నగరంలోని స్థానిక మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాల , లిటిల్ జీనియస్ పాఠశాలలో గురువారం రోజున సంక్రాంతి ముందస్తు సంబురాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల మాతృమూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించనైనది ఈ కార్యక్రమాన్ని పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతిష్య శాస్త్రం, తెలుగు పంచాంగం ప్రకారం, సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి సంచారం చేసిన సమయంలోనే మకర సంక్రాంతి పండుగ ప్రారంభమవుతుందని ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరి 15వ తేదీన మకర సంక్రాంతి పండుగ వచ్చింది. ఈ పవిత్రమైన రోజునే సూర్యుడు దక్షిణాయానం పూర్తి చేసుకుని ఉత్తరాయణం పుణ్యకాలాన్ని ప్రారంభిస్తాడు. ఈ సమయాన్ని అందరూ ఆనందంగా పంచుకోవడానికి సంక్రాంతి పండుగ రోజున గంగిరెద్దుల ఆటలు, తొలుబొమ్మలాటలు, గాలిపటాల సందడి, హరిదాసుల కీర్తనలు, బసవన్న చిందులు, బోగి మంటలు,





కోడిపందాలతో, రంగు రంగుల ముగ్గులతో ఇంటిల్లి పాది ఆనందంగా గడుపుకునే తెలుగువారి పండుగ ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు దానధర్మాలు చేయాలన్నారు. ఈ దానధర్మలకు ఇంటి ముందు వేసే ముగ్గులకు ఉన్న సంబందాన్ని తెలపాలనే ఉద్దేశంతో పారమిత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలు, బొమ్మల కొలువు, బోగీ మంటలు, సంక్రాంతి పిండి వంటకాలతో కూడిన వివిధ స్టాల్స్ నిర్వహించి సంక్రాంతి పిండి వంటకాలలలో దాగి ఉన్న ఆరోగ్యంరమైన రహస్యాలను విద్యార్థిని విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ పోటీలలో గెలుపొం దిన మహిళలకు చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. అదే విధంగా గెలుపొందిన మహిళలకు పాఠశాలల డైరెక్టర్ ప్రసూన ప్రసాదరావు బహుమతులు అందజేశారు. పారమిత పాఠశాలల అధినేత డా. ఇనుగంటి ప్రసాదరావు పోటీలలో పాల్గొన్న మహిళలను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వి.యు.యం ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ , ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రచారం చేసుకోకపోవడం వల్లే ఓడిపోయాం

అమలు చేసినా,ఏనాడు కూడా ప్రజలను లైన్లలో నిలబెట్ట లేదని స్పష్టం చేశారు. .బీఆర్‌ఎస్‌కి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్టంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ మనకు తేడా కేవలం 1.85 శాతం అన్నారు. పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుంటామని అన్నారు. అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలు అనేక కార్యక్రమాలను మన ప్రభుత్వం గతంలో అందించిందన్నారు. అయినా గిరిజనం ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదు, ఇలాంటి వాటన్నింటి సమీక్ష చేసుకుని ముందుకుపోతామన్నారు. ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకో లేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హామీలిచ్చారు.కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు.దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫింఛన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది.



**తెలంగాణ ప్రభుత్వము**
**అటవీ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, పాల్వంచ డివిజన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**

**వేలం ప్రకటన**

**ఆర్‌సి నెం.47/2024/పి8** **తేది:10.01.2024**


ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా 2024 సంవత్సరము నందు ఈ దిగువ ఉదహరించిన మామిడి ఫల సాయమును సేకరించుటకు పాల్వంచ డివిజనల్ అధికారి వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని తేది:29.01.2024 పాల్వంచ డివిజనల్ అధికారి వారి కార్యాలయం నందు ఉదయం 11.గం॥లకు బహిరంగ వేలం జరుపబడును. 1) మామిడి తోట ఉనప్రదేశం: చెరువుసింగాపుం బీట్(లక్ష్మీపురం గ్రామం సమీపంలో) ముసలిమడుగుసెక్షన్, పాల్వంచ రేంజ్ సర్వే నం.440/18,19,20, బూర్గంపాడు రెవిన్యూ గ్రామం. విస్తీర్ణం హెక్టార్లలో : 5 హెక్టార్లు, చెట్ల వివరాలు 219, వేలం నిబంధనలు: వేలం తెలంగాణ ఫారెస్టు కాంట్రాక్టర్స్ నిబంధనలు నోటిఫకేషన్ నెంబరు తేది: 08.06.1970 మరియు ఫారెస్టు ట్రాన్సిట్ రూల్స్, 1970 ప్రకారం జరుపబడును. తదుపరి వివరాలకు పై కార్యాలయంలో సంప్రదించండి.

**సం/- ఫారెస్టు డివిజనల్ ఆఫీసర్, పాల్వంచ**

DIPR No.2458-DP/CL/ADVT/1/2023-24

# ఇసుక దొంగలు రెచ్చిపోతున్నారు

- ఉల్లి గుండెతో.. ఉపద్రవాన్ని ఢీకొట్టగలడా ..?
- దొంగే.. దొంగ నోటీసులు పంపుతున్నాడు..
- 'జనంసాక్షి'ని బెదిరించాలంటే ఖలేజా ఉండాలి
- ఫోన్ పే , గూగుల్ పే స్క్రీన్ షాట్లు సేవ్ చేసుకొని బెదిరింపులు



ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి) : బోయవాడి వేటకు ఇ(వా)సుక అక్రమంగా తరలివెళుతోంది. నదితో బంధం తెగడంతో కన్నీటి పర్యంతం అవుతోంది. నదితో పేగు బంధం తెంచుకొని అక్రమార్కుడి డిపోలో జీవచ్ఛవంలా పడి కన్నీరు కారుస్తోంది. మాజీ మంత్రి అండతో అధికారులను బెదిరించిన ఇ(వా)సుక బకాసురుడు అక్రమ దందాను కొనసాగిస్తూనే ఉన్నాడు. మాయలోడి అక్రమ ఇసుక రవాణా మళ్లీ మొదలైంది. పదిరోజుల క్రితం ఆగిపోయిన ఇసుక రవాణాను తిరిగి ప్రారంభించాడు. రాత్రిళ్లు ఇసుక లారీలు స్వైర విహారం చేస్తూనే ఉన్నాయి. నకిలీ బిల్లులతో చెలరేగిపోతున్నాడు. గోదావరి ఇసుక అంతా దాదాపు కొల్లగొట్టి తీసుకుపోతున్నాడని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామ సమీపంలోనే పెద్దపెద్ద గుంతలు తీసి ఇసుకను తరలిస్తున్నాడు. ఇప్పటికే ఈ గుంతల్లో పడిపోయి మృతిచెందిన వారూ ఉన్నారు. ఇక్కడ కొన్ని సంవత్సరాల నుంచి, రీచ్‌లు ఏర్పాటుచేసి ప్రభుత్వ అనుమతులను చూపిస్తూ సుమారు లక్షలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించాడు. తాజాగా రీచ్ లో అనుమతులు ఉన్నాయంటూ తిరిగి ఇసుక తవ్వకాలు మొదలు పెట్టాడు. అంతలోనే ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో మాజీ మంత్రి గెలిస్తే ముప్పై లారీలు అరవై టిప్పర్లుగా దందా చేయవచ్చని భావించి ఎన్నికల్లో సైతం మంత్రి తుమ్మలను , పొంగులేటి లను ఓడించేందుకు ఉడత ప్రయత్నం చేసి విఫలం చెందాడు. గుంతలో నీరు ఉన్నా లోపలి నుంచి ఇసుకను తీసుకొని టిప్పర్లలో నింపుతున్నాడు.

### గత అనుమతులతోనే తవ్వకాలు

గతంలో ఉన్న అనుమతులతోనే పరిధిని మించి తవ్వకాలు కొనసాగిస్తున్నాడు. గతంలో వారి పేరుపై ఉన్న గడువు ముగిసిపోయినా అవే పర్మిట్లు, బిల్లులతోనే రవాణా సాగిస్తున్నాడు. మూడు నుంచి ఆరు అడుగుల వరకు ఇసుక తవ్వకాలకు అనుమతులు ఉండగా 10 అడుగులకు పైగా తవ్వకాలు సాగిస్తున్నాడని సమాచారం. రెవెన్యూ అధికారులుగానీ, భూగర్భశాఖ అధికారులు గానీ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై నిఘా ఉంచాల్సిన కొందరు అధికారులు నిద్రావస్థలో ఉన్నారు. ఇ(వా)సుక మాఫియాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. వారి పనులకు, అక్రమ దందాకు అడ్డు తగిలితే ఎంతటివారినైనా వదిలేదిలేదని హెచ్చరిస్తున్నాడు. గోదావరి నదిపై ఇసుక(వా)సురులు పడి అక్రమ రవాణా చేసి.. ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నాడు. ఇక్కడి ఇసుకను పర్మిషన్ లేకుండానే పక్క జిల్లాకు యథేచ్ఛగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఎలాంటి అనుమతి లేకుండా గోదావరి నదిలో రాత్రికి రాత్రే కిలోమీటర్ మేరా అప్రోచ్ రోడ్ నిర్మించి జిల్లాలోని సహజ వనరులను హద్దులు దాటించి పక్క జిల్లాకు తరలించుకుపోతున్నాడని సమాచారం. గతంలో సమాచారం అందుకున్న అధికారులు ఫీల్డ్ సందర్శనకు వెళితే ఇ(వా)సుక మాఫియా భరితెగించిన దాఖలాలు కోకొల్లలున్నాయి. అక్రమ ఇసుక పనులు ఆపాలని సూచించిన అధికారుల పైనే బెదిరింపులకు పాల్పడినట్లుగా సమాచారం. అంతటితో ఆకుండా సదరు ఇసుక మాఫియా డాన్ అధికారులకు వాట్సాప్ కాల్ చేసి అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడినట్లు సమాచారం. దీంతో సదరు ఇ(వా)సుక దొంగ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేద్దామంటే మాజీ మంత్రి నుంచి ఎలాంటి చీవాట్లు తినాల్సి వస్తుందోనని అధికారులు వెనకడుగు వేసినట్లు తెలుస్తోంది.

### ఫోన్ పే, గూగుల్ పే స్క్రీన్ షాట్లతో బెదిరింపులు

అధికారులు , పోలీసులు , విలేకరులు , నాయకులు అప్పు రూపంలో ఏదైనా చేబదులు అడిగితే గూగుల్ పే , ఫోన్ పే ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసి వాటిని సేవ్ చేసి ఉంచుకొని ఎప్పుడైనా అతనికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే డబ్బులు పంపిన స్క్రీన్ షాట్లతో వాట్సప్ కాల్ చేసి అనేక మందిని బెదిరించిన దాఖలాలున్నాయి. ఇతను జరిపిన అక్రమ ఇసుక తవ్వకాలపై సిబి సిఐడి విచారణ జరపాలని పలువురు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేస్తున్నారు.



## సీపీఎస్ రద్దుపై ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె

వరంగల్ ఈస్ట్, జనవరి 11 (జనం సాక్షి) : కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దు కోరుతూ ఫిబ్రవరి 16న జాతీయ సమ్మె జరగనుందని, దాన్ని రాష్ట్రంలో విజయవంతం చేయాలని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య(ఏఐఎస్జీఈఎఫ్) జాతీయ అధ్యక్షుడు సుభాష్ లాంబ కోరారు. టీఎన్జీఓ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ సమ్మె సన్నాహక సమావేశం నిర్వహించారు. సీపీఎస్ రద్దుతోపాటు ఉద్యోగుల ఆదాయ పన్ను పరిమితి 10 లక్షలకు పెంపు, పెండింగ్ డీఏల మంజూరు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, ప్రైవేటీకరణ రద్దు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం లాంటి అనేక డిమాండ్ల పరిష్కారానికి జాతీయ సమ్మెను తెలంగాణ టీఎన్జీఓ సంఘం పక్షాన విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, రాష్ట్ర కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య(ఏఐఎస్జీఈఎఫ్) జాతీయ అధ్యక్షుడు సుభాష్ లాంబ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో టీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, సహ అధ్యక్షుడు కస్తూరి వెంకట్, జాతీయ కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, రాష్ట్ర నాయకులు వేముల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మురళీధర్ రెడ్డి 33 జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## చైర్మన్ మార్పిడి పట్టణ అభివృద్ధి కోసమా? కౌన్సిలర్ల అభివృద్ధి కోసమా?




నర్సంపేట, జనవరి9 (జనంసాక్షి) : నర్సంపేట మున్సిపాలిటీ లో అవిశ్వాసం నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసమా లేక కౌన్సిలర్ అభివృద్ధి కోసం అని మున్సిపాలిటీ ప్రజలు గుసగుసలాడుతున్నారు. నర్సంపేట పట్టణంలోని పురపాలక సంఘంలో గత నాలుగు సంవత్సరాల నుండి మున్సిపల్ చైర్మన్ గా గుంటి రజని కిషన్ కొనసాగుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ సంబంధించిన కొంతమంది కౌన్సిలర్ చైర్మన్ పై భర్తపై అనేక దపాలుగా మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డికి ఫిర్యాదు చేయగా ఆయన పట్టించుకోలేదని చిలికి చిలికి వానగా అనగా పెద్దగా కావడంతో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్స్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అవిశ్వాస తీర్మానం పెట్టాలని పత్రాన్ని సమర్పించారు.. నాటి నుండి ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మూడు గ్రూపులుగా విడిపోయి ఎవరికివారు అన్నట్లుగా క్యాంపులు ఏర్పాటు చేసి ఎవరి రాజకీయాలు వారు చేస్తున్నట్టు విశ్వాసనీయ సమాచారం. చైర్మన్ పదవి కోసం ముగ్గురు కౌన్సిలర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని వినికిడి.. బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మూడు వర్గాలుగా విడిపోయి రహస్య మంత్రాలు చేస్తున్నట్లు వినికిడి.. ఈ ముగ్గురు కలిసి క్యాంప్ ఏర్పాటు చేయడంతో ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఎటువైపు మొగ్గు చూపిస్తారో మరికొన్ని రోజులలో మున్సిపల్ చైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందో తేలనుంది. నర్సంపేట మున్సిపాలిటీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఒకే పార్టీలో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేయడంతో ఆశ్చర్యానికి గురవుతున్నారు. గతంలో మున్సిపాలిటీ చైర్మన్ ఉన్నప్పుడు అభివృద్ధి జరగలేదని నర్సంపేట పట్టణ ప్రజలు మున్సిపల్ లో ఉన్న వార్డులాల్లో పరిస్థితి పట్టించుకున్న దాఖలాలు లేవని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని పదవుల కోసమే పాకులాడుతారో లేదా కొత్త చైర్మన్ ఎంచుకొని నర్సంపేట అభివృద్ధికి సహకరిస్తారో లేదో అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కొంతమంది కౌన్సిలర్ గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోవడంతో మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం ప్రవేశపెట్టి తమ స్వలాభం కోసం పనిచేస్తున్నారని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇలాంటి వారు కౌన్సిలర్లు గా ఉండి ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వీళ్ళ పద్ధతులు మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డులో ఉన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేసి ముందుకెళ్లవలసిన బాధ్యత వారిపై ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఆధార్ ఎన్రోల్మెంట్ క్యాంప్‌లను త్వరగా పూర్తి చేయాలి

- నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్




నిర్మల్ బ్యూరో, జనవరి11 (జనంసాక్షి) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (జన్ మన్) పథకం ద్వారా బలహీన గిరిజన సమూహాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ క్యాంపులను ఈ నెల 13వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో. సంబంధిత అధికారులు, ఎంపిడివో లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పేంబీ, కడెం,ఖానాపూర్ , మామడ, నిర్మల్ రూరల్, సోన్, సారంగాపూర్ మండలాల్లో గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఆధార్ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జన్ మన్ పథకం ద్వారా గిరిజనుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి గిరిజనుడికి ఆధార్ కార్డును అందించే ప్రయత్నాలను జిల్లా యంత్రాంగం ముమ్మరం చేసిందని, జిల్లాలో పివిటిజి ఆవాసాలలో ఆధార్, కుల ధృవీకరణ పత్రం, జన్ ధన్ ఖాతా సాచురేషన్ సాధించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రత్యేక శిబిరాలు వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు పథకాల కోసం లబ్ధిదారుల నమోదును సులభతరం చేస్తాయని, పీవీటీజీ ప్రజలకు కూడా ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక శిబిరాల ద్వారా నిరుపేదలకు జన్ ధన్ బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ప్రారంభించనున్న జన్ మన్ పథకాన్ని వినియోగించుకోవాలని, పి.వి.టి.జి. నివాసాలకు గ్యాస్ కనెక్షన్లు, ఆధార్ కార్డులు, ఇళ్లు, ఆయుష్మాన్ అందించడమే ఈ పథకం లక్ష్యమని, ఆయుష్మాన్ భారత్ కార్డులు, సికిల్ సెల్ అనీమియా పరీక్షలు, విద్యుత్ కనెక్షన్, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సుధీర్ డీటీడబ్ల్యూవో అంబాజి, డీఆర్వో లోకేష్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని నిరసన



చెన్నూరు, జనవరి 11 (జనం సాక్షి) : పట్టణంలోని జాతీయ రహదారిపై లారీ డ్రైవర్స్ ఐచర్ వ్యాన్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత 106/2 హిట్ అండ్ రన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నందున అందరూ సహకరించాలని ఒకవేళ రద్దు పరచని యెడల నిరసన కార్యక్రమాలు చే చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు లారీ మరియు ఐచర్ వ్యాన్ డ్రైవర్ అసోసియేషన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీతక్క



ఖానాపూర్ జనవరి 11 (జనంసాక్షి) : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2024 క్యాలెండర్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. కడెం ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆ సంఘం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుఖ్య రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతి నాయక్, బలరాం నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ లతోపాటు కెమిస్ట్రీ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## జూట్ బ్యాగులనే వినియోగించాలి




- అదనపు కలెక్టర్ శ్రీజ

ఏటూరునాగారం, జనవరి 11(జనంసాక్షి) : నేషనల్ గ్రీన్ కార్ప్స్ (జాతీయ హరిత దళం) కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మరియు సైన్స్ అధికారి అప్పని జయదేవ్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగం నివారించడం పై అవగాహనలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ చే బ్యాగులను ఆవిష్కణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ మహమ్మారిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ కవర్లను నిషేధించి జ్యూట్ బ్యాగులను మాత్రమే వినియోగించాలని అన్నారు. వచ్చే నెలలో రాబోయే దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర అయినటువంటి సమ్మక్క సారక్క జాతర మన ములుగు జిల్లాలోనే జరగబోతుందని అందులో కూడా ప్లాస్టిక్కు నిషేధించి ప్రతి ఒక్కరు విధిగా జ్యూట్ బ్యాగులను వాడాలని, దీనిపై విద్యార్థులు తల్లిదండ్రులకు సమాజంలో క్షేత్రస్థాయిలో విశేష అవగాహన ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ శబరీష్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్ టైగర్ ఫ్యామిలీకి ఆపద


- కనిపించని పులులపై కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్


**కాగజ్‌నగర్, జనవరి 11 (జనంసాక్షి) : మండలంలోని దరిగాం అటవీ ప్రాంతంలో నాలుగు పిల్లలతో కలిసి జీవిస్తున్న రెండు పెద్ద పులులు వీటిలో ఇప్పటికే మగ పులి, ఓ పిల్ల మృతి తల్లి, మూడు పిల్లల కోసం సెర్చ్ ఆపరేషన్ 72 మంది సిబ్బందితో అడవిని జల్లెడ పడ్తున్న ఫారెస్ట్ ఆఫీసర్లు విషప్రయోగం జరిగిన పశువు కళేబరాన్ని ఎన్ని పులులు తిన్నాయా? అనే దానిపై నో క్లారిటీ**

**పులులపై విషప్రయోగం చేసిన ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న అటవీ సిబ్బంది**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ అటవీ ప్రాంతంలో రెండు పులులు మృతి చెందిన ఘటన ఆందోళన కలిగి స్తోంది. చనిపోయినవి ఒంటరి పులులు కావని, అవి ఒకే ఫ్యామిలీకి చెందినవని ఫారెస్ట్ ఆఫీసర్లు చెబుతున్నారు. ఒక మగ పులి, ఆడ పులి తమ నాలుగు పిల్లలతో కాగజ్ నగర్ అడవిలో ఆవాసం ఏర్పాటు చేసుకోగా.. వాటిలో మగ పులి, ఓ కూన మృతి చెందాయి. ఈ నేపథ్యంలో తల్లి పులి, మూడు పిల్లల పరిస్థితి ఏంటన్నది అంతుచిక్కడం లేదు.

నాలుగు రోజులుగా కాగజ్ నగర్ రేంజ్ పరిధిలో ఫారెస్ట్ ఆఫీసర్లు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 72 మంది అటవీ సిబ్బంది పులుల జాడ కోసం అడవిని జల్లెడ పడుతున్నారు. కానీ ఇప్పటి వరకు వాటి జాడ దొరకలేదు. సీసీ కెమెరాల్లోనూ పులుల ఆనవాళ్లు కనిపించకపోవడంతో అవి బతికే ఉన్నాయా? లేదంటే వేటగాళ్ల విషప్రయోగా నికి అవి కూడా బలయ్యాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.





### రెండేండ్ల కింద అతిథిగా వచ్చినయ్..

దట్టమైన అడవి, పుష్కలమైన నీటి వనరులు ఉన్న కాగజ్ నగర్ ఫారెస్ట్ పులుల పునరుత్పత్తికి అనుకూ లంగా ఉంది. ఇది మహారాష్ట్రలోని తాడోబా టైగర్ రిజర్వ్ ఫారెస్టు ఆనుకొని ఉండడంతో అక్కడి పులులు ఇక్కడికొచ్చి పిల్లలను కంటున్నాయి. ఇలాగే రెండేండ్ల కింద ఎస్-8 అనే ఆడపులి, ఎస్-9 అనే మగ పులి కాగజ్ నగర్ కు వచ్చి స్థావరం ఏర్పాటు చేసుకున్నాయి. ఈ క్రమంలో ఎస్-8నాలుగు పిల్లల కు జన్మనిచ్చింది. ఇందులో రెండు ఆడ, రెండు మగ పిల్లలు ఉన్నాయి. ఈ టైగర్ ఫ్యామిలీ రెండేండ్లుగా కాగజ్నగర్ అడవినిఆవాసంగా మార్చుకుని, ఇక్కడే ఉంటున్నాయి. అయితే అనుకోని రీతిలో మగ పులి. ఓ పిల్ల చనిపోయాయి. శనివారం దరిగాం ఏరియాలో పులి పిల్ల కళేబరం దొరకగా, సోమవారం మగ పులి కళేబరం దొరికింది. కొట్లాటలో పులి పిల్ల చనిపోయిం దని మొదట అధికారులు చెప్పినప్పటికీ.. మగపులికి ఉచ్చు బిగిసి ఉండడం, విషప్రయోగం జరిగినట్లు తేలడంతో వేటగాళ్ల పనిగా స్పష్టమైంది. దీంతో ఈ విషాదం ఈ రెండు మరణాలతోనే ఆగుతుందా? సంఖ్య ఇంకా పెరుగుతుండా అన్నది ఇప్పుడుఆందోళన కలిగిస్తోంది.

### కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

పులుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నాయి. ఇందులో భాగంగా కవ్వాల్ ను టైగర్ జోన్గా ఏర్పాటు చేయడంతో పాటు కాగజ్ నగర్ డివిజన్ను టైగర్ కారిడార్గా ప్రకటించాయి. ఇక్కడ సిబ్బందిని పెంచి, అడుగడుగునా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పులుల కదలికలను ట్రాక్ చేసే పద్ధతి అమలువుతోంది.ఇలాంటి సమయంలో వేటగాళ్ల ఉచ్చు, విషప్రయోగానికి రెండు పులులు బలికావడంతో నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ సీరియస్ అయి నట్లు తెలిసింది. అథారిటీకి అనుసంధానంగా ఉన్న హైటికోస్ సంస్థ ప్రతినిధుల ద్వారా పూర్తి నివేదిక కోరినట్లు సమాచారం. ఈ క్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు సైతం రంగంలోకి దిగారు. 72 మంది సిబ్బందితో కలిసి మిగిలిన నాలుగు పులల జాడ కనిపెట్టేందుకు అడవిలో అంగుళం అంగుళం గాలిస్తున్నారు. పెద్ద పులి దాడి చేసి హతమార్చిన పశువు కళేబరం మీద విషప్రయోగం జరిగినట్లు తెలుస్తుండగా. ఈ కళేబరాన్ని మూడు పులులు తిన్నాయని ఫారెస్ట్ ఆఫీసర్లు సీసీ కెమెరాల ద్వారా గుర్తించినట్లు తెలుస్తోంది. వీటిలో ఇప్పటికే రెండు మృతి చెందగా మరో పులి ఏమైందో తెలియడం లేదు. ఆ కళేబరాన్ని మూడు పులులే తిన్నాయా? అనే విషయంలోనూ స్పష్టత లేదు. అటవీ శాఖ చీఫ్ డోబ్రియాల్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ పర్గేయిన్ సహా ఇతర అధికారులు పులి మృతి చెందిన స్పాట్ ను పరిశీలించి అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది బాధ్యతారాహిత్యంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. "కళేబరం తిన్నమూడో పులి జాడరెండు రోజుల్లో కనుక్కొని నాకు వివరాలు అందించాలి. బతికుంటే దాని లైవ్ ఫొటోగ్రాఫ్. చనిపోతే దాని కళేబరం వెతికి చూపించాలి. లేదంటే చర్యలు తప్పవు" అని తేల్చి చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలోనే విధుల్లో నిర్లక్ష్యం వహించిన డజను మంది అధికారులు, సిబ్బంది మీద వేటుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కాగా, ఇప్పటికే నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీకి సైతం ప్రాథమిక నివేదిక అందించినట్లు తెలుస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 జనవరి 2024

> భరత దేశంలో స్థానిక సంస్థలకు ఒక ప్రత్యేక స్థానం ఉంది, దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు, మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకు పోతుంది అనీ చెప్పవచ్చు, సరిగ్గా కనీస సరైన సౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధి కి అమడా దూరంలో ఎన్నో ఉన్నాయి, మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73, 74 లు వివరిస్తాయి, స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి.

# స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి!



**అర్హతలు జోడించాలి:** స్థానిక సంస్థల లో సర్పంచ్ దగ్గర నుండి జిల్లా స్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి, ఎందుకంటే స్థానిక సంస్థల లలో కనీసం ఒక్కో స్థాయిలో ఒక విధంగా ఉండాలి, సర్పంచ్ కి కనీసం పది చదువుకునే విధంగా, ఆ పై ఉన్న స్థాయిలకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థాయి కి కనీసం డిగ్రీ పెడితే బాగుంటది అని భావించవచ్చు, ప్రస్తుతము ఉన్న సమాజం లో రాజకీయ నాయకులకు ఒక అర్హత అంటూ లేదు, కనీసం ఏదైనా ఒక ఆఫీస్ లో గుమస్తా పని చేయాలన్నా పది చదువుకుని ఉండాలి అని తెలుసు, మరి రాజకీయ నాయకులకు ఎందుకు ఉండొద్దు అని అలోచన చేయరు ? ఇప్పుడు పెరుగుతున్న అక్షరాస్యత దృష్ట్యా కనీసం అర్హతలు పెట్టొచ్చు అని అందరికీ తెలిసిన విషయమే, మరీ అదే చట్టాలు చేసే రాజకీయ నాయకులకి ఎందుకు అర్హత ఉండొద్దు మరీ, నేడు పార్లిమెంట్ లో ఉన్న నాయకులు పెద్ద ఒక నలబై శాతం క్రినినం బ్యాక్ రౌండ్ ఉన్నది గతం లో మనం విన్నం, కాబట్టి మారుతున్న సమాజానికి అనుగుణంగా, అర్హతలు పెట్టొచ్చు అని చెప్పవచ్చు.

**వైద్య సౌకర్యాలు పెంచాలి :** దేశంలో ఇప్పటికీ చాలా గ్రామీణ ప్రాంతాల లలో వైద్యం సరిగ్గా అందక చాలా మంది చనిపోతున్నారు, గత మూడేళ్ల క్రితం కోవిడ్ కారణంగా దేశంలో సరిగ్గా ఆక్సిజన్ లేక ఎంతో మంది ప్రజలు చనిపోయిన విషయం మనకీ తెలిసిందే, గ్రామీణ ప్రాంతాల విషయం దృష్ట్యా కనీసం ఒక ప్రభుత్వం రెండు లేదా మూడు గ్రామాలకు కలిపి ఒక ప్రైమరీ హెల్త్ న్యూట్రిషన్ సెంటరు లు ఏర్పాటు చేసే విధంగా చేయాలి, రోజు రోజు కీ పెరుగుతున్న కార్పోరేట్ వైద్యం వల్ల పేదలు పెద్ద హాస్పిటల్ కి వెళ్ళలేని పరిస్థితి మనకీ తెలిసిందే, అలాంటప్పుడు ప్రభుత్వము చొరవ తీసుకుని, ఎప్పుడు గ్రామం లో ఒక ఎంబిబిఎస్ లెవెల్ డాక్టర్ నీ ఎర్పాటు చేసే విధంగా చూడాలి, నిత్యం మందులు, అందుబాటు లో ఉండే విధంగా కనీసం స్థాయి వరకూ అయిన ఏర్పాటు చేస్తే స్థానిక సంస్థల విషయం లో చాలా బాగుంటుంది అని చెప్పవచ్చు.

**విద్య ఉపాధి చూపాలి :** దేశంలో పిల్లల్లో ఇప్పటికీ కనీసం విద్య ఉపాధి లేక చాలా ప్రజలు ఉన్నారు, అందుకోసం, గతంలో ప్రభుత్వాలు వాయోజనులకు విద్య అక్షరాస్యతా పెంచే విధంగా సాక్షర భారత్ లు, రాత్రి బదులు, పెట్టీ కొంత మేర చేసిన ఉపయోగం ఉండే, నేడు అవి కూడా పని చేయటం లేదు, పల్లెలలో నేడు ఇంటర్నెట్ స్థాయి లెవెల్ పెరిగింది, కాబట్టి మోడర్న్ గ్రంధాలయాలు నెలకొల్పి ఎంతో మంది యువకులకు ఉపాధి సొంతంగా చేసుకునే విధంగా ప్రభుత్వాలు చేయాలని కోరుకుందాం, అలాగే గతంలో ఉన్న కాంగ్రెస్ హయాంలో తీసుకువచ్చిన బృహత్తర కార్యక్రమం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వల్ల, పల్లెలలో ఎంతో మందికి ఉపాధి లభించిన విషయం మనకీ తెలుసు, ఇప్పుడు ఉన్న బీజేపీ దానిని నిర్వీర్యం చేయాలనే యోచనలో ఉంది అని చెప్పాలి, కాబట్టి ఉన్న ప్రభుత్వాలు పల్లెలలో విద్య ఉపాధి అవకాశాలు ఎక్కువగా తీసుకురావాలి అని కోరుకుందాం. ఏ పార్టీ ప్రభుత్వం అయిన స్థానిక సంస్థల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకునీ స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి అని ఒక పౌరునిగా కోరుకుంటున్నాను... జై హింద్



కిరణ్ ఫిషర్ అడ్వకేట్
7989381219

# యువతకు మార్గదర్శి వివేకానంద


వివేకానంద అంటే ఒక వెలుగు
స్వామి వివేకానంద ఒక మార్గదర్శి
భరతావనిలో యువతకు మాట వివేకనంద
ఆధ్యాత్మికకు ఆచరణ వివేకానంద !!!
భారతదేశ గొప్పతనాన్ని చాటిన గొప్ప వక్త
భారతదేశ ఖ్యాతి ఎలుగెత్తి చాటిన
వివేకనంద
వివేకానంద ఒక అంటే వివేకవంతుడు
భారతదేశానికి ఆణిముత్యం స్వామి
వివేకానంద!!!
యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద
ఆయన మాటలే ఒకతుట
తన మాటలు ధైర్యాన్ని
నింపుతాయి
భారతదేశ ఖ్యాతిని
ప్రపంచవ్యాప్తంగా చాటిన గొప్ప
వ్యక్తి!!!
భారతదేశ సంస్కృతి
సాంప్రదాయాలు చాటి చెప్పిన వివేకానంద
దేశానికి యువతే పట్టుకొమ్మలు అని చాటి
చెప్పిన వివేకానంద
వివేకానంద జన్మదినం జాతీయ
యువజన దినోత్సవం!!!



దేవులపల్లి రమేశ్, (కవి, రచయిత )
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294

# సింగరేణికి మంచి రోజులు!

> తెలంగాణ ప్రజల కొంగు బంగారం అయిన సింగరేణి కాలరీస్‌కు తెలంగాణ ఏర్పడిన పది ఏండ్ల తర్వాత మంచి రోజులు వచ్చే అవకాశం ఉంది. ఒక నియంత పాలనను ప్రజలు కుప్ప కూల్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వం లో ఏర్పడింది. అటు ఏక కాలంలో సింగరేణి సీఎండీ గా తొమ్మిది ఏండ్లు కొనసాగిన ఐఎఎస్ అధికారి నడిమెట్ల శ్రీధర్ కు కూడ స్థాన భ్రంశం కలిగింది. అబ్బా సింగరేణి కి నియంత పీడ పోయింది అని కార్మిక వర్గం సంబరాలు చేసుకున్నారు. అన్ని రకాలుగా యోగ్యుడు అయిన ఐఆర్ఎస్ అధికారి, సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్ ఎన్. బలరాం కు సీఎండీ భాద్యతలు ఇచ్చారు సీఎం! మొత్తానికి ఈ ప్రక్రియ అంతా పూర్తి అయి 15 రోజులు కావస్తున్నది. విద్యుత్ షాఖను చూస్తున్న, మన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇప్పుడు సింగరేణి మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇప్పటికే సీఎం సహా, తాను కూడా విడిగా నాలుగు, ఐదు సార్లు సమీక్ష సమావేశం పెట్టారు. సీఎండీ తో ఎప్పటికి అప్పుడు ఇంటరాక్ట్ అవుతున్నారు. విద్యుత్ శాఖ మీద కూడ దృష్టి పెట్టారు.



కేంద్రం పాలసీ ప్రకారం కొత్త బొగ్గు బ్లాక్ లకోసం 4 శాతం రుసుము చెల్లించి సింగరేణి వేలంలో పాల్గొనాల్సి ఉంటుంది. గత సీఎండీ శ్రీధర్ ఒక్క గనిని కూడ సాధించలేదు.ఒడిశా లోని నైని కోల్ బ్లాక్ విషయం లో అయన అశ్రద్ధ కారణంగా ఇంకా గ్రౌండ్ కాలేదు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశం మేరకు ఇప్పుడు దాని మీద సీఎండీ బలరాం ద్రుష్టి పెట్టారు.మరోవైపు వేలం లేకుండా బొగ్గు బ్లాక్ అలాట్మెంట్ పొందితే 14 శాతం రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అందుకే వేలంలో పాల్గొని కనీసం ఈ ఏడాది 4 నుంచి 6 కొత్త బొగ్గు బ్లాక్ లను సాధించవచ్చు! ఆ దిశన యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తున్నది. మొత్తానికి నూతనంగా ఉన్న కాళీలను భర్తీ చేయడం తో పాటు, కొత్త బావులు తవ్వకం ద్వారా కొంత ఉపాధికి అవకాశాలు కల్పించడం మీద డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎండీ బలరాం ను ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కృషి వల్ల అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను స్థానికులనే తీసుకోవాలని,80 శాతం స్థానికులకు అవకాశం ఇవ్వాలని సీఎండీ సర్కులర్ కూడ జారిచేయడం జరిగింది. అటు మంచిర్యాల జిల్లా లోని జైపూర్ వద్ద గల సింగరేణి కి చెందిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఆవరణ లోనే మరో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణం, అలాగే 70 మిలయన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యలను దాటడం, రానున్న సంవత్సరాలలో 100 మిలయన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు పోవడం, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లోను బొగ్గు బ్లాక్ లు తీసుకుని ఉత్పత్తి చేయడం, ఇంకా దేశంలోని ఇతర రాష్ట్రాలలోనూ, నైని మాదిరి బొగ్గు బ్లాక్ లను తీసుకుని, వ్యాపార, లాభాల విస్తరణ, పెంపుకు ప్రయత్నం చేసే దిశన సింగరేణి ని అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు.సింగరేణి కి ఇంకా 150 ఏండ్ల భవిష్యత్తు ఉంది. గోదావరి తీరంలో 10 వేల మిలయన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను గుర్తించి ఉన్నారు.50 కి పైగా బొగ్గు బ్లాకులు ఉంటాయి. రానున్న కాలంలో విద్యుత్ ఉత్పత్తి తెలంగాణాలో భారీగా పెరిగి, ఒక్క తెలంగాణకే 58 మిలయన్ టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. ఈ కారణంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కార్మికుల సంక్షేమంలో భాగంగా ఒక్కో రీజియన్లో ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు, క్రీడా మైదానాల్లో అవుట్ డోర్, ఇండోర్ స్టేడియం ల ఏర్పాటు, స్వంత ఇంటి పతకం అమలు, వెల్ నెస్ సెంటర్ల ఏర్పాటు,సింగరేణి కి అనుబంధ సంస్థల ఏర్పాటు, పాత, కూలుతున్న, కూలే దశలో ఉన్న కంపెనీ క్వార్టర్లను ప్రస్తుతం రిటైర్డ్ మెంట్ కు దగ్గరగా ఉన్న కార్మికులకు, రిటైర్డ్ కార్మికులకు ఒక కనీస తక్కువ, కొనుగోలు శక్తి కి అనుకూలమైన రేట్ ఫిక్స్ చేసి ఆ ఇల్లును స్వంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కనీసం నెలకు ఒక్కసారి ఆయా ఏరియా లలో జిఎం స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ను ఏర్పాటు చేయాలి. ఇందు కోసం ఒక ప్రత్యేక విభాగం ఏరియాలలో, కార్పొరేట్ లో పని చేయాలి. కార్మికుల కోసం కూడ పిట్ స్థాయి నుంచి ఏరియా, కార్పొరేట్ స్థాయి వరకు గ్రీవెన్స్ ఏర్పాటు ఉండాలి. క్వార్టర్ ల కేటాయింపు, ప్రమోషన్స్, అపాయిన్మెంట్, పోస్టింగ్, ట్రాన్స్ఫర్ లలో, మెడికల్ ఇన్వ్యాలిడేషన్ లలో అవినీతి ని,మధ్యవర్తి వ్యవస్థను పూర్తి గా నిఘా ఏర్పాటు చేసి నిర్వీర్యం చేసే చర్యలు తీసుకోవాలి. మూసి వేసిన డిస్పెన్సరీ లను, స్కూల్స్ ను రీ ఓపెన్ చేయాలి!డిపెండెంట్ల కు సంబంధించి నియామకం సమయంలో కనీస అర్హత వయస్సును 35 ఏండ్లకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలి. పని స్థలంలో ఎలా చనిపోయినా కూడ ఆ కార్మికుడికి యాక్సిడెంట్ రిపోర్ట్ పరిధి లోకి వచ్చే అన్ని రకాల ప్రయోజనాలు ఇవ్వాలి. మారు పేర్ల సమస్యను పరిష్కరించాలి. డిపెండెంట్ల ను ఎవరో పిర్యాదు చేసారని విజిలెన్స్ విచారణల పేరిట వేదించడం, ఉద్యోగాలు ఇవ్వక పోవడం లాంటి విధానాలను విడనాడాలి. కంపెనీ దవఖానాలను సిబ్బంది, డాక్టర్స్ ను నియమించి, నాణ్యమైన మందులు సరఫరాతో బలోపేతం చేయాలి. సింగరేణి ఆసుపత్రుల లో రిటైర్డ్ కార్మిక దంపతులకు పూర్తిగా ఉచిత వైద్య సౌకర్యం ఇవ్వాలి!కోల్ ఇండియా మాదిరి, అక్కడ అమలు చేస్తున్న, ఎన్సిడబుల్యూ లో ఒప్పుకున్న పెర్ప్ ( వివిధ అలవన్సు)మీద ఇన్కమ్ టాక్స్ రీ ఎంబర్స్ మెంట్ చేయాలి. అడ్మినిస్ట్రేషన్ అంతా పారదర్శకంగా ఉండాలి.ఇలాంటివి ఎన్నో రాష్ట్ర ప్రభుత్వం స్థాయిలో, సీఎండీ స్థాయిలో, పరిధి లో గల సమస్యల పరిష్కారం ను కార్మిక కుటుంబాలు సీఎం రేవంత్ రెడ్డి ని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ను కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏరి, కోరి నియమించిన సీఎండీ బలరాం హయాంలో సింగరేణి కి మంచి రోజులు వస్తాయని, ఆశిద్దాం!




ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

## బిల్కస్ బానోకు జేజేలు

తప్పును తప్పు అని చెప్పకపోవడం... అన్యాయం జరిగినప్పుడు అవును అది అన్యాయమే అని మాట్లాడకపోవడం.. బాధితులకు, పీడితులకు బాసటగా నిలబడి పోరాడకున్నా, కనీసం పోరాడే వాళ్లకు సంఘీభావం చెప్పటం బాధ్యత! మనం మనుషులం, మానవత్వం మనలోనూ ఉన్నదని నిరూపించుకోవాల్సిన అవసరం ఈమధ్య మరీ మరీ ఎదురవుతున్నది. కొన్ని సమస్యలు విన్నప్పుడు, చూసినప్పుడు, కొన్ని సంఘటనలు తెలిసినప్పుడు, చదివినప్పుడు సంఘజీవిగా, సమాజం పట్ల బాధ్యత ఉన్నవాడిగాను స్పందించాల్సిన అవసరం ఉన్నది.


న్యాయం,ధర్మం, జాతి, మతం, లింగం పైన అనేక రకాలుగా చర్చలు, వాదనలు, ఖండనలు భిన్న అభిప్రాయాలు జోరుగా సాగుతూనే ఉన్నాయి. కానీ మనం మన పుట్టుకకు కారణమైన తల్లి పైన, మన జీవితానికి ఒక సార్థకతను కల్పించిన ఓ తండ్రి పైన, తోబుట్టువుల పైన జరుగుతున్న దుర్మార్గాలను, అంతులేని వివక్ష,విద్వేషం, సహించటం, చూసి చూడనట్లుగా నటించడం, ఎవరో కొందరి మన్ననల కోసం,మనుగడ కోసం లేదా భయంతోనో దుర్మార్గాలను కనీసం దుర్మార్గమని బహిరంగంగా లేదా ఆత్మీయుల వద్ద లేదా మిత్రుల వద్ద సహచరుల మధ్య ప్రకటించలేకపోవటం ఇక మనం జీవించి కూడా ప్రయోజనం లేదు.

అందుకే మానవ సృష్టికి మూలమైన తల్లులపై అధిపత్యాన్ని, అహంకారాన్ని ప్రదర్శించడం తమ మగతనాన్ని నిరూపించడం కోసం బరితెగించి అత్యాచారాలకు, హత్యలకు తెగ పడటం, ప్రోత్సహించడం అదే గొప్ప విషయం అని ప్రకటించడం, ఊరేగించడం, భయానికో భక్తికో నేను మద్దతు ఇవ్వలేను. అందుకే మొత్తం మీద ఒక స్త్రీపై జరిపిన రాక్షసకాండను, హత్యాకాండను నేను ఖండించదలచుకున్న.. నేను మనిషిని... నేను బాధితుల పక్షం... నేను పీడితుల పక్షం.. సేవకుడనో.. సంఘసంస్కర్తనో... నాయకుడునో కావాలని ప్రయత్నం చేయకుండా ఒక తల్లికి బిడ్డగా తల్లుల పక్షాన, సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అక్క బిల్కిస్ భానోకు స్వాంతన చేకూరాలని, ధైర్యంతో అడుగు వేయాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాను. ఈ తీర్పును స్వాగతించిన వాళ్లకు, ఆ దుర్మార్గాన్ని ఖండించకుండా హంతకులకు, రేపిస్టులకు జేజేలు పలికిన తీరుకు సిగ్గు పడుతున్నాను. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించి బిల్కస్ బానోకు అండగా నిలిచి ఈ దుర్మార్గాన్ని ఖండించినోళ్లకు నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నాను. ఇది మరో పోరాటానికి నాందిగా భావిస్తూ



మాదాసి రామమూర్తి
సీనియర్ జర్నలిస్టు

# యువతా.. మీరే దేశానికి భవిత




> "ఎవరి కోసమో, దేనికోసమో ఎదురుచూడకండి. మీరు చేయగలిగింది చేయండి. ఎవరి మీద ఆశ పెట్టుకోకండి."
> -స్వామి వివేకానంద

ప్రస్తుత యువతకు కనెక్ట్ అయ్యే కొటేషన్ ఇది. 1863 జనవరి 12న జన్మించిన జాతీయ యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని యువజన దినోత్సవంగా జరుపుకుంటారు. నేటి యువతే రేపటి ఆవిష్కర్తలు, సృష్టికర్తలు, జాతి నిర్మాతలు మరియు కాబోయే నాయకులు. శక్తి అంతా మనలోనే ఉందని, ఆ శక్తిని మనమే బయటకు లాగాలని వివేకానందుడు చెప్పేవారు. బలమైన అభిరుచి, ప్రేరణ, సంకల్పశక్తి, ఉల్లాసం, ఉత్సాహంతో, వినూత్నమైన ఆలోచనలతో నిత్య చైతన్యవంతం కేవలం యువతకి మాత్రమే స్వంతం. వీరు దేశ నైతిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ అభివృద్ధికి అత్యంత విలువైన మానవ వనరు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర యువతదే..! దేశ నైతిక, ఆర్థిక, సాంస్కృతిక రాజకీయ అభివృద్ధికి యువత సేవలు అత్యంత ఆవశ్యకం. కాని యువతలో కొంత మంది సినిమాలు, పోర్న్ సైట్లు ప్రభావంతో పక్కతోవ పడుతున్నారు. వ్యసనాలకు బానిసలవుతున్నారు. సమాజంపై విమర్శలు చేస్తారు గాని, ఆ సమాజాన్ని మార్చవలసిన బాధ్యత తమపై ఉందని మర్చిపోతున్నారు. నాయకత్వ లోపం ఎక్కువగా ఉంది. వీటన్నిటినీ అధిగమించాలి. భారత ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన యూత్ ఇన్ ఇండియా 2022 నివేదిక 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులందరినీ యువతగా పరిగణించింది. భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక 2021లో దేశ జనాభాలో యువత 27.2 శాతంగా ఉన్నారని, ఈ వాటా 2036 నాటికి 22.7 శాతానికి తగ్గుతుందని అంచనా వేసింది. నివేదిక ఇచ్చేనాటికి సుమారు 34.5 కోట్లు యువత దేశంలో ఉన్నారు. 2021-2036లో యువ జనాభా వాటా తగ్గి వృద్ధుల జనాభా క్రమంగా పెరుగుతుందని నివేదిక పేర్కొంది. యువతలో నిరుద్యోగం చూస్తే 15-29 ఏళ్ల మధ్య ఉన్నవారిలో నిరుద్యోగిత రేటు 2017%--%18లో 17.8 శాతం నుంచి 2020%--%21లో 12.9 శాతానికి తగ్గింది. ఇండియా స్కిల్ 2023 ప్రకారం విద్యార్థుల మొత్తం ఉపాధి సామర్థ్యం 2017 లో 40.4 శాతం నుండి 2023 నాటికి 50.3 శాతానికి మెరుగుపడింది.


**యువత దేశానికి విలువైన వనరులు:** యువతకు ఆరోగ్య సమస్యలు కుటుంబ బాధ్యతలు తక్కువ. యే విషయాన్నైనా వేగంగా నేర్చుకోగలరు. దేశ సామాజిక ఐక్యత, ఆర్థిక శ్రేయస్సు, ప్రజాస్వామ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మెరుగైన యువత ఇప్పటి తరానికే కాకుండా రాబోయే తరానికి కూడా విజయాన్ని అందివ్వగలదు. కనుకనే వీరు దేశానికి విలువైన మానవ వనరులు.

**యువత బాధ్యతలు:** యువత దేశ భవిష్యత్తు అని చెప్పడంతోనే సరిపోదు. ఈ యువత దేశ సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే మనం ఆశించిన ఫలితాలను చేరుకోవచ్చు. ప్రస్తుత ఈ స్పీడ్ యుగంలో యువత అంతే వేగంగా విజయ తీరాలు చేరాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, జట్టు పని, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యాలు అవసరం. సాంకేతికత, డేటా విశ్లేషణ మరియు ఆటోమేషన్లలో ఉపాధి రంగాలను వారి కెరీర్‌లగా ఆవిష్కరించుకోవడానికి మరియు తద్వారా ముందుకు సాగడానికి యువత కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలి. విజయం సాధించాలంటే స్కిల్, అప్-స్కిల్ అండ్ రీ-స్కిల్ అనే సూత్రాన్ని పాటించాలి. అప్ స్కిల్ అంటే ఇప్పటికే చేస్తున్న పనిని మెరుగు పరచుకోవడం. రీ-స్కిల్లింగ్ అనేది విభిన్నత కోసం పూర్తిగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడం. సమయ ప్రాముఖ్యతను గుర్తెరిగి క్రమశిక్షణతో సమయపాలన పాటించాలి. ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం చాలా ముఖ్యం. నైతికంగా దృఢంగా ఉండి దేశం కోసం అంకితభావంతో అన్యాయంపై పోరాడి ప్రశ్నించే ధైర్యం, దమ్ము ఉండాలి. తాను సాధించాలను కుంటున్న లక్ష్యాలపై దృష్టి పెట్టి వాటి కోసం కష్టబడాలి. జాతీయ భద్రత, దేశ ప్రయోజనాలను రక్షించడంలో కీలకపాత్ర పోషించాలి. సమాజంలో జరిగే తప్పులను తిప్పికొట్టే స్ఫూర్తిని పెంపొందించుకోవాలి. ఏ రంగంలోనైనా కష్టపడి పనిచేసే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి. వారు కోరుకున్నది సాధించే వరకు అందుబాటులో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకోవాలి. సమాజాన్ని పట్టి పీడిస్తున్న వివిధ సమస్యలను పరిష్కరించి గొప్ప సవాళ్లను స్వీకరించే ధైర్యం ఉండాలి. తద్వారా ఆలోచనాత్మకమైన సమాజాన్ని సృష్టించగలుగుతారు.

**సవాళ్లు - పరిష్కారాలు:** నేటి ప్రపంచంలో విజయానికి విద్య కీలకం. యువత తమకు సాధ్యమైనంత ఉత్తమమైన విద్యను పొందాలి, తద్వారా వారు ఉద్యోగ మార్కెట్‌లో పోటీతత్వాన్ని కలిగి ఉంటారు.విద్యతో పాటు యువత డిమాండ్ ఉన్న నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలి. ఇందులో కోడింగ్ మరియు ఇంజనీరింగ్ వంటి సాంకేతిక నైపుణ్యాలు లేదా కమ్యూనికేషన్ మరియు టీమ్‌వర్క్ వంటి సాఫ్ట్ స్కిల్స్ ఉండవచ్చు.సమస్యల పరిష్కారానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి తమ సృజనాత్మకతను ఉపయోగించాలి. యువత రిస్క్ తీసుకోవడానికి మరియు వారి స్వంత వ్యాపారాలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉండాలి. ఉద్యోగాలు సృష్టించడానికి మరియు ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయడానికి ఇది గొప్ప మార్గం.యువకులు రాజకీయ ప్రక్రియలో భాగస్వాములు కావాలి.

**యువతకు బాసటగా నిలవాలి:** యువతలో చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు, కూలీలు ఎక్కువ శాతంలో ఉంటారు. ఉద్యోగులు, రైతులు తక్కువ శాతంలో ఉంటారు. యువతలోని ఈ రెండు వర్గాల పైనా దృష్టి పెట్టవలసిన అవసరం ఎంతయినా ఉంది. నేషనల్ యూత్ పాలసీ ఐదు ప్రాధాన్యత రంగాలైన చదువు, ఉపాధి మరియు వ్యవస్థాపకత, యువ నాయకత్వం మరియు అభివృద్ధి, ఆరోగ్యం ఫిట్‌నెస్ మరియు క్రీడలు, సామాజిక న్యాయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. యువత అభివృద్ధి చెందడానికి అవసరమైన జ్ఞానం మరియు అవకాశాలను అందించినప్పుడు అభివృద్ధికి సానుకూల శక్తిగా ఉంటుంది. ముఖ్యంగా, యువకులు ఉత్పాదక ఆర్థిక వ్యవస్థలో సహకరించడానికి అవసరమైన విద్య మరియు నైపుణ్యాలను అందించాలి. వారికి మంచి ఆరోగ్యం, విద్య, శిక్షణ మరియు భవిష్యత్తును మార్చే అవకాశాల పరంగా అవసరమైన మద్దతు అవసరం. యువత చాలా రకాల సవాళ్లను ఎదుర్కొని ముందుకు పోవాలి. వీటిలో ముఖ్యమైనవి నిరుద్యోగం, పేదరికం మరియు అసమానత, ధరల పెరుగుదల, మానసిక ఒత్తిడి, లింగ వివక్ష, వాతావరణ మార్పులు వంటివాటిని ఎదుర్కోవాలి. రెండు తరాల ఆలోచనల మధ్య ఎప్పుడూ చాలా తేడా ఉంటుంది. రెండు తరాల ప్రజల అభిప్రాయాలు ఒకరినొకరు తిప్పికొట్టే స్థాయికి జనరేషన్ గ్యాప్ పెరిగింది. వారి జనరేషన్ గ్యాప్ కారణంగా తల్లిదండ్రుల-పిల్లల సంబంధం తరచుగా ప్రభావితమవుతుంది. తల్లిదండ్రులు తమ పిల్లలపై తమ విలువలు మరియు భావజాలాలను రుద్దడానికి ప్రయత్నిస్తారు. యువత వారు తమంతట తాముగా ప్రపంచాన్ని అన్వేషించాలని కోరుకుంటారు. జనరేషన్ గ్యాప్ కారణంగా యువకులు నిరాశకు గురవుతారు. ఈ సమయంలో వారికి సరైన వనరులు, మార్గదర్శకత్వం మరియు మంచి వాతావరణాన్ని అందించడం పాత తరం యొక్క బాధ్యత.

**(జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా..)**



జనక మోహన రావు దుంగ
యం.యస్సీ , బి.యడ్
అధ్యాపకుడు,ఆమదాలవలస
8247045230

## ప్రతి అక్షరం సూటిగా చెప్పిన జనహృదయ కవి అలిశెట్టి




ఆయన మండే సూరీడు. అలిశెట్టి ప్రభాకర్ జగిత్యాల లో 1956 జనవరి 12న పుట్టిన అలిశెట్టి ప్రభాకర్ కు ఏడు గురు అక్కాచెల్లెలు, ఇద్దరు అన్న దమ్ములు. తండ్రి పరిశ్రమల శాఖలో పనిచేస్తూ మృతి చెందారు. 11 ఏళ్ల వయస్సులోనే కుటుంబ భారం మీద పడి ఫోటో గ్రాఫర్‌గా వృత్తిని చేపట్టి, బతుకు దేరువుకోసం హైద్రాబాద్‌లో స్థిరపడి ఆంధ్రజ్యోతి పత్రిక సిటీలైఫ్ అనే శీర్షికన నగరంలోని బతుకులపై తనదైన శైలిలో స్పందించారు. క్షయవ్యాధి బారిన పడి 1993 జనవరి 12 నాడు మరణించారు. ఇలా మరణం, జననం ఒక్కటిగా ఉన్న అరుదైన వ్యక్తుల్లో అలశెట్టి ఒక్కరు. దీప్తి ఎర్రపావురాలు, పరిష్కారం వంటి కవిత సంపుటాలు రాసినారు. కలంతో కవాతు చేసి రాశికన్నా వాసి గొప్పదాని సాహితి వీరుడు ఎంతకాలం బతికం అన్నది కాదు, ఎంత సమాజంకోసం పనిచేసం అన్నది ముఖ్యం. తను చిత్రానికి తానే రాసుకునే ప్రక్రియ చాలా అరుదు తనువు పుండయి తాను పండై తాను శవమై వేరొకరి వశమై, తను ఎడారై, ఎందరికో ఒయాసిస్సై అని వ్యభిచారుల దీన స్థితి పై పదునైన అక్షరాలతో ప్రాముఖ్యత పొందాడు. యువతపై శిల్పం చెక్కక ముందు బండరాయి, బండ శిల్పంగా మారిన తర్వాత విలువ పెరుగుతుంది. ఆయన వృక్షంతో పోలుస్తూ విత్తనం చెట్టు అయ్యి శాఖోపశాకాలుగా విస్తరిస్తుంది. స్వయం కృషితో ఎదుగాలని సూచించిన కవిత అద్భుతం. జీవించడానికి జీవితానికి చాలా తేడా ఉంది అన్నారు. అంగుళం కదలకుండా ఉండే శవం కాదు ప్రతి క్షణ0 చాలనమైనది జీవితం. తెలం గాణ సాహితి వనం లోపూసి నఎర్రమందరం, విప్లవభావాల సూరీడు. సరళమైనపదాలు రక్తం ఉడికించే మాటలతో మరపిరంగుల వంటి కవితలు రాశారు. ఆయన రాజకీ యంరా జకీయల పట్ల విశ్వా సం లేదు గొర్రెలింక పుర్రెలవుతున్నాయి. మరణం నా చివరి క్షణం కాదు.ఆయన పేదరికం తో క్షయవ్యాధిన పడ్డ తన పంథాను మార్చుకోలేదు. సినీ వ్యాపా రులు తన సాహిత్యాన్ని వాడుకుంటాం. డబ్బులు ఎన్నో వచ్చే అవాకాశం ఉన్న నా సాహిత్యం సామాన్య ప్రజల కొరకే అని నిర్బందంగా చెప్పిన కవి సూరీడు.ఆయన భౌతికంగా లేకున్నా ఆయన అక్షరం సజీవం.

**(నేడు ఆయన జయంతి, వర్ధంతి)**



ఉమాశేషారావు
వైద్య, లెక్చరర్

# పార్లమెంట్ ఎన్నికలు, పట్టభద్రుల ఉప ఎన్నికకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



**నల్గొండ జనవరి 11(జనంసాక్షి):** త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలు మరియు వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గంకు జరుగనున్న ఉప ఎన్నిక కు సంబంధించి ఓటర్ జాబితా రూప కల్పన, ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరణ,పరిష్కారంపై నిబంధనల పాటించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అదనపు కలెక్టర్ లు హేమంత కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్ తో కలిసి ఏ.ఈ.ఆర్.ఓ లు, తహశీల్దార్ లతో సమావేశం నిర్వహించారు. ఓటర్ గా నమోదుకు 1 జనవరి 2024 నాటికి 18 సం.లు నిండిన ఓటర్ లు ఫారం 6 ద్వారా ఓటర్ జాబితా లో నమోదుకు జనవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫి్రబవరి 2 వరకు దరఖాస్తులు విచారణ చేసి ఫి్రబవరి 8 వ తేదీ ఓటర్ తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఓటర్ నమోదు కు జనవరి 21,22 తేదీ ల్లో అన్ని పోలింగ్ బూత్ లలో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు,బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ బూత్ లలో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఓటర్ గా నమోదుకు పారం6, పారం 7 ద్వారా చిరునామా,ఫోటో మార్పు, చేర్పులు, పోలింగ్ స్టేషన్ నుండి పోలింగ్ స్టేషన్ మార్పు,నియోజక వర్గం నుండి నియోజకవర్గం మార్పు,పారం 8 ద్వారా డుప్లి కేట్,చనిపోయిన ఓటర్ తొలగింపు కు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు ఓటరు జాబితాను ప్రతిసారీ తాజాగా రూపొందించడం జరుగుతుందని,వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల నియోజక వర్గానికి సంబందించి ఓటర్ నమోదు కు అర్హులైన పట్ట భద్రులు ఇది వరకు ఓటర్ గా నమోదైన ఓటర్ లు కూడా కొత్తగా పారం 18 ద్వారా విధిగాఫి్రబవరి 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఓటరుగా నమోదు అయ్యేందుకు ఓటరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో సాధారణ నివాసి అయి ఉండాలని, 1 నవంబర్ 2023 అర్హత తేదీ కి మూడు సంవత్సరాల ముందు అనగా 1 నవంబర్ 2020 నాటికి ఓటర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలని పేర్కొన్నారు.అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు డెసిగ్నేనేటెడ్ అధికారి,గెజిటెడ్ అధికారుల చే ధృవీకరణ చేయాలని అన్నారు. సాధారణ ఎన్నికలలో ఓటరుగా నమోదు అయిన వివరాలు అనగా ఎపిక్ నంబర్, పార్ట్ నంబర్ తదితర వివరాలు కూడా ఫారం 18 లో తెలపాలని అన్నారు. ఓటర్ గా నమోదు గురించి ఓటర్ లకు ఈ.ఆర్. ఓ., ఏ. ఈ.ఆర్. ఓ లు అవగాహన కలిగించాలని సూచించారు.ప్రతి వారం నియోజక వర్గాల వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటర్ జాబితా పై వివరించాలని అన్నారు.ఫి్రబవరి 24 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ చేయనున్నట్లు తెలిపారు.ఫి్రబవరి 24 నుండి మార్చి 14 వరకు అభ్యంతరాలు వుంటే చేసుకో వచ్చని,మార్చి 29 లోగా విచారించి ఏప్రిల్ 4 న తుది జాబితా ప్రచురణ చేయ వచ్చని తెలిపారు.పట్టభద్రుల నియోజకవర్గానికి పట్ట భద్రుల నియోజక వర్గం ఓటర్ గా నమోదు దరఖాస్తులు ఏ.అర్. ఓ.లుపరిశీలించి నిబంధనల మేరకు నమోదు చేయాలని అన్నారు.దరఖాస్తులు సక్రమంగా రికార్డ్ నిర్వహణ చేయాలని సూచించారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ తరాల పరమేశ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణను అందించారు.

## మానవత్వం చాటుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**కొండమల్లేపల్లి జనవరి 11 జనంసాక్షి :** డిండి మండలం కేంద్రంలో గురువారం ఒక శుభకార్యానికి వెళ్లి వస్తుండగా మార్గ మధ్యలో బాపన్ కుంట వద్ద జేత్యతండకి చెందిన రామావత్ జవహర్ లాల్ అనే వికలాంగుడు ఎమ్మెల్యే బాలునాయక్ కాన్వాయ్ చూసి ఎమ్మెల్యే తన సమష్యను చెప్పుకోవడానికి కారుని ఆపమని చెయ్యెత్తి వేడుకుంటున్న సందర్భాన్ని గమనించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మానవత్వాన్ని చాటుకొని తన కాన్వాయ్ ఆపేసి కారుదిగి వికలాంగుడి సమస్య యోగ క్షేమాలు తెలుసుకుని సమస్యను ఎంతో వినయంగా విని వికలాంగుడి సమస్యను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని ఎలాంటి దిగులు చెందొద్దని ఆ వికలాంగుడికి హామీ ఇచ్చారు వెంటనే వికలాంగుడు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బాలు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు.



## బాల్యంలోనే బహుముఖ ప్రజ్ఞ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి

**కోదాడ రూరల్ 11 (జనంసాక్షి):** కోదాడ ప్రాంత విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణ కనపరచిన విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గురువారం కోదాడ పట్టణం లోని ఎమ్మెల్యే కార్యాలయంలో విద్యార్థులకు కరాటే సర్టిఫికెట్లు, అవార్డ్ లు ప్రధానం చేసి ఆమె మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు, మనోధైర్యం కల్పించే మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు హైదరాబాదు లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన ఇటువంటి కరాటే శిక్షణ నేడు కోదాడలోకి అందుబాటులోకి తెచ్చిన కరాటే మాస్టర్ క్రాంతి కుమార్ అభినందనీయుడన్నారు. కరాటే ఆత్మ రక్షణకు,ఆత్మ విశ్వాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు కరాటే విధిగా నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో క్రీడాకారులు మునిసిపల్ కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావుతో పాటు విద్యార్థులు జి మోక్షిత్, అయినాల ఈషా, మన్విత్, ఋవంతిక, ఓం సాయి, జస్వంత్, సాయి, అయినాల మాధవ సాయి, వైష్ణవి, అక్షయ, అక్షిత, ఉజ్జిత, ఉద్వేజ్, హర్షవర్ధన్, మిధున్ చక్రవర్తి, ధృవ, జయంత్ సాయి, వేముల కరుణ్ కుమార్,చక్రవర్తి బానోతు చక్రవర్తి, సంజు, వాగ్దేవి మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరాలి

## కేంద్ర ఆర్థిక సలహాదారు రవీంద్ర కుమార్ జెన



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన పేదలకు చేరాలనే ఉద్దేశంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ సంకల్ప యాత్ర చేపట్టారని కేంద్ర ప్రభుత్వ సీనియర్ ఆర్థిక సలహాదారు రవీంద్ర కుమార్ జెన తెలిపారు. గురువారం నేరేడుచర్ల కు చేరు కున్న వికసిత భారత సంకల్ప యాత్ర సమా వేశాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా వివిధ సామాజిక భద్రత పథకాలతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, అర్హత ఉండి సంక్షేమ పథకాలు పొందని వారు లబ్ధి పొందాలని కోరారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి కోటేశ్వర రావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ బాపూజీ, నాబార్డు జిల్లా డీఎం ఎన్.సత్యనారాయణ, ఎస్బీఐ మేనేజర్ ఫణి కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రోగ్రామ్ మేనేజర్ రత్తయ్య, ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు ఆర్థిక కేంద్రం మేనేజర్ జగదీశ్వర్, వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ నాగిని, కౌన్సిలర్ భానోతు లలిత మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, హెచ్ఎమ్ బట్టు మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు హాజరైన గ్రామస్తులతో 2047 నాటికి అభివృద్ధి సాధించడంలో భాగస్వామ్యం అవుతా మని ప్రతిజ్ఞ చేయించారు. వివిధ ప్రభుత్వ పథకాలు పై కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీడియో వ్యాన్ ద్వారా ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఉజ్జ్వల యోజన దరఖాస్తులు తీసుకున్నారు. సభలో వివిధ బ్యాంకుల ప్రతి నిధులు, అధికారులు మాట్లాడుతూ పీఎం జీవన జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్, పీఎం స్వానిధి, ముద్ర యోజన, ఆరోగ్య పథకాల గురించి తెలియజేశారు. సదస్సు ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. పీఎం ఉజ్జ్వల యోజన కేంద్రం ఏర్పాటు చేసి దరఖాస్తులు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక సలహాదారు జెన ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు వేసిన రంగోలి ముగ్గులు పరిశీలించి అభినందించారు.

# కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ తర్వాత కూడా ఆరోగ్యంగా జీవించవచ్చు




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ తర్వాత ఎన్నో ఏళ్ల పాటు ఆరోగ్యంగా జీవించవచ్చని యశోదా హాస్పిటల్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ శశికిరణ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తిరుమల గ్రాండ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో భద్రారెడ్డి అనే రోగి యశోద ఆసుపత్రికి తీసుకువచ్చినప్పుడు ఆయన కిడ్నీల వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి, వెంటనే హెూమో డయాలసిస్ చేయటం జరిగిందన్నారు. ఎక్యూట్ పల్మనరీ ఎడిమాకు సంబంధించి సమస్యలతో అనేకసార్లు బాధపడుతుండటంతో ఇన్ పేషంట్ కేర్ అవసరమైనట్లు తెలిపారు. కిడ్నీల ట్రాన్స్ ప్లాంట్ చేయించుకోవచ్చని ఆయనకు సూచించిన రోగి కుటుంబ సభ్యులలో ఆయనకు సరిపడే కిడ్నీ ఎవరికీ లేదన్నారు. జీవన్ దాన్ లో రిజిస్టర్ చేసుకోవడంతో జూలై 2015లో ఓ దాత ద్వారా కిడ్నీ లభించిం దన్నారు. యశోద హాస్పిటల్ లో వైద్య బృందం అత్యాధునిక విధానాల్లో శస్త్ర చికిత్స చేసి ఆయనకి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేయటం జరిగిందన్నారు. నాటినుండి నేటి వరకు ఆయన తన దైనందిన కార్యక్రమాలు చేసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నారన్నారు. ఆధునిక కాలంలో జీవనశైలిలో మార్పులు, హైపర్ టెన్షన్, దయాబెటిస్ లాంటి కారణాల వల్ల వృద్ధి చెందుతున్న వ్యాధుల్లో క్రానిక్ కిడ్నీ డిసీజ్ కూడా ఒకటన్నారు. యశోదా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో కూడిన కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్స తక్కువ ఖర్చులో అందు బాటులో ఉందన్నారు.నిపుణులైన యశోదా ఆసుపత్రి వైద్య బృందం సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు, యశోద ఆసుపత్రి అందిస్తున్న అంతర్జాతీయ స్థాయి అత్యాధునికమైన వైద్య సేవలకు ఈ కేసు ఒక చక్కని ఉదాహరణ అన్నారు. మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాకుండా యశోదా ఆసుపత్రి అన్ని శాఖల్లో అత్యధిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులకు, వ్యాధులకు కూడా చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈసమావేశంలో యూనిట్ హెడ్ శ్రీనివాస్ చిదుర, మార్కెటింగ్ జీఎంశ్రీనివాస్, సీనియర్ మేనేజర్స్ వాసు కిరణ్ రెడ్డి, హరీష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



### అధునాతన పరిజ్ఞాన వరవడితో

# విద్యార్థులు రాణించాలి

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్ జనవరి 11(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:-విద్యార్థులు అధునాతన పరిజ్ఞానంతో చదువుల్లో రాణించాలని శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉన్నారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. గురువారం మండలంలోని మోరంపల్లి బంజర గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటెరెక్టేడ్ ఫ్లాట్ ప్యానెల్స్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధునాతన పరిజ్ఞానం టెక్నాలజీ ను ఉపయోగించుకొని సులభంగా పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. చదువుతూనే అన్ని సాధ్యమని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా గుర్తింపు పొందినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు మరియు ఉపాధ్యాయ బృందాన్ని వారి కృషిని అభినందించారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి డ్రామా పోటీలలో గెలుపొందిన ప్రైజ్ మనీ ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగింది. రోట రాక్ సారపాక వారు నిర్వహించిన ప్రజ్ఞ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు చైతన్య లహరి యశ్వంత్ కుమార్ రెడ్డి లకు ప్రైజ్ మనీలను అందజేశారు. పాఠశాలలో పని చేయుచున్న గణిత ఉపాధ్యాయులు భాస్కర్ జాతీయ స్థాయి టెన్నిస్ పోటీల్లో గెలిచి ప్రథమ బహుమతించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బట్ట విజయ గాంధీ, పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,ఎస్ఎండిసి అధ్యక్షులు సుబ్బరామిరెడ్డి ఎస్ఎంసి చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, నేస్తం,చేయూత ట్రస్ట్ చైర్మన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి లక్పతి నాయక్ సేవలు చిరస్మరణీయం

### ఎమ్మెల్యే బత్తుల



**మిర్యాలగూడ జనవరి 11 (జనంసాక్షి):** ప్రభుత్వ విద్యా వ్యవస్థ మనుగడ కొరకు విశేషంగా కృషిచేసిన లక్పతి నాయక్ ప్రజల మనుషులలో ఎల్లప్పుడు జీవించే ఉంటాడని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరుపేద విద్యార్థుల విద్యా నైపుణ్యాలు పెంపొందించుటకు కుటుంబ సభ్యులు లకపతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని తెలిపారు. మిర్యాలగూడ త్రిపురారం మండలాల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రోత్సాహకాలు ట్రస్టు ద్వారా అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, లక్పతినాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పానుగోతు గోపీనాథ్, సభ్యులు డాకు నాయక్, అజయ్, విజయ్, జీవన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..

- ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతాం
- వరద ముంపు సమస్య ముఖ్యమంత్రి దృష్టికి
- 6 గ్యారంటీలు ఖచ్చితంగా అమలు చేస్తాం
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

బూర్గంపహాడ్ జనవరి 11 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తిరుమలా చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిలపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ వరదల సమయంలో ముంపునకు గురయ్యే మండలంలోని ముంపు గ్రామాల్లో బాధితులకు శాశ్వత ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చి సమస్యను పరిష్కరిస్తామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని, ఆయన సానుకూలంగా స్పందించారని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారెంటీల అమలును 100 రోజుల్లో ఖచ్చితంగా చేసి తీరుతామని, ఇప్పటికే పలు పథకాలను అమలుచేసిందని, అభయహస్తం గ్యారంటీలను కూడా త్వరలోనే అమలుచేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, అభయ హస్తం దరఖాస్తులను వేగంగా ఆన్లైన్ ప్రక్రియ చేస్తున్నామని అన్నారు. దరఖాస్తులను పరిశీలన అనంతరం అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్ రామ్, డీటీ రాంనరేష్, ఆర్ఐ లు నర్సింహారావు, ముత్తయ్య, సర్పంచ్ సిరిపురపు స్వప్న, మాజీ సొసైటీ చైర్మన్ పోతురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ, భజన ప్రసాద్, భజన సతీష్, నాగిరెడ్డి, ఇంగువ రమేష్, ఎర్రన్న, బర్ల నాగమణి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




**విజయవాడ, జనంసాక్షి:** ఏటా సంక్రాంతి పండగకు ముందు కోడిపందాలపై వివాదం చెలరేగుతూనే ఉంది. తమిళనాట జల్లికట్టు... మనదగ్గర కోడిపందాలు వివాదం సృష్టిస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ యేడు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ కోడి పందేలకు అడ్డుకట్ట వేయాల్సిందే అన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహించరాదని హైకోర్టు గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు అనుగుణంగా ఆదేశాలు ఉంటాయని అంటున్నారు. తమిళనాట జల్లికట్టుకు లేని ఆంక్షలు కోడి పందాలకు ఎందుకని కొందరు వాదిస్తున్నారు. అసలు పందేలు ఉంటాయా ఉండవా అన్న సందేహం మరోమారు తెరపైకి వచ్చింది.అయితే కోనసీమ వాసులను ఎవరిని అడిగినా కోడిపందెం లేనిదే సంక్రాంతి లేదంటారు. కోడిపందాల మజా అంటేనే పండగ అంటారు. తమిళనాడు వాసులకు జల్లికట్టు కూడా అలాంటిదే. గతంలో జల్లికట్టుకు సంబంధించి ఎంత రాద్ధాంతం జరిగిందో ప్రజలు మరచిపోయి ఉండరు. సంక్రాంతి సందర్భంగా కోడిపందేల నిర్వహణ విషయమై ఏటా ఎవరో ఒకరు కోర్టుకు పోవడం దానిపై ఉత్తర్వులు తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది పరిస్థితులు ఎలా ఉంటాయో అన్నది ఇప్పుడు అందరిలో ఆందోళన కలిగిస్తోంది. ఏటా కోడి పందేలు ఒక మెగా ఈవెంట్ లా మారిపోతున్నాయి. పందేలు నిర్వహిస్తున్న ప్రాంగణం అంతా బస్సులు, కార్లతో నిండిపోవడం చూస్తే, ఎంత పెద్దఎత్తున పందేలు నిర్వహిస్తున్నారో అర్థం అవుతుంది. ఏటా జరుగు తున్న తంతును గమనిస్తే పెద్ద ఎత్తున కోడిపందాల నిర్వహిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. కోడి పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలపై అధికారులు దాడులు చేయడం కూడా ఏటా పరిపాటి వ్యవహారంగానే సాగుతోంది. బరులు లేకుండా కత్తి కట్టకుండా పందాలు నిర్వహించుకుంటే అభ్యంతరం లేదని గతంలో ఆదేశాలు కూడా వచ్చాయి. ఇదంతా మామూలే అన్న ధరోణిలో ఛోటామోటా నేతలు ఉన్నారు. అందుకే సంక్రాంతి కోడి కోసం ఎవరి ఏర్పాట్లలో వారున్నారు. ఎవరికి వారు సర్దుకు చెప్పుకుని పందెం కోళ్లను రెడీ చేస్తున్నారు. అందుకే సంక్రాంతి పందెం కోడి కూయబోతోంది. మరోవైపు పందాలపై ఇప్పటి నుంచే నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ముందస్తు అరెస్టులు చేస్తామని అంటున్నారు. పందాలు నిర్వహించవద్దంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కోడి పందేల నిర్వాహకులు మాత్రం ఇప్పటికే అన్ని ప్రాంతాల్లోనూ వీటి నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లోని నిర్వాహకులు పైరవీలు ప్రారంభించారు. సంక్రాంతి పండగ సందర్భగా జరిగే కోడిపందాలకు పశ్చిమ పెట్టింది పేరు. ఇక్కడ ఎన్ని అవాంతరాలు ఉన్నా పందాలు జరిగి తీరాల్సిందే అన్న రీతిలో సాగుతున్నారు. కోర్టు ఆంక్షలు ఉన్నా, పోలీసుల నిఘా పెరిగినా బరులు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో బరులను సిద్ధం చేస్తున్నారు. ఓ పక్క పోలీసు యంత్రాంగం హెచ్చరికలు చేస్తున్నా.. మరోపక్క నిర్వాహ కులు బహిరంగం గానే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి మూడు రోజులు 13 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో లాడ్జిలు నిండిపోతాయి. గతేడాది కోడి పందాలు నిలువరించేందుకు భోగి పండుగ రోజు పోలీసులు విశ్వ ప్రయత్నం చేసినా చివరకు రాజకీయ నాయకుల ప్రభావం ముందు నిలవలేక చేతులెత్తేశారు. ఈ ఏడాది కూడా అదే జరుగుతుందనే ప్రయత్నాల్లో పందెంరాయుళ్లు ఉన్నారు. అనేక ప్రాంతాల్లో ఇప్పటికే ప్రత్యేకంగా కోళ్లను పెంచి వాటికి ప్రత్యేక తర్ఫీదునిస్తున్నారు. సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడిపందేలు నిర్వహించే ప్రాంతాల్లో కోడి పందేలు లేకపోతే పండగ సరదా ఏముందన్న వాదన ఉంది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా భోగి రోజు మాత్రం కోడికి కత్తి కట్టాల్సిందే. ఇతర జిల్లాల నుంచి వచ్చే పందేగాళ్లకు తగిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు చేరవేస్తున్నారని తెలుస్తోంది. ఆయాచోట్ల బరులను లోపాయకారిగా సిద్ధం చేస్తున్నారు. రాజకీయ నేతల అండదండలతో నియోజకవర్గం వ్యాప్తంగా మండలాల్లోని పలు గ్రామాల్లో కోడిపందేలు ఆడించేందుకు స్థానిక నాయకులు వేగంగా తమ ప్రయత్నాలు ప్రారంభించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఏ విధంగా అడ్డుకట్ట వేస్తుందో చూడాలి.

**పందెం కోళ్లను ఆపగలమా?**

**ఏటా ప్రచారమే తప్ప నిలవరించని ప్రభుత్వం**

**ఎవరికి వారు బరులకు రంగం సిద్ధం**

# స్వాతంత్య్ర పోరాటంలో వడ్డే ఓబన్న పాత్ర కీలకం



## జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్

### ఘనంగా వడ్డె ఓబన్న 217వ జయంతి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 11(జనం సాక్షి):**

స్వాతంత్ర్య సమరయోధులు రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చిరస్మరణీయుడని నాగర్ కర్నూల్ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి అన్నారు. గురువారం రేనాటి గడ్డ తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధ్యక్షుడు బీసీల ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న 217 జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మొదటిసారిగా అధికారికంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి వీరుడు వడ్డె ఓబన్న చిరస్మణీయుడని అన్నారు. బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన యోధుడు వడ్డె ఓబన్న అని కొనియాడారు. స్వతంత్ర పోరాటంలో రేనాటి ప్రాంతంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి అంగరక్షకుడుగా, సైన్యాధ్యక్షుడుగా ఓబన్న వీరోచిత పోరాటం చేశాడని, ఆయన సేవలు ఎనలేనివని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన వీరోచిత సేవలను గుర్తించి మొదటిసారిగా ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు బంగారయ్య మాట్లాడుతూ..సంచార జాతి ముద్దు బిడ్డ వడ్డెర ఓబన్న భారతదేశ దేశభక్తి చరిత్రలో సముచిత ఖ్యాతిని పొంది భారతదేశంలోని బహుజనులందరూ గర్వపడేలా రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారిగా వడ్డెర ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తునందున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నందుకు అధికారిని ఆయన ఘనంగా సన్మానించారు. పలువురు వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ వడ్డె ఓబన్న పోరాట స్ఫూర్తితో వడ్డెర్లు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. వడ్డెర సమాజం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, సివిల్ సప్లై డి ఎం బాలరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసర్ల వెంకటస్వామి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బండల వెంకటస్వామి, కొల్లాపూర్ తాలూక వడ్డెర సంఘం ఓర్సు వెంకటస్వామి, వడ్డెర సంఘం నాయకులు, శ్రీశైలం డాక్టర్ కురుమూర్తి, సుధాకర్, తిరుపతయ్య, సుబ్బయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి భావి తరాలకు చాటిచెప్పాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



స్వాతంత్ర్యం సమరయోధుడు వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తిని భావి తరాలకు చాటిచెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమర యోధులను గత ప్రభుత్వం మరిచిపోయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా ఘనంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నరు. స్వాతంత్ర్య పోరాటంలో వీరోచిత పోరాటం చేసిన మహనీయుడు వడ్డీ ఓబన్న అని ఆయన అన్నారు. నాటి స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి నాడు బ్రిటీష్ వారిపై జరిపిన పోరాటం స్వాతంత్ర్య పోరాట పటిమ స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని ఆయన చెప్పారు. అలాంటి మహ నీయుని చరిత్ర నేటి యువత ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలన్నారు. అంతే కాదు వచ్చే జయంతి లోపు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహం ఏర్పాటు కు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఒడ్డెర పిల్లలకు చదువులు చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు నావంతు కృషి చేస్తానని, పాఠ్యాంశాల లో ఓబన్న చరిత్ర ఉండేవిధంగా నా ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, వడ్డెర సంఘం సభ్యులు పి యాదయ్య, వెంకటయ్య, ఊశన్న, చంద్రయ్య, పి.సురేష్, కె శ్రీను, వెంకటేష్, యాదయ్య, రెడ్ క్రాస్ అధ్యక్షుడు లయన్ నటరాజ్, సిజె బెనహర్, మల్లు నర్సింహరెడ్డి, ఆర్ శేఖర్ నాయక్, లింగం నాయక్, వడ్డె నర్సింహులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి , దేహదారుధ్యానికి దోహదపడతాయి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

క్రీడలు మానసిక ఒత్తిడిని జయించి, మానసిక ఉల్లాసానికి, దేహదారుడ్యానికి ఎంతో దోహదపడతాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బాలుర జూనియర్ కళాశాల మైదానంలో గురువారం ఉమ్మడి జిల్లా స్థాయి టెన్నిస్ బాల్, క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ క్రీడకు ఇప్పుడు అత్యంత ప్రాధాన్యత ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నుండి జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే క్రికెట్ క్రీడాకారులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పుడు ఎంతోమంది ఔత్సాహికులకు ఐపిఎల్ తరహా లో ఎన్నో అవకాశాలు క్రికెట్ క్రీడాకారులకు ఉన్నాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అన్నివిధాలా సహకరిస్తుందని ఆయన చెప్పారు. అనంతరం ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడాకారులతో కొద్దిసేపు ఎమ్మెల్యే బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రాజు, కిరణ్, వీరేష్, మైత్రోస్ రెడ్డి, శ్రీధర్, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు విద్యార్థినిలు కరాటే నేర్చుకోవాలి

### దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ఆత్మరక్షణ కొరకు విద్యార్థినిలు కరాటే నేర్చుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం భూత్పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జాతీయ కరాటే పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినిలకు ఎమ్మెల్యే మెడల్స్ అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న అగైత్యాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులకు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకుంటే వారికి ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, మార్షల్ ఆర్ట్స్, కరాటే లాంటి వాటిపై దృష్టి సారించాలని అన్నారు . కరాటే నేర్చుకునే విద్యార్థినులనులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను, కరాటే నేర్పిస్తున్న మాస్టర్లను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. విద్యార్థినుల, అధ్యాపకుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డ్రైనేజీ సమస్య గురించి అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే ఎమ్మెల్యే స్పందించి మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి హాస్టల్ లోనే డ్రైవింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమానికి ముందుగా కస్తూర్బా గాంధీ పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ ను విద్యార్థినిలు అధ్యాపకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.

# రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవిన్యూ ఉద్యోగులు ముందుండాలి

- రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాకు మంచి పేరు తేవాలి
- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్
- తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 11(జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ ఉద్యోగులు ముందుండాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ను అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్ కే సీతారామారావులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ ఉద్యోగి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడంలో రెవిన్యూ ఉద్యోగులు ముందుండాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఐదు గ్యారెంటీల దరఖాస్తుల ఆన్లైన్ నమోదులో రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఉద్యోగులకు, అధికారులకు అవసరమైన మంచి సమాచారంలో డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. రెవిన్యూ ఉద్యోగస్తులకు కలెక్టర్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు. రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ..గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పరంగా సేవలు అందించేందుకు రెవెన్యూ ఉద్యోగస్తులు పునరంకితమౌతూ రెవెన్యూ శాఖను పూర్వ వైభవంగా రెవిన్యూ సిబ్బంది పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లా పూర్ ఆర్డిఓ నాగరాజ్, జిల్లా అధ్యక్షుడు యం. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, అసోసియేషన్ ప్రెసిడెంట్ ఖాజ మైనుద్దీన్, జిల్లా కోశాధికారి కరుణాకర్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, తబిత రాణి, కార్తీక్ కుమార్, శ్రీనివాసులు, ఇబ్రహీం, సైదులు తహసిల్దార్లు జాకీర్ అలీ, డిప్యూటీ తాహాసీల్దార్లు ఖాజమైనదిన్, రఘు, రెవిన్యూ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ బ్యూరో జనవరి 11 జనం సాక్షి:**

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని విడియో కాన్ఫరెన్స్ హల్లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టరు రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల వల్ల రైతులకు లబ్ది చేకూరుతుందన్నరు.రైతు కు ఏ లాంటి నష్టం జరగకుండా చూస్తామన్నారు. అదనపు కలెక్టరు రమేష్ మాట్లాడుతూ సింగూర్ నుంచి నీటి విడుదల రైతులకు ప్రయోజనమన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, యేసయ్యా, శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు,సిబ్బంది పాల్గొన్నారు.



## తిమ్మప్ప దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో( జనం సాక్షి):**

మండలంలోని ఎక్లాస్ పూర్ గుట్టపై వెలసిన తిమ్మప్ప స్వామిని గురువారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి దర్శించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా తిమ్మప్ప దేవాలయన్ని సందర్శించడంతో ఈ సందర్భంగా ఆలయ పూజారులు మరియు గ్రామ సర్పంచ్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధిగాంచిన తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందం కలిగించిందన్నారు.నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి మరియు ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం అమావాస్యని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సదాశివరెడ్డి, బోయ శరణప్ప,ఉశప్ప ,భాస్కర్ రెడ్డి, సర్పంచ్ జమున బాయి,బోయ ఆనంద్, అఖిల్ రెడ్డి,సందీప్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# భారత జాగృతి ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు

**కల్వకుర్తి జనవరి 11(జనం సాక్షి:)**




ఈనాటి సమాజంలో సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశల ఆవరణలో భారత జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ ముగ్గుల పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతిని అందజేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి అక్షయ, ద్వితీయ బహుమతిని చందన,తృతీయ బహుమతిని ఆకాంక్ష గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భారత జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు చిలుక మంజుల, కల్వకుర్తి నియోజకవర్గ కన్వీనర్ భారతి, బిఆర్ఎస్ పార్టీ యూత్ విభాగం అధ్యక్షుడు వట్టేపు కిషోర్, పురుషోత్తం, గణేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మణిపాల్ రెడ్డి ,రాజేంద్ర కుమార్ ప్రకృతాంబ, సుజాత, శోభారాణి, రాధిక, రజిత, పద్మమ్మ, కైసర్ సుల్తానా, ఖాజా బేగం, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న పాత్ర కీలకం

### అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**



స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని అదనపు కలెక్టర్ మయంక్ మిట్టల్ అన్నారు. గురువారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ ప్రజావాణి హల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పూలదండలు వేసి ఘనంగా నివాళలర్పించారు.ఈ సందర్భంగా ఓబన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.ఓబన్న గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు అని వారి సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో బిసి అభివృద్ధి అధికారి కృష్ణమాచారి, వడ్డేర సంఘము నాయకులు రాములు, దతు,సత్యమ్మ వడ్డేర సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ కరపత్రాలు ఆవిష్కరించిన

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల జనవరి 11 (జనం సాక్షి)**

డప్పు చెప్పు వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని, పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 29న హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన పోరుగర్జన కార్యక్రమం కరపత్రాలను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ ఎంఆర్పిఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా గ్రామాలలో పట్టణాలలో రోడ్లు ఊడుస్తూ, మలమూత్రాలు ఎత్తిపోస్తూ జీవనం సాగిస్తున్న దళిత పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ డిమాండ్ చేశారు. వేల సంవత్సరాల నుంచి మాదిగలు చెప్పులు కుట్టి జీవిస్తూ అంటరానివారీగా సమాజం వెలివేసిన ప్రతి భారతీయుని పాదం కందిపోకుండా చెప్పులు కుట్టి జీవిస్తున్న సేవకులు మాదిగలు మాత్రమేనన్నారు. మనుషుల జీవితాలలో ఏ కార్యక్రమమైనా అందులో భాగమయ్యే మొదటి కళారూపం అయిన డప్పు కొడుతూ జీవనం సాగించే వారు కూడా మాదిగలు మాత్రమేనని తెలిపారు. ఎలాంటి శుభకార్యాలైన, అశుభకార్యాలైన డబ్బు లేకుండా జరగని అలాంటి డప్పు కొట్టేవారికి, చెప్పులు కుట్టే వారికి సరైన గౌరవం దక్కడం లేదని వాపోయారు. గత ప్రభుత్వాలు బీసీ కులాలకు అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ఆర్థిక సహాయం చేసింది కానీ మాదిగలకు సరైన గుర్తింపు లభించలేదన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపులో మాదిగల పాత్ర ఎంత ఉందని కనీసం ఇప్పుడైనా వారిని గుర్తించి డబ్బు చెప్పకు పెన్షన్ కల్పించి పారిశుద్ధ్య కార్మికులను పరిమినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 29న హైదరాబాదులోని ఇందిరా పార్క్లో నిర్వహించే తల పెట్టిన పోరుగర్జన కార్యక్రమంలో మాదిగ మాదిగ ఉప కులాల నాయకులు, పారిశుద్ధ్య కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాలనర్సయ్య, మున్సిపల్ చైర్మన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, కొమురవెల్లి ఎంపిపి తలారి కిర్తన, మార్కెట్ చైర్మన్ సుంకరి మల్లెశం, వైస్ చైర్మన్ పూర్మ వెంకట్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే
### ఉల్లంఘనులపై కఠిన చర్యలు: సిపి

**హైదరాబాద్, జనవరి 11 జనంసాక్షి:**
ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గురువారం నాడు తన కార్యాలయంలో సీపీ శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... నగరంలో ట్రాఫిక్ సెక్యూరిటీ వీక్‌ని జరుపుకుంటున్నామన్నారు. ఎక్కువగా వాహనాలు సిటీలోకి రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. 30 శాతం పోలీసులకు రాయతీ ఇస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ మూడు కేటాగిరీలు ఉన్నాయన్నారు. నగరంలో పోలీసులు నిరంతరం ట్రాఫిక్‌ని పర్యవేక్షించాలని చెప్పారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్‌పై పూర్తి సమాచారం అధికారులకు ఇస్తున్నామని సీపీ తెలిపారు. స్కూల్స్ వద్ద పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఊఅఃూఅ ద్వారా ట్రాఫిక్‌పై స్కూల్స్‌లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. క్విజ్ ద్వారా పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు ట్రాఫిక్ రూల్స్‌ని కూడా తెలియజేయాలని చెప్పారు. కార్ పుల్లింగ్ ద్వారా సమస్యలకు చెక్ పెట్టాలని ఆలోచిస్తున్నట్లు చెప్పారు. నగరంలో 31 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు అయినట్లు తెలిపారు. కొత్త ఆలోచనలతో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కార మార్గాలు తయారు చేసుకోవాలని సీపీ శ్రీనివాస్‌రెడ్డి సూచించారు.

## లైంగికదాడి నిందితుడికి పదేళ్ల కారాగారం
### ఆసిఫాబాద్ కోర్టు తీర్పు

**కుమ్రం భీంఅసిఫాబాద్,జనవరి11 జనంసాక్షి:**
బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి పది సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేశ్ తీర్పు ఇచ్చారు. కౌటాల సీఐ సాదిక్ పాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 2018లో జరిగిన లైంగిక దాడి ఘటనలో రవీంద్ర నగర్‌కు చెందిన సత్యజిత్ మండల్ ఎ1 (25 ), సదన్ మండల్ ఎ2, జావా మండల్ ఎ3 అనే వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. అప్పటి సీఐలు బి.శ్రీనివాస్, బుద్ధ స్వామి, డి.మోహన్ విచారణ చేశారు. పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాదారాలతో ఛార్జిషీట్ దాఖలు చేసి పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించి నిందితుడికి 420,376,417 ఐపీసీ, సెక్షన్ 04 ఫోక్సో చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష, రూ.35 వేల జరిమానా విధించారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ కే సురేష్ కుమార్ అభినందించారు.

## పిసిబి సభ్య కార్యదర్శిగా డాక్టర్ జ్యోతి బుద్ధప్రసాద్

**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి,**
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శిగా డాక్టర్ జ్యోతి బుద్ధప్రసాద్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. సనత్‌నగర్‌లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో ఈ మేరకు ఆయన బాధ్యతలను స్వీకరించిన అనంతరం అధికారులు, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాలుష్య నియంత్రణకు కృషి చేయాలని ఆదేశించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసి సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ సమతుల్యంగా ఉండాలని, స్థిరమైన అభివృద్ధికి మార్గం సుగమం చేయాలని అన్నారు. సాంకేతికత బదిలీని ఉపయోగించి పారిశ్రామిక ఉత్పత్తి, పర్యావరణ సమతుల్యత కోసం కృషి చేయాలని ఆయన అన్నారు. ఇప్పటి వరకు పని చేసి తెలంగాణ కార్మిక శాఖకు బదిలీ అయి వెళ్లిన సభ్య కార్యదర్శి ఎస్. కృష్ణ ఆదిత్యను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పిసిబి చీఫ్‌గా ఆయన పని చేసిన సమయంలో పిసిబి అధికారులు, సిబ్బంది తమ అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు.

## నగర శివారులో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి,**
హైదరాబాద్ శివారులో భారీగా గంజాయి పట్టుబడింది. గురువారం ఉదయం అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు ట్రావెల్స్ బస్సుల్లో తరలించేందుకు ప్రయత్నించిన 30 కేజీల గంజాయిని గుర్తించిన అదికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎనిమిది మంది గంజాయి గ్యాంగ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో అందరూ యువకులే ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నారని, హైదరాబాద్ లో గంజాయిని డోర్ డెలివరీ చేసేందుకు ఎ÷-లాన్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. నిందితులపై కేసు నమోదుచేసి దర్యాప్తు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వివేకానంద స్ఫూర్తితో రామకృష్ణ మఠం

**• విద్యారంగంలో ఎందరికో ఆదర్శం • స్వామి బోధమయానంద వెల్లడి**



**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి,**
మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. యువతను జాగృతం చేసి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ముందుకు నడిపిన వారిలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. యువత రాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హైదరాబాద్ రామకృష్ణమఠం స్వామి బోధమయానంద అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఇప్పుడు విద్యార్థులకు ఆలంబనగా నిలిచింది. ఎన్నో రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లీష్‌తో పాటు ప్రపంచ భాషల్లో ఇక్కడ ఉచిత శిఓణ పొందే వీలుంది. అనేక రంగాల్లో కోర్సులను ప్రవేశ పెట్టి యువతను సన్మార్గంలో నడిచేలా చేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడ్డారు. పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళ డానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్య వంతం చేయటానికి ప్రయత్నించారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకొని పోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతిక వాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసర మని వివేకానంద భావించారని వివరించారు. మన మత వ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్య శీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు. అందుకే వివేకానందుడు చోదక శక్తిగా నిరంతరం యువతకు మేలుకొలుపుగా ఉంటాడు. గొప్ప అవకాశాలే వస్తే ఏమి చేతకాని వారు కూడా ఏదో గొప్ప సాధించ వచ్చు. కానీ ఏ అవకాశాలూ లేనప్పుడు కూడా ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్నవారే గొప్పవారు కాగలుగుతారు. ఇలాంటి కోవలోకి స్వామి వివేకానంద వస్తారు. అనంత శక్తి, అపారమైన ఉత్సాహం, అమేయ సాహసం, అఖండ సహనం ఇదే మనకు కావలి. వీటితోనే ఘనతను సొంతం చేసుకోగలం. వెనక్కి చూడకండి ముందడుగే వేయండి. అన్న సూక్తిని పాటించేలా జనాన్ని జాగృతం చేసిన మహనీయుడాయన. అన్నింటికి మించి పట్టుదలే మనిషిని మనీషిగా మారుస్తుందని ఉద్బోధిస్తాడు. దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని బోధిస్తాడు. ముక్కోటి దేవతలలోనూ నమ్మకమున్నా నీలో నీకే విశ్వాసం లేకపోతే నీకు ముక్తి లేదంటాడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతి పునర్నిర్మాణ కార్యంలో పాల్గొని రామకృష్ణ మఠం లాంటి సంస్థలు, వ్యక్తులు ఇప్పటికీ నిరంతరంగా శ్రమిస్తున్నాయి. భారతదేశంలో వేల సంవత్సరాల నుండే ఒక మనిషి జీవితానికి లక్ష్యం చతుర్విధ పురుషార్థాలుగా ధర్మం, అర్థం, కామం, మోక్షం అని చెప్పారు. భౌతికసుఖాలు, సంపదలు వద్దనలేదు. అందులోనే మునగకుండా సత్యాన్వేషణలో మోక్ష సాధనకు కృషిచేయాలని చెప్పారు. వివేకానందుని వ్యక్తిత్వాన్ని, సందేశాన్ని సామ్యవాద దేశాలు కూడా ప్రస్తుతించాయి. రష్యా, చైనాలలో వివేకానందుని 120వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. సామాజిక పరివర్తన అనే ఇంజనుకు తగిన ఇంధనం వేదాంత మేనని వివేకానందుని స్పష్టమైన అభిప్రాయం. ఆయన సామాజిక చింతనలో మరో స్పష్టత 'జాతీయ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థానంలో ఉన్న వారిని పడగొట్టటం కాదు, దిగువన ఉన్న వారిని ఉన్నత స్థితికి తీసుకొనివెళ్ళటం అన్నదే స్వామి లక్ష్యం. హిందుత్వంపై వివేకానంద గర్వ్‌సే కహో హమ్ హిందూ హై అని చెప్పారు. అలా చెబితే వేల సంవత్సరాల మన మహాపురుషుల పరంపర, చరిత్ర, సంస్కృతులు మనకు గుర్తువస్తాయి. వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. ఆయన ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శ నికుడు, సామాజిక పరివర్తకుడు. వివేకానందు నికి సత్యసిద్ధాంతమైన వేదాంతం ముఖ్యం. 'ఈ దేశం బాగుపడాలంటే జనసామాన్యాన్ని జాగృతపరచాలి. మన జాతి చేసిన అతిపెద్ద పాపం జన సామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం. వారిని ఎదగనిస్తే సమాజం బాగుపడు తుంది. వారికి సకారాత్మకమైన విద్య నందిస్తూ జాగృతం చేయటం మనందరి కర్తవ్యమని' వివేకానందుడు చెప్పేవారు. అందుకే 'దరిద్రదేవోభవ' అన్నది ఆయన మంత్రమయ్యింది. వివేకానందుడు సాంస్కృతిక జాతీయవాదానికి పెద్దపీట వేసాడని బోధమయానంద వివరించారు. స్వామి బోధనల మేరకు హైదరాబాద్ మఠం విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. అనేక రంగాల్లో విశేషంగా సేవలు అందిస్తోంది.

# హిందూ వ్యతిరేకతను చాటుకున్న కాంగ్రెస్

**అయోధ్యను రాజకీయం చేసిందే ఆ పార్టీ**

**కాంగ్రెస్ బహిష్కరణ పిలుపుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి:** అయోధ్య కార్యక్రమాన్ని బహిష్కరించడం ద్వారా కాంగ్రెస్ తన హిందూ వ్యతిరేకతను మరోమారు చాటుకుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అన్నారు. అయోధ్యతో రాజకీయాలకు సంబంధం ఏముందన్నారు. ఇది దేశ ఔన్నత్యానికి, గౌరవానికి ప్రతీక అన్నారు. రామమందిరం ప్రారంభోత్స వాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం పై కిషన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. బహిష్కరిం చటం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని వ్యాఖ్యలు చేశారు. గురు వారం మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య ఆలయ ప్రారంభోత్స వానికి దూరంగా ఉండాలన్న కాంగ్రెస్ నిర్ణయం.. హిందువులను అవమానించటమే అని అన్నారు. హిందువుల జీవన విధానమంటే కాంగ్రెస్‌కు చులకన అని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాలు, ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ బహిష్కరిస్తోందన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాయకత్వం కాంగ్రెస్ ది అని విమర్శించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదన్నారు. హిందుత్వ వ్యతిరేక ధోరణిని కాంగ్రెస్ మరోసారి బయటపెట్టుకుంద న్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించటం దుర్మా ర్గమని కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రణబ్ ముఖర్జీకి భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని అన్నారు. హిందువులకు సంబంధించిన ప్రతీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. అయోధ్య కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ వితండవాదం చేసిందన్నారు. సనాతన ధర్మాన్ని క్యాన్సర్‌తో పోల్చి.. కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందన్నారు. 1947లో సోమనాథ్ దేవాలయా నికి వెళ్ళొద్దని .. అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు నెహ్రూ లేఖ రాశా రని గుర్తుచేశారు. అయోధ్య రామమందిరం జాతికి సంబంధించిన కార్య క్రమమని స్పష్టం చేశారు. రామాలయం ప్రారంభోత్సవానికి ఫాస్టర్లు, ముస్లిం మత పెద్దలు హాజరవుతున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

## కోమటిరెడ్డి, హరీష్‌లకు షర్మిల ఆహ్వానం

**కొడుకు పెళ్లికి రావాలని పత్రికలు అందచేత**

**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి:** కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తనయుడు వైఎస్ రాజారెడ్డి నిశ్చితార్థం ఈనెల18న, ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న విషయం తెలిసిందే. దీనికి షర్మిల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. అలాగే ప్రముఖులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు అంద చేస్తున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళిసైకి ఆహ్వానాలు అందించారు. అలాగే షర్మిల తెలుగు రాష్టాల్లోని పలువురు రాజకీయ ప్రముఖులను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రి క అందించారు. అలాగే మాజీ మంత్రి,సిద్దిపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీ ష్‌రావుని సైతం షర్మిల ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడి వివాహానికి కుటుంబ సమేతంగా వచ్చి ఆశీర్వదించాలని కోరారు.

# ఆంధ్రా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు




**సంక్రాంతి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు**

**నగరాన్ని వీడుతున్న ప్రజలు**

**హైదరాబాద్,జనవరి11 జనంసాక్షి:**
సంక్రాంతి పండుగొచ్చిందంటే దేశంలో ఏపీ వాళ్లు ఎక్కడ ఉన్నా.. సొంతూళ్లకు పయనం అవుతారు. రెండు మూడు నెలల ముందు నుంచే ఇందుకు సన్నద్ధం అవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అతి పెద్ద పండుగ సంక్రాంతి కావడం తో ఇప్పటి నుంచే అక్కడికి తరలి వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఆర్టీసీ కూడా ఇదే అదనుగా ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. వివిధ ప్రాంతాలకు అనుగుణంగా లగ్జరీ బస్సులను తెలంగాణ ఆర్టీసీ అధికారులు అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కు చెందినవాళ్లు ఎక్కువగా సెటిల్ అయ్యి ఉండటంతో.. ఎక్కువగా జంట నగరాల నుంచి ఏపీకి పయనం అవుతుంటారు. ఈ పండగ సీజన్ దగ్గర పడటంతో ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క విశాఖ మీదుగా లక్షన్నర మంది ప్రయాణికులు.. తమ గ్రామాలకు వెళ్తారని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా బస్సులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వాళ్లు ఎక్కువగా హైదరాబాద్ లో సెటిల్ కావడంతో.. హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, చెన్నై నుంచి కూడా ప్రయాణికులు వస్తారని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆన్ లైన్ లో టిక్కెట్ల విక్రయం ప్రారంభమైంది. ఆర్టీసీ కాంప్లెక్సులోని ప్రత్యేక కౌంటర్లలో టిక్కెట్లు జారీ చేస్తున్నారు. విశాఖ నుంచి విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, శ్రీకాకుళం, టెక్కలి, ఇచ్ఛాపురం ప్రాంతాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. అయితే సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు ప్రయాణీకులు. సమయానికి ఆర్టీసీ బస్సులు రాక.. ప్రైవేట్ బస్సులు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న అదనపు బస్సులతో ఆదాయం కూడా పెరిగిందన్న భావనలో ఆర్టీసీ ఉంది. పండగమీద మమకారంతో పలువురు ఉద్యోగులు ఆంధ్రాప్రాంతానికి చేరుకుంటున్నారు. సొంత వాహనాలు ఉన్న వారితో దిగుతున్న వారితో ఆంధ్రా జిల్లాల్లో సందడి కనిపిస్తోంది. శని, ఆది వారాలు ఎలాగూ సెలవులు ఉంటాయి కాబట్టి మూడు రోజులు సొంతూరిలో గడపచ్చనుకున్న వారు చేరుకుంటున్నారు. పండుగ వేళల్లో జిల్లాలకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది.

**మూడు రోజుల నుండి ఇరిగేషన్ కార్యాలయంలో**

# విజిలెన్స్ అధికారుల విస్తృత తనిఖీలు

**మేడిగడ్డ బ్యారేజ్ కీలక ఫైలు స్వాధీనం**

**కీలకమైన ఫైళ్లను హైదరాబాద్ హెడ్‌ఆఫీస్‌లో సమర్పిస్తామన్న విజిలెన్స్ అధికారులు**



**మహాదేవపూర్ జనవరి 11 (జనంసాక్షి):**
మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు కావడంతో మహదేవపూర్ ఇరిగేషన్ కార్యాలయంలో మేడిగడ్డ బ్యారేజ్ కన్నెపల్లి పంప్ హౌస్ సంబంధించిన కీలకమైన ఫైళ్లను విజిలెన్స్ ఇంఫోర్స్ మెంట్ అధికారులు సేకరిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు ఫైల్స్ కూడా పరిశీలించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తుంది. మంగళవారం నుండి ఇరిగేషన్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు జరుగుతూనే ఉన్నాయి గురువారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండున్నర వరకు మూడు రోజుల పాటు మేడిగడ్డ ప్రాజెక్టుకు సంబంధించిన కీలకమైన డాక్యుమెంట్ల పత్రాలతో పాటు రికార్డులను సీజ్ చేసి స్వాధీన పరుచుకున్నామని విజిలెన్స్ అధికారులు అన్నారు. అదేవిధంగా బ్యారేజ్ కి సంబంధించిన కీలంకమైన డాక్యుమెంట్లను తీసుకువెళ్లి హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు సమర్పిస్తామని విజిలెన్స్ అధికారి రమేష్ చారి తెలిపారు. అలాగే తదుపరి విచారణ ఏమన్నా లోటుపాట్లు ఉంటే ఇంజనీరింగ్ టీం ఎంక్వైరీ చేస్తారని తదుపరి చర్యలు ఏమన్నా ఉంటే ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని విజిలెన్స్ అధికారి రమేష్ చారి తో పాటు ఎంఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.

# మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

**ఐటీడీఏ పీఓ అంకిత్**

**జిల్లా ఉన్నత అధికారులతో మేడారం జాతర పై సమీక్ష సమావేశం**

**జాతర నిర్వహణ ను ఎనిమిది జోన్లు 42 సెక్టార్లు గా విభజన**

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలి**






**ములుగు ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి):**
మేడారం పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఐటిడిఎ పిఓ అంకిత్ అధికారులను ఆదేశించారు.గురువారం మేడారం లో సమ్మక్క భవనం లో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర , తెలంగాణ కుంభమేళా శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై ఎస్పి శబరిష్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి. శ్రీజ,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ మాట్లాడుతూ జాతర నిర్వహణలో మేడారం ప్రాంతాన్ని మొత్తం ఎనిమిది జోన్లుగా,42 సెక్టార్లుగా విభజించామని వాటికి సంబంధించిన అధికారులను సైతం నియమించామని అన్నారు.జాతర సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో అధికారులు పనులను జనవరి చివరి వారం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జాతర జరిగే సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ములుగు జిల్లా పేరు ప్రతిష్టలు నిలబెట్టేలా అధికారులు పనిచేయాలని అన్నారు. జాతర నిర్వహణ మొత్తంలో నోడల్ అధికారులు మరియు సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకంగా ఉంటుందని వారందరూ ఇతర అధికారు లతో సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని అన్నారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రతి జోనల్ అధికారి తో గత అనుభవాలతో, జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. తెలంగాణ చీఫ్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జాతర కు వచ్చే భక్తులకు ఈ నెల నుంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య అధికారి అన్నారు. జాతర సమయంలో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేడారం జాతరకు వచ్చే రహదారులు మరమత్తులు కూడా త్వరలోనే పూర్తి చేయాలని అన్నారు. శానిటేషన్ పనులు విషయం లో మండల అధికారులు, ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో ఉండాలని అన్నారు, జాతర కోసం ఆరు వేల ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం దృష్టిలో ఉంచుకొని అదనంగా బస్సు లను సిద్ధం చేశాం అని అన్నారు.గతం లో 3200 బస్ లు అందుబాటు లో ఉన్నాయని ఇప్పుడు మాత్రం 7జిల్లాల నుంచి 6వేల బస్ లను సిద్ధం చేశాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వేణు గోపాల్,ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, డిఎస్ పి.రవీందర్,డిపిఓ వెంకయ్య,సంక్షేమ అధికారి ప్రేమలత, ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వసంత రావు,విద్యుత్ శాఖ డీఈ నాగేశ్వర రావు, డిఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మేడారం హెల్త్ క్యాంప్ భవనాన్ని,మీడియా సెంటర్ ను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని టిటి డి కళ్యాణ మండపం లో హెల్త్ క్యాంప్ భవనాన్ని, మీడియా సెంటర్ ను గురువారం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ అంకిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్నా తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో హెల్త్ క్యాంప్,మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ కళ్యాణ మండపం లోని చిన్న చిన్న మరమ్మతులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పనులు కూడా వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావు ఈఈ హేమలత,జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, వైద్య అధికారి అప్పయ్య,అధికారులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ జోరు.. మొదలైన వర్గ పోరు

- పాలనలో ఏ పార్టీ ఉన్నా వర్గపోరు షరామామూలే
- అదే సెంటిమెంట్ ను కొనసాగిస్తున్న బయ్యారం రూలింగ్ పార్టీ లీడర్స్
- ఎన్నికల ముందు వలస నేతలు ఇమడలేక పోతున్నారా..?
- లేక రూలింగ్ పార్టీ సీనియర్లు అక్కున చేర్చుకోవట్లేదా!?



**బయ్యారం, జనవరి 11 (జనంసాక్షి):**
ఒకరిది 10 ఏళ్ల నిరీక్షణ కష్ట కాలంలో పార్టీ మనుగడను దెబ్బ తినకుండా కంటికి రెప్పలా కాపాడుకుని ఓటమి చవి చూసినా నికార్సుగా నిలబడ్డ ధైర్యం... మరొకరిది పదేళ్ల అధికార పార్టీ లో ఉండి ప్రభుత్వం నుండి ప్రజలకు న్యాయం జరగకపోవడంతో ప్రజల మద్దతున్న వారికోసం పనిచేయడం కోసం అప్పటి అధికార పార్టీ నుండి బయటకు వచ్చి మద్దతుగా నిలబడిన స్థైర్యం... ఈ రెండు సందర్భాలు ఎన్నికలకు ముందు వేర్వేరు రాజకీయ పార్టీలు.కానీ ఎన్నికల సమయంలో ఎవరూ వెనకడుగు వేయకుండా నిలబడిన తమ నాయకుడి విజయం కోసం పోరాడిన నాయకులే. అయినప్పటికీ రెండు వర్గాలు ఒక గొడుగు కింద ఇమడలేకపోతున్నా యా అంటే గురువారం జరిగిన రసాబాసతో అవుననే సమాధానం వినిపిస్తుంది. బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేయాలని పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య అధ్యక్షతన పార్టీ మండల కార్యా లయంలో మీడియాప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు.కాగా పార్టీకి చెందిన కొందరు నేతలు మం డల అధ్యక్షుల శైలి పై విమర్శలు చేశారు. మండల అధ్యక్షులు ఏకపక్ష ధోరణి తో వ్యవహరిస్తున్నారని, పార్టీకి సంబంధించిన చర్యలు, సమావేశాలపై తమకు ఎటువంటి సమాచారం ఇవ్వడంలేదని,కార్యకర్తలు, నాయకులందరితో సమన్వయ లోపంతో ఉంటున్నా రని వాగ్వాదానికి దిగారు.పలువురు మండల నాయకులు ఇరువర్గాలకు సర్ది చెప్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది.ఇదే విషయమై మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య కార్యక్రమం ప్రారంభం కావడానికి సమయం ఉండగానే ముందే పార్టీ కార్యాలయానికి చేరుకోని సమాచారమివ్వడం లేదనడం సమంజసం కాదని సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.ఏది ఏమైనా పదేళ్ల సుదీర్ఘ కాలం అనంతరం వర్గ పోరు మానేసి అందరూ కలిసి సమన్వయంతో పనిచేయకపోతే ప్రజల్లో విశ్వాసం కోల్పోయి పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.



## బెంగుళూరు దంపతులకు పాప దత్తత

**ఖమ్మంటౌన్, జనవరి11 (జనంసాక్షి) :** నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా సంక్షేమ అధికారిణి టి. సుమ తన సంరక్షణలో శిశు గృహలో గల 6 నెలల పాప ను సెంట్రల్ అడప్షన్ రెగుల్షన్ అథారిటీ ద్వారా దత్తత ప్రక్రియకు దరఖాస్తు చేసుకున్న బెంగుళూరు దంపతులకు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సమక్షంలో ప్రి అడప్షన్ ఫాస్టర్ కేర్ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సైదులు, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు వందన, డిసిపివో చైల్డ్ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు వైద్యం అందించటంలో నిర్లక్ష్యం వద్దు

### ఎంఎల్ఏ డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**పెనుబల్లి,11జనవరి (జనంసాక్షి):** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్యం అందించడంలో ఎటువంటి అశ్రద్ధ, నిర్లక్ష్యం వహించరాదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగామయి దయానంద్ వైద్యులకు, సిబ్బందికి సూచించారు,గురువారం పెనుబల్లి ప్రభుత్వఆసుపత్రిలో లో అకస్మిక తనిఖీ నిర్వహించారు,ఈ సందర్భంగా రాగమయి ఓపి రూములను, రోగుల గదులను, ఆసుపత్రి పరిశుభ్రత విధానాన్ని పరిశీలించారు.అనంతరం వైద్యులు, వైద్యశాల సిబ్బంది రికార్డులను పరిశీలించారు,వైద్యశాల గురించి క్షున్నంగా పరిశీలించి,వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు, తెలంగాణ రాష్టం లో ప్రజలకు వైద్య సహాయం పూర్తి స్థాయి లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న నేపథ్యంలో అనారోగ్య కారణం గా వైద్య సహాయం కోసం వచ్చే వారికీవైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు,ప్రజలు ప్రాణాలు కాపాడటం మన భాద్యతఅని అన్నారు, సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్‌ను నిత్యం పర్యవేక్షిస్తూ ఉంటాననిఅన్నారు.కార్యక్రమం లొసత్తుపల్లి రూరల్ సి ఐ హనోక్,ఎస్ ఐ గుగులోత్ సూరజ్,కాంగ్రేస్ పార్టీ నాయకులు సోమరాజు సీతారామారావు, వంగా దామోదర్, బొర్రా కోటేశ్వరావు, పొట్లపల్లి వెంకటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మల్లెల రాజా తదితరులు పాల్గొన్నారు.

## చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే జేజే యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు

### జిల్లా సంక్షేమ అధికారిణి

**ఖమ్మం బ్యూరో, జనవరి 11(జనంసాక్షి):** బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎవరో గుర్తు తెలియని వారు 15 రోజుల ఆడ శిశువుని మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రభుత్వ ఉయ్యాలలో వదిలేసి వెళ్లారని ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది. సమాచారం తెలుసుకున్న జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, డిసిపిఓ చైల్డ్ కేర్ సిబ్బంది యశోద, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంధ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధ భవాని లు ఆసుపత్రికి వెళ్లి పాపని చూడడం జరిగింది. పాప ఆరోగ్యంగా ఉన్న విషయం, వైద్యాధికారి డా. ప్రత్యూష నుండి తెలుసుకొని, పాప యొక్క వివరాలు తెలియడం కోసం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. పాప వివరాలు తెలియాల్సి వుంది. ఖమ్మం టూ టౌన్ పోలీస్ వారు పాపని సంరక్షణ నిమిత్తం ఐసిపిఎస్ వారికి అప్పగించడం జరిగింది. పాప ని చైల్డ్ వెల్ ఫేర్ కమిటీ ఆదేశాల ప్రకారం శిశు గృహలో ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిణి సుమ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉయ్యాల ఉంటుందని, పిల్లలు వద్దనుకున్న వారు బయట చెత్తకుప్పలలో, మరెక్కడా పడేయ కుండా, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులకి నేరుగా అప్పగించ వచ్చని, లేదా ఉయ్యాలలో పెట్టి వెళ్ళవచ్చని తెలిపారు. శిశు గృహ లో ఉన్న పిల్లల్ని చట్ట ప్రకారం దత్తత కి ఇవ్వనున్నట్లు ఆమె అన్నారు. పిల్లలు దత్తత కావాలనుకున్న వారు, ఖమ్మం ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు కాని, ఆన్లైన్ %https://cara.wcd.gov.in and https://carings. wcd.gov.in% వెబ్సైట్ ద్వారా కానీ దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. దత్తత జేజే యాక్ట్–2015 (%Juvenile Justice (Care and Protection of Children) Act%, 2015) ప్రకారం చట్టపరంగా తీసుకోవాలని, చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే జేజే యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని జిల్లా సంక్షేమ అధికారిణి అన్నారు.



# అధికారులతో ప్రభుత్వ స్థలాల రక్షణా చర్యలు

### జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సమీక్ష



**ఖమ్మం జిల్లా బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి):** ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఖమ్మం నగర పరిధిలో విలువైన ప్రభుత్వ స్థలాల రక్షణకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆదేశాల మేరకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, నీటిపారుదల, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో ప్రభుత్వ స్థలాల రక్షణా చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ, అభివృద్ధి పనులకు ప్రభుత్వ స్థలాల ఆవశ్యకత ఎంతో వుందన్నారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై వుందన్నారు. ఖమ్మం నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఖమ్మం మున్సిపల్ కమీషనర్ చైర్మన్‌గా, ఖమ్మం ఆర్డీఓ మెంబర్ కన్వీనర్‌గా, నగర ఏసిపి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్, నగరపాలక సంస్థ ఉప నగర ప్రణాళిక అధికారి, సహాయ సంచాలకులు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్, జిల్లా రిజిస్ట్రార్ సభ్యులుగా టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నగరంలో క్షేత్ర పరిధిలో క్రియాశీలకంగా ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు 4 భూ రక్షణా బృందాలను రెవెన్యూ, పోలీస్, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో ఏర్పాటు చేశామన్నారు. భూరక్షణ బృందాలు ప్రభుత్వ విలువైన భూములను గుర్తించి రెగ్యులర్‌గా ఆయా భూములను తణిఖీ చేస్తూ, వాటి రక్షణ, ఆక్రమణలు కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్, సిసిటివి కెమెరాలు, ప్రభుత్వ స్థలాలు సూచిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రజావసరాలకు ప్లాంటేషన్, పార్కులు, ఆట మైదానాలు, పార్కింగ్ తదితరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలపై అనుమతి లేని కట్టడాలను గుర్తించి తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ఆక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపు రద్దుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత స్థలాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలన్నారు. ఆక్రమణదారు లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నగర పరిధి సుమారు 95 చదరపు కిలోమీటర్లు వున్నట్లు, ఏర్పాటు చేసిన 4 బృందాలకు ప్రదేశాల కేటాయింపు చేసి వారికి రక్షణ బాధ్యతలు అప్పగించాలన్నారు. ప్రభుత్వం అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలు 2, జూన్ 2020 కు పూర్వం నుండి నివాసమున్న పేదలకు 125 గజాల లోపు ఉచితంగా రిజిస్ట్రేషన్‌కు జివో 58 ద్వారా, 125 గజాలకు పైగా వున్న వాటికి కనీస మార్కెట్ రేటుకు హక్కుదార్లుగా జీవో 59 ద్వారా అవకాశం కల్పించిందన్నారు. ఇందులో భాగంగా జివో 58 క్రింద నగర పరిధిలో 6288 దరఖాస్తులు రాగా, 1056 దరఖాస్తులు ఆమోదించినట్లు, జివో 59 క్రింద 367 దరఖాస్తులు రాగా, 67 దరఖాస్తులు ఆమోదించినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి కట్టడాలు లేకున్నా ఖాళీ ప్రభుత్వ స్థలాలను జివో 58, 59ల క్రింద క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులన్నింటిని అధికారులు క్షేత్ర పరిశీలన అనంతరం తిరస్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆక్రమణలో వున్న ప్రభుత్వ స్థలాలను అర్హులకు అందజేసి, ఇకముందు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ జరగకుండా ఉండాలనే సదుద్దేశంతో జివో 58, 59 లను అమలు చేసిందన్నారు. ఇట్టి జివోల ద్వారా సమర్పించిన దరఖాస్తుల్లో తిరస్కరణకు గురయిన దరఖాస్తులకు సంబంధించిన ఖాళీ స్థలాలను ఇక ముందు ఆక్రమణలు కాకుండా స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్, సిసి కెమోరాల ఏర్పాటు చేసి రెగ్యులర్‌గా అధికారులు తణిఖీలు చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి ఆధీనంలోని భూముల డాటాబేస్‌ను అందించాలని, ఎక్కడైనా అన్యాక్రాంతం అయితే వెంటనే పోలీసు వారితో పాటు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు చేస్తే భవిష్యత్తులో క్రమబద్ధీకరణ చేస్తారనే భావనతో కొందరు అమాయకులను ఉసిగొల్పి ఆక్రమణలు చేయిస్తారని, ఇట్టి వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బ్కెండోవర్ చేయాలని, ఒకటికి పలు మార్లు చేసిన వారిపై షీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణలపై ఫిర్యాదుకు జిల్లా కంట్రోల్ రూమ్ నెం. 1077, 9063211298 కు సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖలన్నీ టీమ్ స్పిరిట్‌తో కలిసికట్టుగా పనిచేయాలని, సమన్వయంతో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నందున ప్రభుత్వం, ప్రభుత్వ స్థలాల రక్షణ దిశగా చర్యలకు ఆదేశించినందున, జిల్లాలో సమిష్టిగా పనిచేసి, ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, రెవెన్యూ, పోలీసు, నగరపాలక, ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరో తప్పు చేస్తే చిన్నారులు ఎందుకు శిక్ష అనుభవించాలి?

### అనాథలుగా ఎందుకు మిగిలిపోవాలి : జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి

**ఖమ్మంటౌన్, జనవరి 11 (జనంసాక్షి):** ఎవరో తప్పు చేస్తే చిన్నారులు ఎందుకు శిక్ష అనుభవించాలి? అనాథలుగా ఎందుకు మిగిలిపోవాలి? అమ్మానాన్నల కోసం పసికందులు ఎందుకు కన్నీరు పెట్టాలి? వీరిలో తల్లిదండ్రులు వదిలివేసిన వారు కొందరైతే, అనుకోని కారణాలతో అనాథలుగా మారినవారు మరికొందరు. వారిని ఆదుకోవడాన్ని ప్రభుత్వం బాధ్యతగా స్వీకరించింది. ఖమ్మం సర్వజనాసుపత్రి మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉదయం 5.30 గంటల సమయంలో గుర్తు తెలియని ఆడ శిశు వును వదిలి వెళ్లిన సంఘటన వెలుగు చూసింది. నెలలోపు వయసున్న ఆ పాప ఏడుస్తుండగా భద్రత సిబ్బంది గమనించి వైద్యాధికారులకు సమాచారం ఇచ్చారు. ఆస్పత్రి పరిసరాల్లో విచారించగా తల్లిదండ్రుల ఆచూకీ లభించలేదు. దీంతో పీడియాట్రిక్ విభాగం వైద్య నిపుణులు నవజాత శిశు చికిత్స కేంద్రానికి(ఎస్ఎన్సీయూ) తీసుకెళ్లారు. శిశువుకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆనారోగ్య సమస్యలు లేవని నిర్ధారించారు. మహిళా శిశు సంక్షేమశాఖ డీడబ్ల్యూఓ సుమ, డీసీపీఓ విష్ణువందన, సూపర్వైజర్ సునీత, చైల్డ్లన్ సమన్వయకర్త సంధ్య, యశోద... ఆస్పత్రికి వెళ్లి శిశువును పరిశీలించి శిశుగృహకు తరలిం చారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని సుమ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ఉయ్యాలలో పాపని వదిలిపెట్టటం సంతోషకరం గా ఉన్నదని, పిల్లలు వద్దనుకున్న వారు బయట చెత్తకుప్పలలో, మరెక్కడా పడేయకుండా మహిళ శిశు సంక్షేమ శాఖ వారికి నేరుగా ఇవ్వచ్చు లేదా ఉయ్యాలలో పెట్టి వెళ్ళవచ్చు అని చెప్పారు.శిశు గృహ లోఉన్న పిల్లల్ని చట్ట ప్రకారం దత్తత కి ఇస్తామని పిల్లలు దత్తత కావాలనుకున్న వారు, ఖమ్మం శిశు గృహ ద్వార లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వార %https://cara.wcd.gov.in%/ లో దరఖాస్తు చేసుకోవచ్చు అని దత్తత %JJACT%-2015 ప్రకారం చట్టపరంగా తీసుకోవాలని చట్ట విరుద్ధంగా దత్తత తీసుకుంటే %JJ act% 2015 ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని , దత్తత పట్ల ఆసక్తి గల వారు %https://cara.wcd.gov.in%/ నందు రిజిస్టర్ చేసుకోవచ్చు అని దత్తతకి కావలసిన పత్రాలు : 1. ఆధార్ కార్డులు భార్య–భర్తల ఇద్దరివి 2. పాన్ కార్డు (భార్య భర్తలవి) 3. వివాహ ధృవపత్రంసబ్ రిజిస్ట్రార్చే ధృవీకరించబడినవి 4. జనన ధృవపత్రం. విద్యా సంస్థచే జారీచేసినవి 5. ఆదాయ ధృవపత్రంశాలరీ సర్టిఫికేట్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం– 6.ఫిజికల్ ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రం భార్య , భర్తల ఇద్దరివి 7. సింగిల్ పేరెంట్ అయితే విడాకుల డిక్రీ / మరణ ధృవపత్రము మరియు బంధువుల ష్యూరిటీ,8. 6,000/– %District Welfare Officer, WCD & SC Dept., Khammam DD 3.%పేర్కొనిన విధంగా ధృవ పత్రాలు జత పరచి 1 ఒరిజినల్ ం 2 జిరాక్స్ సంప్రదించవలసిన చిరునామా: శిశుగృహ %C/O% చిల్డ్రెన్ హెూం, ఎన్ ఎస్ టి రోడ్, ఖమ్మం (లేదా) పాత డిఆర్డీఏ కార్యాలయంబస్సు డిపో రోడ్ ,రాపర్తి నగర్ నందు మరిన్ని వివరాలకు 8332968750, 8332968751, 8332968752, 8332968753 నంబర్లను సంప్రదించాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని అన్నారు.



## పోలీసు స్టేషన్లలో రిసెప్షనిస్టు పాత్ర కీలకం

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో,జనవరి11 (జనంసాక్షి):** పోలీసు స్టేషన్లలో రిసెప్షనిస్టుల పాత్ర చాలా కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్ సెంటర్ పోలీస్ సిబ్బంది యొక్క పాత్రపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతీ ఒక్కరిని మర్యాద పూర్వకంగా పలకరించి సత్వర న్యాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎక్కడ విమర్శలకు తావు లేకుండా పారదర్శక పనితీరుతో ప్రజల ప్రశంసలు పొందలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగానే రిసెప్షన్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామని, వివిధ పనుల కోసం స్టేషన్‌కు వచ్చేవారు స్టేషన్‌లో ఎస్ఐ లేకుంటే ఆయన వచ్చేంత వరకు స్టేషన్ బయట వేచి ఉండకుండా, ఇబ్బందు లు పడకుండా వచ్చిన పని పూర్తి అయ్యేంతవరకు రిసెప్షన్ సెంటర్‌లో వేచి ఉండేలా అన్ని వసతులు కల్పించాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్‌లో సిబ్బంది 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులను మొదట ఏ పనిమీద స్టేషన్‌కు వచ్చారో ఫిర్యాదును రిజిస్టర్ లో నమోదు చేసుకొని, సంబంధిత పోలీస్ అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా బాధితులు ఇచ్చిన ఫిర్యాదు స్థితిగతులను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేసుకోవాలని సూచించారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి):** గత ఏడాది గుండెపోటుతో మరణించిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సైయద్ హసన్ ఆలీ కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/– ఎనిమిది లక్షల రూపాయలు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను గురువారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో అక్తరూనీసాబేగం పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియ వేగవంతం

### జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ప్రజాపాలన దరఖాస్తుల నమోదు ప్రక్రియ వేగవంతంగా కొన సాగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటావు తెలిపారు. జిల్లాలో ప్రజా పాలనకు సంబంధించి గురువారం రోజున 23 మండలాలు, 5 మున్సిపాలిటీ లకు సంబంధించి ప్రజా పాలన ఆన్ లైన్ నమోదు ప్రక్రియ సంబంధిత కార్యాలయాల్లో 58 బృందాల సభ్యులతో కొనసాగుతుందని చెప్పారు.గురువారం సాయంత్రం 6 గంటల వరకు 348515 దరఖాస్తులను ఆన్ లైన్ డేటా ఎంట్రీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు.

# సామాజిక తనిఖీలో అన్ని అవకతవకలే

### ఓపెన్ ఫోరంలో ప్రజలు లేని సామాజిక తనిఖీ

### ఈజీఎస్ సిబ్బంది నుండి రు.28వేల577 రికవరీ

### రు.16 వేలు జరిమానా





**టేకులపల్లి,జనవరి 11 (జనంసాక్షి):** టేకులపల్లి మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 14 వ విడత సామాజిక తనిఖీలో ప్రతి గ్రామపంచాయతీలలో అవకతవకలు బయటపడ్డాయి. ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఓపెన్ ఫోరం సామాజిక తనిఖీలో వెలుపడ్డాయి. డిసెంబర్ 26 నుండి చేపట్టిన సామాజిక తనిఖీలలో బయటపడిన వివరాలన్నీ ప్రజల ముందు ఉంచాల్సిన ఓపెన్ ఫోరంలో ప్రజలు లేకపోవడం విశేషం. అధికారులు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శుల మధ్యనే నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శుల అలసత్వాలు బయటపడ్డాయి. జరిగిన చాలా పనులకు సక్రమంగా లేకున్నప్పటికీ అధికారుల సైతం చూసి చూడనట్లు ఎంతో కొంత రికవరీ చేసి, కొంత జరిమానా విధించారు. 2022 –23 కు సంబంధించి ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై ఆడిట్ కమిటీ సభ్యులు గత సంవత్సరం డిసెంబర్ 26 నుండి జనవరి పదవ తారీకు వరకు పరిశీలన చేశామన్నారు. గ్రామపంచాయతీలలో జరిగిన నివేదికను వివరించారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది రికార్డులు సరిగా లేవని తదితర సమస్యలపై కూలీల నుండి ఫిర్యాదులు అందినట్లు ప్రజా వేదికలో తెలిపారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది నుండి రికవరీ 28577/– రూపాయలు, పెనాల్టీలు 16000/– రూపాయలు,క్వాలిటీ కంట్రోల్ కి రిఫర్ చేసిన పనుల సంఖ్య 8 గుర్తించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్యరాధ, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవి , అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రమణారావు,ఎవంఇ. కె.అనుష, నాగ ప్రకాష్ , సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి పాల్వంచ వెంకటేశ్వరరావు , స్టేట్ రిసోర్స్ పర్సన్స్ సురేష్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కోట వీరబాబు , దుద్దుకూరి బాలరాజు , మండల పంచాయతీ అధికారి గాంధీ , ఏపీఓ కాలంగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య,సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు ,సాంకేతిక సహాయకులు క్షేత్ర సహాయకులు, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నుంచి బలవంతంగా తీసుకున్న పోడు భూములు విచ్చేయాలి

- సిపిఎం కార్యాలయం పై దాడికి పాల్పడ్డ అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు రైతులకు హక్కులు కల్పించాలి
- రైతులపై పెట్టిన కేసులను ఎత్తేయాలి
- విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నేతలు డిమాండ్



**ఖమ్మం ఆర్సి,జనవరి 11 (జనంసాక్షి):** ఏడు దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేస్తున్న కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు గ్రామాలకు చెందిన గిరిజన పేద రైతుల నుంచి 2020 సంవత్సరంలో అటవీశాఖ అధికారులు హరితహారం కింద దాదాపు 200 ఎకరాలు బలవంతంగా తీసుకొని ప్రత్యామ్నాయ భూములు చూపుతామని మభ్యపెట్టి భూములు చూపకుండా కాలయాపన చేస్తూ తిరిగి గిరిజన పొడర్ రైతులపై అక్రమంగా అటవీశాఖ అధికారులు కేసులు బనయించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని జిల్లా ఇన్చార్జి కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, విలేకరుల సమావేశంలో తెలిపారు, సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలోనే స్థానిక మండల అధికారులు తాసిల్దార్ ఎంపీడీవో పోలీస్ అధికారులు అటవీశాఖ అధికారులు మూడు దఫాలుగా చర్చలు జరిపి అట్టి భూములు గతం నుంచి పోడు రైతులు సాగులో ఉన్నాయని, రిపోర్టు జిల్లా కలెక్టర్ కూడా పంపించడం జరిగిందని అన్నారు, మా భూములు మాకే ఇవ్వాలని భూమి పై హక్కులు కల్పించాలని అనేకసార్లు ఆందోళనలు పోరాటాలు సాగేయని, గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎఫ్ఆర్సి గ్రామసభలో పోడు రైతుల దరఖాస్తుల స్వీకరించి గ్రామసభ ఆమోదించిందని తెలిపారు, భూములు సాగు చేస్తా ఉంటే అడవిలి శాఖ అధికారులు ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో గిరిజన హక్కులను పరిగణలో తీసుకోకుండా అక్రమంగా కేసులు పెట్టి జైలు పంపించే ప్రయత్నాన్ని సరైంది కాదని సిపిఎం బృందం కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి కలిసి కేసులు లేకుండా చూడాలని ఆరెస్టులు అవసరం లేదని తెలిపిన ఎఫ్ఆర్ఓ అతి ఉత్సాహంతో నాయకత్వాన్ని ఫారెస్ట్ కార్యాలయంలో ఉంచి తన సిబ్బందితో కారేపల్లి సిపిఎం మండల కార్యాలయంలో జరుగుతున్న గిరిజన సంఘం సమావేశంపై దాడి చేయటం సరైనది కాదని అలాంటి అధికారిపై మరియు అటవీ సిబ్బందిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి మాణిక్యారం ఎర్రబోడు భూ సమస్య పరిష్కరించి పోడు గిరిజన రైతులకు న్యాయం చేయాలని కోరారు, పోడు రైతుల జోలికి తిరిగి వెళితే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని వారు హెచ్చరించారు, విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా ఇన్చార్జి కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాచర్ల భారతి భూక్యా వీరభద్రం ,బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు వై విక్రమ్ పాల్గొన్నారు.

## ఇకపై సింగపూర్ నుంచి యూపీఐ ద్వారా రెమిటెన్స్ చెల్లింపులు




**దిల్లీ (జనం సాక్షి)**

సింగపూర్‌లో ఉంటున్న భారతీయులు ఇకపై యూపీఐ బ్యాంకింగ్ యాప్‌ల ద్వారా నేరుగా తమ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయొచ్చని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గురువారం ఒక ప్రకటనలో వెల్లడించింది. భీమ్, ఫోన్‌పే, పేటీఎం యూజర్లతోపాటు ఎస్‌బీఐ, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, డీబీఎస్ బ్యాంకుల ఖాతాదారులు రెమిటెన్స్ (విదేశంలో ఉంటున్న వారు స్వదేశంలోని తమ కుటుంబ సభ్యులకు పంపే నగదు) చెల్లింపులు చేయొచ్చు. త్వరలో మరిన్ని బ్యాంకింగ్ యాప్‌లలో ఈ సర్వీస్ అందుబాటులోకి తీసుకొస్తామని ఎన్‌పీసీఐ తెలిపింది. "నూతనంగా తీసుకొచ్చిన ఈ విధానంతో సింగపూర్‌లోని భారతీయులు క్షణాల్లో తమ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయొచ్చు. ఇది పూర్తిగా సురక్షితమైన విధానం. లావాదేవీల రుసుము కూడా తక్కువే. 365 రోజుల్లో ఎప్పుడైనా డబ్బు పంపొచ్చు" అని ఎన్‌పీసీఐ పేర్కొంది. దేశీయంగా రూపొందించిన యూపీఐ పద్ధతిలో ఇతర దేశాలకు డిజిటల్ లావాదేవీలు నిర్వహించడం భారత ఆర్థిక వ్యవస్థ పరిధిని మరింత విస్తరింపచేస్తుందని ఎన్‌పీసీఐ ఆశాభావం వ్యక్తంచేసింది. భారత్-సింగపూర్‌ల మధ్య డిజిటల్ లావాదేవీలు సులభతరం చేసే అనుసంధాన ప్రక్రియను గతేడాది ఫిబ్రవరిలో ఇరు దేశాల ప్రధానులు ప్రారంభించారు. ఇందులో భాగంగా మన దేశానికి చెందిన యూపీఐ, సింగపూర్‌కు చెందిన పేనౌలను అనుసంధానించారు. తొలి విడతలో కేవలం వాణిజ్యపరమైన లావాదేవీలకు మాత్రమే అనుమతి ఉండేది. తాజాగా సాధారణ ఖాతాలకు నగదు బదిలీ చేసేందుకు అనుమతించారు. ప్రస్తుతం ఒక రోజులో రూ. 60 వేల నగదు (వెయ్యి సింగపూర్ డాలర్లు) పంపొచ్చు. యూపీఐ ద్వారా సింగపూర్‌లో ఉన్న వారికి నగదు పంపాలంటే.. పేనౌకు అనుసంధానించిన ఫోన్ నంబర్ ఎంటర్ చేసి డబ్బు పంపొచ్చు. అలాగే, సింగపూర్ నుంచి భారత్‌కు బదిలీ చేయాలంటే.. పేనౌ యాప్‌లో యూపీఐ ఐడీ టైప్ చేసి బదిలీ చేయొచ్చు.

## లాభాలతో ముగిసిన స్టాక్‌మార్కెట్లు




**ముంబయి (జనం సాక్షి):**

దేశీయ స్టాక్‌మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ సానుకూల అంశాలతో ఇవాళ ఉదయం లాభాలతో మొదలైన సూచీలు ఆద్యంతం లాభాల్లోనే కొనసాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 71,991.97 గరిష్ఠాన్ని తాకింది. చివరికి 63.47 పాయింట్ల లాభంతో 71,721 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా 28.50 పాయింట్లు లాభపడి 21,647.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.03గా ఉంది. హీరోమోటో కార్ప్, బజాజ్ ఆటో, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, భారత్ పెట్రోలియం షేర్లు లాభపడగా.. పాలీక్యాబ్ ఇండియా, ఆస్ట్రాజెనికా ఫార్మా, ఫొయెనిక్స్ మిల్స్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాలబాటపట్టాయి. మరోవైపు ఇవాళ మధ్యాహ్నం ప్రారంభమైన ఐరోపా మార్కెట్లలో... డీఏఎక్స్, సీఏసీ సహా ప్రధాన సూచీలన్నీ లాభాల్లోనే కొనసాగుతున్నాయి. బిట్‌కాయిన్ ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్ల)కు అమెరికా అనుమతిచ్చిన నేపథ్యంలో కాయిన్ విలువ 1.32 శాతం లాభపడి 46,346 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## జీపీటీ స్టోర్ ప్రారంభం..
### అందుబాటులోకి నచ్చిన ఎఐ చాట్‌బాట్..!




ప్రముఖ కృత్రిమ మేధ సంస్థ ఓపెన్‌ఏఐ బుధవారం జీపీటీ స్టోర్‌ను ప్రారంభించింది. వివిధ అవసరాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఏఐ చాట్‌బాట్‌లు దీంట్లో అందుబాటులో ఉన్నాయి. డబ్బులు చెల్లించిన సబ్‌స్క్రైబర్లు మాత్రమే దీన్ని ఉపయోగించుకోవచ్చు. బాట్‌ను సృష్టించిన వారు వాటిని స్టోర్‌లో ఉంచి డబ్బు ఆర్జించొచ్చు. ఇది యాప్‌స్టోర్ తరహాలోనే పనిచేస్తుంది. ఆదరణను బట్టి అవి యూజర్లకు వరుసక్రమంలో కనిపిస్తాయి. ఇప్పటి వరకు 30 లక్షల చాట్‌బాట్‌లను యూజర్లు సృష్టించారని ఓపెన్‌ఏఐ తెలిపింది. వీటిలో ఎన్ని స్టోర్‌లో అందుబాటులో ఉన్నాయో వెల్లడించలేదు. ఆదాయ మార్గాలను పెంచుకోవడంలో భాగంగానే ఓపెన్‌ఏఐ ఈ జీపీటీ స్టోర్‌ను ప్రారంభించింది. ఆగస్టులో కార్పొరేట్ అవసరాల కోసం ప్రత్యేక చాట్‌జీపీటీ వెర్షన్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తాజాగా చిన్న కంపెనీల కోసం నెలకు 25 డాలర్లతో మరో ప్రత్యేక వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. గత ఏడాది నవంబర్ లోనే జీపీటీ స్టోర్‌ను తీసుకురానున్నట్లు ఓపెన్‌ఏఐ ప్రకటించింది. కానీ, సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ తొలగింపు వివాదం కావటంతో ఆలస్యమైంది. ఇక నుంచి వారానికో కొత్త తరహా జీపీటీని తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు తెలిపింది.

## జనవరి 31 నుంచి బడ్జెట్ సమావేశాలు..



**దిల్లీ జనం సాక్షి:**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 9 వరకు ఈ సమావేశాలను నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు గురువారం వెల్లడించాయి. తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సభలో ప్రవేశపెడతారు. ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చే చివరి పద్దు ఇది. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఈసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. అంటే కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకు చేయాల్సిన ఖర్చులకు పార్లమెంట్ ఆమోదం తీసుకోవడమే. బ్రిటీష్ కాలం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఈసారి ఆకర్షణీయమైన ప్రకటనలు, విధానపరంగా కీలకమైన మార్పులు ఉండకపోవచ్చని ఇప్పటికే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంకేతాలిచ్చారు.

### ఈ ఆరు దేశాల పాస్‌పోర్టులు అత్యంత శక్తిమంతమైనవి.. భారత్ స్థానం ఎక్కడంటే?

అయితే, ఎన్నికల ముందు మహిళా రైతులకు కేంద్రం ఈ బడ్జెట్ సమావేశాల్లో శుభవార్త చెప్పే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. వీరికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ ఖఱఙఱుఅ ూఋఎఝఱఅ చీఱసష్ట్రఱ%) మొత్తాన్ని రెట్టింపు చేసే ప్రతిపాదనలు ఉండొచ్చు. ఇటీవల శీతాకాల సమావేశాల్లో దుండగులు రంగుల పొగతో సృష్టించిన అలజడి పార్లమెంట్ భద్రతపై ఆందోళనలు రేపిన విషయం తెలిసిందే. దీంతో ఈ సారి భద్రతను కట్టుదిట్టం చేశారు.




## జియో ఆఫర్..
### ఈ రెండు ప్లాన్లపై అదనపు డేటా..

**దిల్లీ జనం సాక్షి:**

ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ జియో ఇటీవల అదనపు డేటా ఆఫర్లను తీసుకొచ్చింది. ఇప్పటికే అందుబాటులో ఉన్న రెండు ప్రీపెయిడ్ ప్లాన్లకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. జియో అందిస్తున్న రూ.399 ప్రీపెయిడ్ ప్లాన్ రీఛార్జితో 28 రోజుల వ్యాలిడిటీతో అపరిమిత వాయిస్‌కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. రోజుకు 3 జీబీ చొప్పున మొత్తం 84 జీబీ డేటా వస్తుంది. ఈ ప్లాన్‌ను ఎంచుకునేవారికి తాజా ఆఫర్‌లో భాగంగా అదనంగా 6జీబీ డేటా పొందొచ్చు. జియో మరో ప్లాన్ రూ.219 రీఛార్జితో 14 రోజుల వ్యాలిడిటీతో అపరిమిత వాయిస్‌కాల్స్, 100 ఎస్సెమ్మెస్‌లతో పాటు రోజుకు 3జీబీ డేటా లభిస్తుంది. తాజా ఆఫర్‌లో భాగంగా ఈ ప్లాన్‌తో 2జీబీ డేటా అదనంగా పొందొచ్చు.

## 'జమిలి ఎన్నికల'తో ఏకీభవించడం లేదు..!



**కోల్‌కతా (జనం సాక్షి):**


లోక్‌సభ, అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలకు ఉద్దేశించిన 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' భావనతో ఏకీభవించడం లేదని పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. జమిలి ఎన్నికలపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రామ్‌నాథ్ కోవింద్ కమిటీకి ఈమేరకు లేఖ రాశారు. ఈ తరహా విధానం భారత రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ముసుగులో నియంతృత్వాన్ని అనుమతించే వ్యవస్థగా మారుతుందన్నారు. "నేను నిరంకుశత్వానికి వ్యతిరేకం. అందుకే జమిలి ఎన్నికలకూ దూరం" అని మమత పేర్కొన్నారు. "జమిలి ఎన్నికల విషయంలో మీ సూత్రీకరణ, ప్రతిపాదనలతో విభేదిస్తున్నాం. ఈ కాన్సెప్ట్ స్పష్టంగా లేదు. భారత రాజ్యాంగం 'ఒకే దేశం- ఒకే ప్రభుత్వం' అనే భావనను అనుసరించడం లేదు. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ కారణాల వల్ల తమ ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేయకపోవచ్చు. గత 50 ఏళ్లలో లోక్‌సభ అనేకసార్లు ముందస్తుగా రద్దయ్యింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఎన్నికలు నిర్వహించడమే మార్గం. కేవలం ఏకకాలంలో ఎన్నికల కోసమే ముందస్తుకు వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒత్తిడి చేయరాదు. ఇలా చేస్తే.. ఐదేళ్ల పాలన విషయంలో ఓటర్ల ఎన్నికల విశ్వాసాన్ని ప్రాథమికంగా ఉల్లంఘించడమే అవుతుంది" అని మమతా పేర్కొన్నారు.

### జమిలి ఎన్నికలపై.. 5000 సూచనలు

'ఒకే దేశం- ఒకే ఎన్నిక' కోసం గతేడాది సెప్టెంబరులో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల ఆరు జాతీయ, 33 ప్రాంతీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది. ప్రజల నుంచీ సలహాలు, సూచనలను ఆహ్వానించింది. ఇప్పటివరకు 5వేలకు పైగా ఈ-మెయిళ్లు వచ్చినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## జాతీయం అంతర్జాతీయం

## అఫ్గానిస్థాన్‌లో భూకంపం..
### దిల్లీని తాకిన ప్రకంపనలు




అఫ్గానిస్థాన్‌లో గురువారం మధ్యాహ్నం భూకంపం వచ్చింది. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.1గా నమోదైంది. ఈ విషయాన్ని 'జాతీయ భూకంప అధ్యయన కేంద్రం' వెల్లడించింది. ఆస్తి, ప్రాణ నష్ట వివరాలు తెలియరాలేదు. దక్షిణాసియాలోని ముఖ్యదేశాల్లో దీని ప్రభావం కనిపించింది. దిల్లీ చుట్టుపక్కల ప్రాంతాల్లో గురువారం భూప్రకంపనలు వచ్చాయి. దీంతోపాటు జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లా, దక్షిణ పీర్ పంజాల్ ప్రాంతం, పాకిస్థాన్‌లోని లాహోర్‌లో కూడా దీని తీవ్రత కనిపించింది. నిన్న కూడా అఫ్గానిస్థాన్‌లో 4.1 తీవ్రతతో భూమి కంపించింది.

మైగ్రేన్ బాధితుల దృష్టి సంబంధ ఇబ్బందులకు కారణమిదే..!


సాధారణంగా భూకంపాలు ఆసియా ఖండంలో అధికంగా వస్తుంటాయి. అందులోనూ భారత్‌లోని జమ్మూ కశ్మీర్, పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, తజకిస్థాన్‌లు హింద్ కుష్ హిమాలయాన్ జోన్‌కు చుట్టుపక్కల వీటి కేంద్రాలు ఉంటాయి. ప్రపంచంలోనే అత్యధిక భూకంపాలు నమోదయ్యే జోన్ల జాబితాలో ఇది కూడా ఒకటి. భారత ఉపఖండ భూఫలకం యూరేషియా ఫలకంతో ఢీకొనడమే దీనికి ప్రధాన కారణం.




## మాజీ సీఎం మెహబూబా ముఫ్తీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

**అనంతనాగ్ జనం సాక్షి:**

జమ్మూకశ్మీర్‌లోని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీకి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న వాహనం అనంత్‌నాగ్ జిల్లాలో ప్రమాదానికి గురైంది. ఖనాబాల్‌లో అగ్నిప్రమాద బాధితుల్ని పరామర్శించేందుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ముఫ్తీ వాహనాన్ని మరో కారు ఢీకొట్టడంతో భద్రతా అధికారి గాయపడ్డారు. కారు ముందు భాగం ధ్వంసమైంది. ఈ ఘటనలో ముఫ్తీ సురక్షితంగా బయటపడ్డారు. కారు ప్రమాదానికి గురైనట్లు ఆమె కుమార్తె ఇల్తిజా ముఫ్తీ వెల్లడించారు. భగవంతుడి దయవల్ల తన తల్లికి ఏమీ కాలేదని.. భద్రతా సిబ్బంది స్వల్ప గాయాలతో బయటపడ్డారని పేర్కొన్నారు.



## రామ మందిర ప్రారంభానికి ఆడ్వాణీ వస్తారు: వీహెచ్‌పీ

**దిల్లీ జనం సాక్షి:**

అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవానికి భాజపా కురువృద్ధుడు ఎల్‌కే ఆడ్వాణీ హాజరవుతారని విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) వెల్లడించింది. మురళీ మనోహర్ జోషి హాజరవుతారో, లేదో అనే అంశంపై మాత్రం స్పష్టత లేదని వీహెచ్‌పీ అంతర్జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఆలోక్ కుమార్ గురువారం తెలిపారు. "జనవరి 22న రామ మందిరం ప్రారంభోత్సవానికి ఆడ్వాణీ జీ హాజరవుతానని చెప్పారు. అవసరమైతే.. ఆయన కోసం మేం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తాం. జోషీ కూడా రామ మందిరం ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రయత్నిస్తానన్నారు" అని తెలిపారు. అయోధ్య రామమందిరం ఉద్యమానికి ఊపిరులూది ఉప్పెనలా మార్చిన ఎల్‌కే ఆడ్వాణీ, మురళీ మనోహర్ జోషిలు రామ మందిర కార్యక్రమానికి హాజరు కావడం లేదంటూ గతంలో వార్తలు వచ్చాయి. "ఆడ్వాణీ, జోషీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారిద్దరినీ రామాలయ ప్రారంభ కార్యక్రమానికి హాజరుకావద్దని విజ్ఞప్తి చేశాం. మా వినతిని వారిద్దరూ అంగీకరించారు" అని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ డిసెంబర్ 18న మీడియాకు వెల్లడించగా.. దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో డిసెంబర్ 20న ఆలోక్ కుమార్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అయోధ్య రామమందిరంలో రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆహ్వానాన్ని అందించారు. ప్రస్తుతం ఎల్‌కే ఆడ్వాణీకి 96 ఏళ్లు కాగా, జోషికి 89 సంవత్సరాలు.

## గల్వాన్ ఘటనతో చైనాకు అది తెలిసొచ్చింది: రాజ్‌నాథ్ సింగ్

**లండన్ (జనం సాక్షి):**

గల్వాన్ లోయలో భారత సైన్యం తెగువ, ధైర్య సాహసాలు చైనా దృక్పథాన్ని పూర్తిగా మార్చేశాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మనం బలమైన శక్తిగా ఎదుగుతున్నామని, గతంలో మాదిరి కళ్లతో బెదిరించే పరిస్థితులు ఇప్పుడు ఏమాత్రం లేవని తెలిపారు. బ్రిటన్ పర్యటనలో భాగంగా లండన్‌లోని ఇండియా హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైనా అధికార పత్రిక గ్లోబల్ టైమ్స్ ఇటీవల భారత్‌పై ప్రచురించిన కథనాన్ని ఆయన ఉటంకించారు. ఆర్థిక, విదేశాంగ విధానాల్లో చోటు చేసుకొన్న మార్పులు మన దేశం ఎదిగేందుకు దోహదపడ్డాయన్నారు. గ్లోబల్ టైమ్స్ కథనంతో దీనిని చైనా కూడా అంగీకరించిందని తెలిపారు. ప్రపంచ దేశాలతో స్నేహాన్నే తాము కోరుకుంటున్నామన్నారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో భారతీయ విద్యార్థులను స్వస్థలాలకు చేర్చేందుకు ప్రధాని మోదీ చేసిన కృషిని రాజ్‌నాథ్ సింగ్ పొగిడారు. సంక్షోభ సమయంలో మోదీ ఇరు దేశాల అధ్యక్షులతో జరిపిన చర్చల కారణంగా యుద్ధానికి కొన్ని గంటల విరామం ప్రకటించారని తెలిపారు. 'ఆపరేషన్ గంగ' పేరిట సుమారు 80 విమానాల్లో ఉక్రెయిన్ నుంచి 22 వేల మంది భారతీయ విద్యార్థులను స్వదేశానికి తీసుకొచ్చినట్లు తెలిపారు.

### రిషి సునాక్‌తో రాజ్‌నాథ్ భేటీ

బుధవారం బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. 22 ఏళ్ల తర్వాత ఆ దేశంలో భారత రక్షణ మంత్రి పర్యటించడం విశేషం. దీనిలో భాగంగా బ్రిటన్ రక్షణ మంత్రి గ్రాంట్ షాప్స్‌తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రక్షణ రంగంలో సహకారంపై చర్చించారు.

## 'క్లీన్ సిటీ'గా ఏడోసారి ఇండోర్..
### టాప్ 10లో తెలుగు రాష్ట్రాల నగరాలు

**దిల్లీ జనం సాక్షి:**

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరం మరోసారి సత్తా చాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలి స్థానం దక్కించుకొంది. 2023 సంవత్సరానికిగానూ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో వరుసగా ఏడోసారి కైవసం చేసుకుంది. ఈ ఏడాది ఇండోర్‌తో పాటు గుజరాత్‌లోని సూరత్ కూడా సంయుక్తంగా తొలి ర్యాంక్ దక్కించుకుంది. నవీ ముంబయి ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన విశాఖపట్నం (4), విజయవాడ(6), తిరుపతి (8), హైదరాబాద్ (9) నగరాలు టాప్-10లో ఉన్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి పాల్గొన్నారు. పరిశుభ్రతలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12.01.2024



## గృహలక్ష్మి లబ్ధిదారులతో ధర్నా చేయడం సరికాదు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి**

**కమ్మర్పల్లి జనవరి 11 (జనంసాక్షి)**

గృహలక్ష్మి లబ్ధిదారులతో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. కమ్మర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో గురువారం రోజున విలేకరుల సమావేశంలో సుంకేట రవి మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు ఐదు లక్షలు చొప్పున ఇస్తామని నమ్మించి రెండుసార్లు అధికారంలోకి వచ్చినది బిఆర్ఎస్ పార్టీ అలాగే బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉండి 10 సంవత్సరాలలో నియోజకవర్గంలో 500 ఇండ్లు మాత్రమే నిర్మించి ప్రజలను మోసం చేసింది బి ఆర్ ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంకు గాని ఎమ్మెల్యే గాని చిత్తశుద్ధి ఉంటే గత పది సంవత్సరాల నుండి ఎందుకు ఇవ్వలేదు లబ్ధిదారులకు సమాధానం చెప్పాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేస్తూ మిగతా గ్యారెంటీలకు అర్హులైన వారి ఎంపిక కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని నిజమైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పేరు మీద ఐదు లక్షల చొప్పున ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి తప్పకుండా ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు అందజేస్తారని అన్నారు.సీనియర్ నాయకులు పాలేపు నర్సయ్య,నిమ్మ రాజేంద్రప్రసాద్,పడిగల ప్రవీణ్, వేముల గంగారెడ్డి, సింగిరెడ్డి శేఖర్,వేములవాడ జగదీష్, ఉట్నూర్ ప్రదీప్, బుచ్చి మల్లయ్య,సుంకెట శీను, నల్ల సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈ చాలన్ల గడువు పొడిగింపు..!

**ఎల్లారెడ్డి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహనాలపై ఉన్న పెండింగ్ చాలాన్లపై రాయితీ బుధవారంతో ముగిసిపోయింది అనుకున్న తరుణం లో వాహనదారులను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ చాలాన్ల పై జనవరి 31 వ తారీకు వరకు గడువు పొడిగించడం జరిగిందని సీఐ శ్రీనివాస్ గురువారం సాయంత్రం పాత్రికేయులకు తెలిపారు ఈ అవకాశాన్ని జారవిడుచుకోకుండా తమ తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చాలాన్లను దగ్గర్లో ఉన్న మీసేవ, గూగుల్ ప్లే, ఫోన్ ప్లే, పేటీఎం, ఆన్లైన్ బ్యాంకింగ్ ద్వారా కట్టుకోవాలని సూచించారు. వాహన దారులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చాలన్లను క్లియర్ చేసుకోవాలని సూచించారు.

# కొత్తపల్లికి మళ్లీ 'క్లీన్‌సిటీ'

**మున్సిపల్‌ను రెండోసారి వరించిన ప్రతిష్టాత్మక అవారడ్డు: కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 11(జనంసాక్షి) :** స్వచ్ఛ సర్వేక్షన్ 2023 భారత దేశంలో అన్ని పట్టణాల్లో పోటీ పడగా దక్షిణ భారతదేశంలో 15,000 లోపు జనాభా గల మున్సిపాలిటీలలో కొత్తపల్లి మున్సిపల్ పట్టణానికి క్లీన్ సిటీ అవార్డు రెండవ సారి రావడం జరిగింది. కొత్తపెల్లి మున్సిపల్ కి దక్షిణ భారతదేశంలో రెండవసారి అవార్డు వచ్చినందుకు మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకరించిన మాజీ మంత్రి గంగుల కమలాకర్, బోయిన్పల్లి వినోద్ కుమార్, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, కమిషనర్ కట్ల వేణుమాధవ్, మున్సిపల్ కౌన్సిలర్లకు, కోఆప్షన్ సభ్యులకు ముఖ్యంగా ఇందుకు సహకరించిన ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రమేశ్ కు కొత్తపల్లి మున్సిపల్ పట్టణ ఆర్పీ లకు ముఖ్యంగా ఈ అవార్డు రావడానికి సహకరించిన పట్టణ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూదక్షిణ భారతదేశంలోనే క్లీన్ సిటీ అవార్డు రెండవసారి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, మనసారా ధన్యవాదాలు తెలియజేస్తూ కొత్తపల్లి మున్సిపల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని తెలియజేశారు.

## దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం విజయానికి తొలి మెట్టు

**కరీంనగర్‌బ్యూరో, జనవరి 11 (జనంసాక్షి) :** హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీలోని కుమ్మరివాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గనీజ్ హై స్కూల్ లో స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకొని వివేకానందుడి జీవితం యువతకు ఆదర్శం అనే అంశంపై వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ దృఢ సంకల్పం ఆత్మవిశ్వాసం విజయానికి తొలిమెట్టు అని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు ఆగకండి, బలమే జీవనం - బలహీనతే మరణం, ఇలాంటి వందల సూక్తులు మనకు ఒక దిక్సూచి లా ఉన్నాయి అనంతరం పోటీల్లో గెలుపొందిన 9 మంది విద్యార్థులకు మెమొంటోలు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వివేకానందుడి పుస్తకం యువత మేలుకో అనే ప్రత్యేక సంచికను బహుమతి గా అందజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు సంపత్ రావు (కుమ్మరివడి), స్వరూప రాణి (గనీజ్), ప్రవీణ్ కుమార్ సార్, సంస్థ సభ్యులు జి. శ్రీధర్ రెడ్డి, కె. వేణు గోపాల్ శర్మ, జె. రమణ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విజ్ఞాన్‌లో ఘనంగా సిల్వర్ జూబ్లీ



**ఎల్లారెడ్డిపేట, జనవరి 11,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సిల్వర్ జూబ్లీ వేడుకలు బుధవారం, గురువారం రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. బుధవారం రాత్రి జరిగిన వేడుకలలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, ఎంపిపి పిల్లి రేణుక, ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యానికి, విద్యార్థులకు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పట్టణాలలో ఉండే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విజ్ఞాన్ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉంటుందని చాలమంది చెప్పడం జరిగిందని, కరస్పాండెంట్ లతీఫ్ విశాలమైన పాఠశాలను నిర్మించి మంచి విద్యను అందించడం అభినందనీయం అన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు పెద్ద పెద్ద అధికారులు, ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో మొట్టమొదటి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విజ్ఞాన్ పాఠశాల అని కొనియాడారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. వేడుకలకు విద్యార్థుల కుటుంబ సభ్యులే కాకుండా, చాలమంది భారీగా తరలివచ్చి కార్యక్రమాలను వీక్షించి పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. జడ్పికోఆప్షన్ సభ్యులు చాంద్ పాష, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట ఎంపిటిసిలు పందిళ్ళ నాగరాణి, ఎలగందుల అనసూయ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బందారి బాల్‌రెడ్డి, కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, డైరెక్టరులు నయిమా, అషూ, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## సంప్రదాయ పద్ధతిలో మొక్కలను పెంచాలి

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** నర్సరీలలో పెంచే మొక్కలను ఫర్టిలైజర్ తో కాకుండా సంప్రదాయ పద్దతిలో పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలని లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వార నిర్వహిస్తున్న నర్సరీని, మహాత్మానగర్ లోని సంపద వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నర్సరీలలోని మొక్కల పెంపకాన్ని ఫెర్టిలైజర్ లతో కాకుండా సంప్రదాయ పద్ధతిలో జీవామృతం వంటి వాటిని వాడాలని సూచించారు. అదే విధంగా మొక్కలను ప్లాస్టిక్ బ్యాగులలో కాకుండా సీడ్ బాల్స్ లా తయారు చేసి పంపిణీ చేయాలని తెలిపారు. అనంతరం నర్సరీలలోని మొక్కలను పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీఓ రవీందర్, ఎంపిఓ కిరణ్ కుమార్, ఏపీఓ లలిత, ఈసి రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో, సేవ కార్యక్రమాల్లో ముందుండాలి

**శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన శ్రీను బాబు**



**మంథని(జనంసాక్షి) :** యువత క్రీడల్లో, సేవ కార్యక్రమాల్లో ముందుండాలని దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శరీర దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని చక్కని ఆట తీరును కనబరచాలన్నారు. క్రికెట్ టోర్నీ విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. నేటి తరం యువత విద్యతో పాటు క్రీడారంగంలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు ఉన్న ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్




**ఎల్లారెడ్డి(జనంసాక్షి):** నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను పట్టుకోవడానికి స్పెషల్ డ్రైవ్ చేస్తున్నామని స్పెషల్ డ్రైవ్ లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తున్నామని గురువారం సాయంత్రం ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు ఆయన మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడపడం నెంబర్ ప్లేట్ ను కొంతమంది ఆకతాయి యువకులు కనిపించకుండా తీసివేస్తున్నారు అలా నెంబర్ ప్లేట్ తీసివేయడం వలన వాహనాలను పట్టుకోవడం ఇబ్బందిగా మారిందని దాని వలన వాహనదారులకే నష్టమని తెలిపారు నంబర్ ప్లేట్ లేకుండా ఏదైనా వాహనాన్ని ఢీ కొట్టి వెళ్లిపోవడంతో ఢీ కొట్టి వెళ్లిపోయిన వాహనాన్ని పట్టుకోవడం ఇబ్బందిగా మారుతుందని ఆయన అన్నారు నంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణిస్తే ఎవరు పట్టుకోలేరని అని కొంతమంది అనుకుంటూంటారు అది తప్పు అని వారు ఎక్కడ ఉన్నా సరే పట్టుకుని తీరతామని హెచ్చరించారు.

## 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు. ప్రధాని మోదీ అబద్ధాలు చెబుతూ సామాన్య ప్రజలకు అన్యాయం చేస్తున్నారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి విమర్శించారు. దీంతోపాటు పలు చోట్ల ఆదివాసీ, అల్ప వర్గాల మీద దాడులు జరుగుతున్నాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలపై జరిగిన దాడులకు న్యాయం జరగడం లేదని ఎద్దేవా చేశారు. అంతేకాదు ప్రశ్నించిన వారి గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇక బ్రిజ్ భూషణ్ విషయంలో ఆధారాలతో సహా తప్పిదాలు జరిగినట్లు ఫిర్యాదులు అందినా కూడా ఇప్పటివరకు అతనిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని శమా అహ్మద్ ప్రశ్నించారు.

## జనవరి 31 నుంచి బడ్జెట్ సమావేశాలు!

ఫిబ్రవరి 1వ తేదీన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సభలో ప్రవేశపెడతారు.ప్రస్తుత ప్రభుత్వం తీసుకొచ్చే చివరి పద్దు ఇది. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రం ఈసారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపె ట్టనుంది. అంటే కొత్త ప్రభుత్వం కొలువు దీరే వరకు చేయాల్సిన ఖర్చులకు పార్లమెం ట్ ఆమోదం తీసుకోవడమే. బ్రిటీష్ కాలం నుంచి ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఈసారి ఆకర్షణీయమైన ప్రకటనలు, విధానపరంగా కీలకమైన మార్పులు ఉండకపోవచ్చని ఇప్పటికే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంకేతాలిచ్చారు. అయితే, ఎన్నికల ముందు మహిళా రైతులకు కేంద్రం ఈ బడ్జెట్ సమావేశాల్లో శుభవార్త చెప్పే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. వీరికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి (ఖఓ ఐతిబజీని ౧ాజీఎజీని ఔతితఫ్త్రతి) మొత్తాన్ని రెట్టింపు చేసే ప్రతిపాదనలు ఉండొచ్చు. ఇటీవల శీతాకాల సమావేశాల్లో దుండగులు రంగుల పొగతో సృష్టించిన అలజడి పార్లమెంట్ భద్రతపై ఆందోళనలు రేపిన విషయం తెలిసిందే. దీంతో ఈ సారి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# టీఎన్జీఓ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :** గురువారం టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోల సంఘం ముద్రించినటువంటి 2024 జిల్లా, తాలూకా క్యాలెండర్ లను వివిధ డిపార్ట్మెంట్లలో ఉద్యోగులకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అట్టి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నటువంటి ప్రతి ఉద్యోగికి 2024 క్యాలెండర్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులతో నాయకులతో మమేకమవుతూ వారి డిపార్ట్మెంట్లో ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. డిపార్ట్మెంట్లో ఉన్న సమస్యలపై దృష్టి సారించి అట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. నేరుగా జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి వారి కార్యవర్గముతో వచ్చి క్యాలెండర్ ను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఉద్యోగులకు తెలియజేస్తూ వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం పట్ల ఉద్యోగులందరూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సబిత, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి నేరెళ్ల కిషన్, అర్బన్ కార్యదర్శి వెలిచాల సుమంతరావు, డిపార్ట్మెంట్ నాయకులు రాధాకృష్ణారెడ్డి, అజయ్, నారాయణ, కిరణ్ కుమార్, జియా నరేందర్, విజయలక్ష్మి , నాగరాజు , ప్రవీణ్ రావు, రాజిరెడ్డి రాధిక, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## అల్ఫోర్స్‌లో ఘనంగా పొంగల్ ప్లే




**కరీంనగర్ బ్యూరో, జనవరి 11 (జనం సాక్షి) :** క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని ప్రత్యేకంగా ధృడ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా నిర్వహించిన పోంగల్ ప్లే కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు పలువురు భారతీయ క్రీడాకారుల గుర్చి గుర్తుచేస్తూ కొనియాడారు. వారు భారతదేశంలో నూతన శకానికి నాంది పలకరాని తెలిపారు. ప్రతి ఒక్కరు వారి ఆటశైలి నుండి స్ఫూర్తి తీసుకొని ఘనవిజయాలవైపు పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు తప్పనిసరిగా వివిధ క్రీడాంశాల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనలా ప్రోత్సాహకం అందించి నాణ్యతమైన శిక్షణ అందించాలని తద్వారా పాల్గొనే ప్రతి పోటీలలో విజయాన్ని చాలా సునాయాసంగా సాధించవచ్చునని తెలిపారు. విద్యార్థులు కూడా క్రీడల్లో ఆసక్తిని ప్రదర్శించి వారికి నచ్చిన క్రీడను ఎంపిక చేసుకొని నైపుణ్యాన్ని సాధించి ఘనవిజయం సాధించాలని సూచించారు. ఉత్సహాన్ని నింపడానికై నేడు పాఠశాలలో వివిధ క్రీడ పోటీలను నిర్వహించడం జరిగినదని విద్యార్థులకు ఫుట్బాల్, టేబుల్ టెన్నిస్, ఖో-ఖో, చెస్, క్యారమ్స్, షటిల్, వాలీబాల్, త్రోబాల్ టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగినదని తెలిపారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కేరళ హై స్కూల్లో ముగ్గుల పోటీలు

**రుద్రంగి జనవరి 11 (జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో గురువారం స్థానిక కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రకరకాల రంగులతో ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసినట్లు కరస్పాండెంట్ బాబు నెంబర్ తెలిపారు. విద్యార్థులు వేసిన ముగ్గులు చూపర్లను ఆకర్షించాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ లతిక ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో అక్రమ కట్టడం కూల్చివేత


**అక్రమ కట్టడం కూల్చివేయడంతో దీక్ష విరమణ**



**జమ్మికుంట(జనంసాక్షి):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 6వ వార్డులోని సర్వే నెంబర్ 688 గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణం చేపట్టాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కు చెందిన అక్రమ నిర్మాణాన్ని జమ్మికుంట మున్సిపల్ అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఓవైపు స్థానిక గాంధీ చౌక్ వద్ద తూడి రవిచందర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తుండగానే మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాన్ని కూల్చివేయడంతో రవిచందర్ రెడ్డి ఆమరణ నిరాహార దీక్ష విరమించారు.

## ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు రెండవ విడత సాగునీటి విడుదల

**జుక్కల్(జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని నిజాంసాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయకట్టు రైతులకు రబీ పంటలకు సాగు చేసేందుకు కోసం గురువారం ప్రాజెక్టు ద్వారా నీటి విడుదల చేశారు. ప్రాజెక్ట్ ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువ ద్వారా విడుదల చేస్తున్నామని ప్రాజెక్టు ఏఈ శివప్రసాద్ తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు కాగా1401.97 అడుగుల నీరు నిల్వ ఉందని తెలిపారు. 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 13.646 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు.



# ఎడపల్లి ఎంపీపీపై అవిశ్వాసం ?

- వైస్ ఎంపీపీపై కూడా..
- సంక్రాంతి తర్వాత ముహూర్తం

**ఎడపల్లి(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రాజకీయ ప్రక్షాళనకు ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే బోధన్ నియోజకవర్గంలో అక్రమార్కుల భరతం పట్టే విధంగా మొరం, ఇసుక దందాలకు పూర్తిగా చెక్ పెట్టే విధంగా అధికారులకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా బోధన్ నియోజకవర్గంలో విధులు నిర్వహించే అధికారులు అవినీతికి దూరంగా ఉండాలని అటు పోలీసు ఇటు రెవెన్యూ అధికారులకు హుకుం జారీ చేశారు. ఇక రాజకీయ పరంగా సైతం ప్రక్షాళన చేసేందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తనదైన ముద్ర వేసుకొనే విధంగా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇతర ఏ పార్టీకీ చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బాహాటంగా కాంగ్రెస్ కార్యకర్తలకు చెప్పిన విషయం తెలిసిందే. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడిచి గులాబీ పార్టీలో చేరిన నాయకులపై చర్యలు తీసుకునే చర్యలో భాగంగా ప్రస్తుతం పదవులు అనుభవిస్తున్న గత ప్రభుత్వ ప్రజా నాయకులకు పదవులు పోగొట్టి వారి మతులు పోగొట్టే విధంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం. ఇందుకు ఎడపల్లి మండలానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ నాయకులు పథకాన్ని రచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గెలిచిన వెంటనే ఎడపల్లి మండలంలోని కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు కొంతమంది ఎంపీటీసీలు సైతం ఆయనను కలిసేందుకు హైదరాబాదు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎడపల్లి మండలంకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ పై గుర్రుతో ఉన్నట్లు సమాచారం. గతంలో కాంగ్రెస్ కండువా నుండి గెలిచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎంపీపీపై అవిశ్వాసం పెట్టేందుకు గతంలో ఆయన చేసిన పార్టీ ఫిరాయింపే ప్రధాన కారణమని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు. అయితే ఇప్పటికే ఎడపల్లి మండలానికి చెందిన ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఎంపీపీపై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఎంపీపీపై అవిశ్వాసం నెగ్గెందుకు కావలసిన మ్యాజిక్ ఫిగర్ ఎంపీటీసీల మద్దతు కూడగట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ఎంపీపీతో పాటు ఎడపల్లి వైస్ ఎంపీపీపై సైతం అవిశ్వాస తీర్మానం ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. సంక్రాంతి పండుగ తర్వాత ఎడపల్లి ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై అవిశ్వాస నోటీసును ఆర్డీవోకు ఇచ్చే విధంగా ప్రణాళికలను రూపొందించినట్లు ఇందుకు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సైతం ఆమోదముద్ర వేసినట్లు కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ఇదే అంశం గురువారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం విశేషం.

# ఆట

# విరాట్‌ను రెచ్చగొట్టొద్దు

## పొట్టి కప్‌లోనూ రోహిత్ దూకుడు చూస్తాం!

విరాట్ కోహ్లీ విషయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు మాజీ స్పిన్నర్ కీలక సూచనలు.. పొట్టి కప్‌లోనూ హిట్‌మ్యాన్ నుంచి దూకుడైన ఆటతీరు వస్తుందన్న మాజీ సెలక్టర్.. భారత స్టార్లను ఎలా కట్టడి చేయాలో తెలుసని చెప్పిన అఫ్గాన్ కోచ్.. ఇలాంటి క్రికెట్ విశేషాలు మీ కోసం.. జనవరి 25 నుంచి భారత్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ సందర్భంగా ఇంగ్లాండ్ ఆటగాళ్లకు ఆ దేశ మాజీ స్పిన్నర్ గ్రేమ్ స్వాన్ కీలక సూచనలు చేశాడు. ఎవరితోనైనా స్లెడ్జింగ్ చేసినా ఫర్వాలేదు కానీ.. విరాట్ జోలికి మాత్రం వెళ్లొద్దని పేర్కొన్నాడు. 2012 పర్యటనలో సిరీస్‌ను ఇంగ్లాండ్ 2-1 తేడాతో భారత్‌పై గెలిచినప్పటికీ విరాట్ విధ్వంసం సృష్టించాడని స్వాన్ తెలిపాడు. "విరాట్‌ను ఒక్క మాట అనొద్దు. అప్పట్లో మా బౌలర్ స్టీఫెన్ ఫిన్ బౌలింగ్‌లో అద్భుతమైన బౌండరీలు కొట్టాడు. దీంతో ఫిన్ తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వ్యాఖ్యలు చేశాడు. కాసేపటికే తన పొరపాటు ఏంటనేది అతడికి తెలిసింది. విరాట్ పులిలా విరుచుకుపడ్డాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఫిన్ భారీగా పరుగులు సమర్పించాడు" అని స్వాన్ తెలిపాడు.రోహిత్ శర్మ దూకుడైన ఆటతీరుతో జట్టులో ఉత్సాహం తెప్పిస్తాడని భారత మాజీ సెలక్టర్ సబా కరీం తెలిపాడు. ప్రస్తుతం అఫ్గాన్‌తో టీ20 సిరీస్ ఆడేందుకు సిద్ధమైన రోహిత్.. వచ్చే పొట్టి కప్‌లోనూ దూకుడుగా ఉంటాడని కరీం తెలిపాడు. "రోహిత్ ఇప్పుడు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల వన్డే ప్రపంచ కప్‌లో అతడి ప్రదర్శనను చూశాం. ఫిట్‌నెస్‌పరంగానూ బాగానే ఉన్నాడు. అందుకే భారత సెలక్టర్లు రోహిత్‌కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించేందుకు మొగ్గు చూపారు. సారథిగా, బ్యాటర్‌గా జట్టులో సమతూకం తెస్తాడనే నమ్మకం ఉంది" అని మాజీ సెలక్టర్ వెల్లడించాడు.భారత్ - అఫ్గానిస్థాన్ మధ్య జరగనున్న తొలి టీ20 మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడటం లేదు. రషీద్ ఖాన్ కూడా ఈ సిరీస్ నుంచి దూరమైన సంగతి తెలిసిందే. టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్‌తోపాటు ఇతర బ్యాటర్లను ఎలా అడ్డుకోవాలనేది తమకు తెలుసనని అఫ్గాన్ కోచ్ జొనాథన్ ట్రాట్ వ్యాఖ్యానించాడు. "భారత్ అన్ని విభాగాల్లోనూ బలంగా ఉంటుంది. మా ప్లేయర్లు ఐపీఎల్‌లో చాలా మ్యాచ్‌లు ఇక్కడివారితో కలిసి ఆడారు. ఈ మైదానాల్లో ఆడిన అనుభవం ఉంది. టీమ్‌ఇండియాను కట్టడి చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తాం" అని ట్రాట్ తెలిపాడు.



## విరాట్ నాకు బావ

'చిలసౌ' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైన హీరోయిన్ 'రుహానీ శర్మ'. హిట్, డర్టీ హరి, 101 జిల్లాల అందగాడు, హర్-చాప్టర్1 సినిమాలతో తెలుగు అభిమానులకు దగ్గరయ్యారు. రుహానీ తెలుగులోనే కాకుండా తమిళ్, హిందీ భాషల్లోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా విక్టరీ వెంకటేశ్ 'సైంధవ్' సినిమాలో రుహానీ శర్మ కీలక పాత్ర చేశారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది. అయితే తాజాగా ఓ షాప్ ఓపెనింగ్ కోసం వచ్చిన రుహానీ.. సైంధవ్ సినిమా సహా తన పర్సనల్ విషయాలను పంచుకున్నారు. ఇంటర్వ్యూలో భాగంగా యాంకర్ మాట్లాడుతూ.. అనుష్క శర్మ మీకు సిస్టర్ అవుతుంది, విరాట్ కోహ్లీ బావ అవుతాడు? కదా అని రుహానీ శర్మను ప్రశ్నించారు. 'నిజమే, ఇది టాప్ సీక్రెట్. నా పర్సనల్ విషయాలను ఎప్పుడు నేను చెప్పలేదు. ఈ విషయం మీకు ఎలా తెలిసింది?. మీరు అడిగారు కాబట్టి చెబుతున్నా. అనుష్క శర్మ నాకు సిస్టర్ అవుతుంది. విరాట్ కోహ్లీ బావ అవుతారు. విరాట్ నాతో చాలా బాగుంటారు. ఇద్దరూ అందరితో బాగుంటారు. వాళ్లిద్దరూ చాలా సింపుల్‌గా ఉంటారు. అది నాకు బాగా నచ్చుతుంది' అని రుహానీ శర్మ జవాబిచ్చారు. సైంధవ్ సినిమా గురించి మాట్లాడుతూ 'నేను చిన్నప్పటినుంచి వెంకీ సర్ సినిమాలు చూస్తూ పెరిగాను. సైంధవ్ సినిమాలో నటించాక ఆయనకు ఇంకా పెద్ద ఫ్యాన్ అయ్యాను. వెంకటేష్ గారితో సినిమా చేయడం సంతోషంగా ఉంది. చిన్నప్పటి నుంచి నాకు డాక్టర్ అవ్వాలనే కోరిక ఉండేది. అయితే సినిమాల్లోకి రావడంతో అది కుదరలేదు. ఇప్పుడు సైంధవ్‌లో డాక్టర్ పాత్ర పోషించడం సంతోషంగా ఉంది' అని రుహానీ శర్మ చెప్పారు.



## అత్యాచారం ఆరోపణలతో సందీప్ లామిచానేకు 8ఏళ్ల జైలు శిక్ష

నేపాల్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, ఐపీఎల్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో భాగమైన సందీప్ లామిచానే పై అత్యాచారం ఆరోపణలపై జిల్లా కోర్టు బుధవారం 8 సంవత్సరాల జైలు శిక్ష, 3 లక్షల నేపాల్ రూపాయల జరిమానా విధించింది. సింగిల్ బెంచ్‌లో ఉన్న న్యాయమూర్తి శిశిర్ రాజ్ ధాకల్ సందీప్ లామిచానేకు శిక్ష విధించారు. అతడికి మొత్తం రూ.3 లక్షల జరిమానా విధించగా, అందులో క్రికెటర్ బాధిత మహిళకు రూ.2 లక్షల పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. అత్యాచార బాధితురాలు మొదట ఏస్ బౌలర్‌పై ఫిర్యాదు చేసిన 15 నెలల తర్వాత జిల్లా కోర్టు తీర్పు వచ్చింది. విచారణ ప్రారంభమైనప్పుడు, కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడేందుకు లామిచానే వెస్టిండీస్‌లో ఉన్నాడు. అక్టోబరు 6, 2022న త్రిభువన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి ఆయనను అరెస్టు చేశారు. నవంబర్ 4, 2022న, ఖాట్మండు జిల్లా కోర్టు సందీప్ లామిచానేను నిర్బంధ విచారణ తర్వాత సుందరా కేంద్ర కారాగారానికి పంపాలని ఆదేశించింది. ఈ సూచనను లామిచానే హైకోర్టులో సవాలు చేశారు. మైనర్‌పై అత్యాచారం చేసిన కేసులో సందీప్ లామిచానే దోషిగా శుక్రవారం ఖాట్మండు కోర్టు నిర్ధారించింది. ఈ ఏడాది జనవరిలో, లామిచాన్‌ను కోర్టు విడుదల చేసింది. ఎందుకంటే, అతను 17 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశాడని గతంలో ఆరోపణలు వచ్చాయి. దాని కోసం అతన్ని అరెస్టు చేశారు. ఖాట్మండులోని ఓ హోటల్ గదిలో క్రికెటర్ మైనర్‌పై కూడా దాడికి పాల్పడ్డాడని పేర్కొన్నారు. 23 ఏళ్ల లామిచాన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానుల ఫాలోయింగ్ ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో కనిపించిన నేపాల్ దేశం నుంచి మొదటి క్రికెటర్‌గా నిలిచాడు. 2018లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున లామిచానే ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. సందీప్ లామిచానే నేపాల్ తరపున 51 %ాణ×, 52 ం%20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను అంతర్జాతీయ స్థాయిలో తన జట్టు కోసం చాలా పెద్ద రికార్డులను సృష్టించాడు.

## దక్షిణాఫ్రికా పర్యటనకు భారత హాకీ జట్టు ఎంపిక

జనవరి 22 నుంచి దక్షిణాఫ్రికాలో జరగనున్న 4 దేశాల టోర్నీకి 26 మంది సభ్యులతో కూడిన భారత జట్టును హాకీ ఇండియా బుధవారం ప్రకటించింది. జూనియర్ స్థాయిలో రాణిస్తున్న యువ ఆటగాళ్లకు కూడా జట్టులో అవకాశం కల్పించారు. పారిస్ ఒలింపిక్స్ సన్నాహకానికి కీలకంగా భావించే ఈ టోర్నీలో టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతక విజేత భారత జట్టు ఫ్రాన్స్, నెదర్లాండ్స్, ఆతిథ్య దక్షిణాఫ్రికాతో తలపడనుంది. దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లే భారత జట్టు కెప్టెన్సీని హర్మన్‌ప్రీత్ సింగ్‌కు అప్పగించారు. ఎఫ్ఐహెచ్ ప్లేయర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును గెలుచుకున్న హార్దిక్ సింగ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. జూనియర్ స్థాయిలో అద్భుత ప్రదర్శన కనబర్చిన యువకుడు అరిజిత్ సింగ్ హుందాల్, బాబీ సింగ్ ధామీ తొలిసారి సీనియర్ స్థాయిలో ఆడనున్నారు. కృష్ణ పాఠక్, పీఆర్ శ్రీజేష్ లతో పాటు గోల్ కీపింగ్ లో పవన్ కు అవకాశం కల్పించారు. గత టోర్నీ నుంచి బ్రేక్‌లో ఉన్న అనుభవజ్ఞుడైన మిడ్‌ఫీల్డర్ మన్‌ప్రీత్ సింగ్ కూడా తిరిగి వచ్చాడు. ఈ పర్యటన గురించి భారత జట్టు ప్రధాన కోచ్ క్రెయిగ్ ఫుల్టన్ మాట్లాడుతూ, 'దక్షిణాఫ్రికా టూర్‌తో ఒలింపిక్ సీజన్‌ను ప్రారంభించడం పట్ల మేం చాలా సంతోషిస్తున్నాం. అక్కడ అత్యుత్తమ జట్లతో ఆడే అవకాశం లభిస్తుంది. మేం ఒక పెద్ద జట్టును ఎంచుకున్నాం. తద్వారా ఆటగాళ్లందరికీ అవకాశం లభిస్తుంది. %ఖీ×ం% ప్రో లీగ్‌కు ముందు, మ్యాచ్ పరిస్థితులలో అందరూ ఆడటం నేను చూడగలను. ఇద్దరు జూనియర్ ఆటగాళ్లను కూడా ఎంపిక చేశారు. భారత జట్టు జనవరి 22, 24 తేదీల్లో ఫ్రాన్స్‌తో (మధ్యాహ్నం 2.30 గంటల నుంచి), దక్షిణాఫ్రికాతో జనవరి 26న నెదర్లాండ్స్‌తో జనవరి 28నఆడనుంది.



**దక్షిణాఫ్రికా పర్యటనకు భారత జట్టు:**

గోల్‌కీపర్లు: పీఆర్ శ్రీజేష్, కృష్ణ పాఠక్, పవన్

డిఫెండర్లు: జర్మన్‌ప్రీత్ సింగ్, జుగ్రాజ్ సింగ్, అమిత్ రోహిదాస్, హర్మన్‌ప్రీత్ సింగ్ (కెప్టెన్), వరుణ్ కుమార్, సుమిత్, సంజయ్, రబీచంద్ర సింగ్ మొయిరంగ్థమ్

మిడ్‌ఫీల్డర్: వివేక్ సాగర్ ప్రసాద్, నీలకంఠ శర్మ, రాజ్‌కుమార్ పాల్, షంషేర్ సింగ్, విష్ణుకాంత్ సింగ్, హార్దిక్ సింగ్, మన్‌ప్రీత్ సింగ్ **ఫార్వర్డ్:** మన్‌దీప్ సింగ్, అభిషేక్, సుఖ్‌జీత్ సింగ్, గుర్జంత్ సింగ్, లలిత్ ఉపాధ్యాయ్, ఆకాష్‌దీప్ సింగ్, అరిజిత్ సింగ్ హుందాల్, బాబీ సింగ్ ధామి.

# జనంసాక్షి సినిమా



## విజువల్ వండర్‌గా హను-మాన్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను-మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను-మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది. ఇందులో డ్రామా, ఎమోషన్స్, విఎఫ్ఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్ట్‌ల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మీ శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు. డబ్బింగ్ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరింది.

## థియేటర్లలో గుంటూరు కారం సందడి

### మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం

ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వడుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్ట్‌లందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లాస్, మాస్, ఫ్యామిలీ లేదా యూత్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించగల, అన్ని వర్గాలలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మాములుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు. ఆయన పాత్ర తీరుని తెలుపుతూ విడుదల చేసిన గ్లింప్స్.. అలాగే టీజర్, ట్రైలర్, పాటలు విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేశాయి. ఈసారి మహేష్ బాబు సరికొత్తగా కనిపిస్తు న్నారు. ఆయన చెప్పే డైలాగ్స్, ఆయన యాటిట్యూడ్, ఆయన ఎనర్జీ అన్నీ కూడా ఇటీవలి కాలంలో ఆయన చేస్తున్న చిత్రాలకు భిన్నంగా సరికొత్తగా ఉన్నాయి.




## కంగువ షూటింగ్ పూర్తి

సూర్య కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'కంగువ'. శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దిశాపటానీ కథానాయిక. బాబీడియోల్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం అప్డేట్‌ను సూర్య అభిమానులతో పంచుకున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 'కంగువ'లో నా చివరి షాట్ పూర్తయింది. ఒక ముగింపు, మరెన్నో గొప్ప ప్రారంభాలకు పునాది వేస్తుంది. వెండితెరపై 'కంగువ'ను చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. గొప్ప దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించిన శివకు నా ధన్యవాదాలు' అని సూర్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూర్య స్టిల్‌ను మేకర్స్ షేర్ చేశారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

## నాసామిరంగా..ఈసారి ఊపేస్తాం

### సంక్రాంతి సినిమాపై నాగార్జున

'తెలుగువారికి సంక్రాంతి అంటే సినిమా పండుగ. ప్రేక్షకులు గతంలో నా సంక్రాంతి సినిమాలను గొప్ప హిట్ చేశారు. ఇప్పుడు 'నా సామిరంగ' చిత్రాన్ని కూడా అదే రీతిలో ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఈ సారి పండుగకు కిష్టయ్య వస్తున్నాడు. 'నా సామిరంగ' అంటూ బాక్సాఫీసును కొట్టబోతున్నాడు' అని నాగార్జున అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'నా సామిరంగ' చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. విజయ్ బిన్నీ దర్శకుడు. ఇప్పటికే ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ 'ఈ సంక్రాంతికి నాలుగు సినిమాలు వస్తున్నాయి. అన్నింటినీ ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాను. నాన్నగారి ఆజ్ఞగా భావించి 'నా సామిరంగ' చిత్రం చేశాను. కీరవాణి అద్భుతమైన పాటలు ఇచ్చారు. మూడు నెలల్లో ఈ సినిమాను పూర్తి చేయడం ఒక రికార్డు' అని తెలిపారు. అల్లరి నరేశ్ మాట్లాడుతూ 'చిన్నతనం నుంచి నేను నాగార్జున గారికి అభిమానిని. ఈలలు వేస్తూ థియేటర్లలో ఆయన సినిమాలు చూశాను. కీరవాణి, చంద్రబోస్ గారు మా టీంకు అండగా నిలిచారు' అని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ 'నాగార్జున గారితో కలసి నటించడం మరచిపోలేని అనుభవం. అక్కినేని అభిమానులందరూ ఈసారి థియేటర్లలో పండుగ చేసుకోవడం ఖాయం' అన్నారు. విజయ్ బిన్నీ మాట్లాడుతూ 'చాలా తక్కువ టైంలో మంచి క్వాలిటీతో సినిమాను పూర్తి చేశాం. నా సాంగ్స్ చూసి దర్శకుడిగా అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి ఉంటాను. యూనిట్‌లో ప్రతి ఒక్కరి సహకారంతో సినిమాను అనుకున్న విధంగా తెరకెక్కించగలిగాను' అన్నారు.

## సుకుమార్‌కు పుష్ప బర్త్‌డే విషెష్

టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. 19ఏళ్ల క్రితం 'ఆర్య' సినిమాతో ఇండస్ట్రీలోకి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే ప్రతిభ కలిగిన దర్శకుడిగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక 2021లో వచ్చిన పుష్ప సినిమాతో ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. రాజమౌళి తర్వాత టాలీవుడ్ సినిమాను జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. ఇదిలావుంటే.. నేడు ఈ లెక్కల మాస్టారు పుట్టినరోజు. ఈరోజు ఆయన 53వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడికి అభిమానులు, సెలెబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాజాగా టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సుకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. హ్యాపి బర్త్‌డే టూ మై జీనియస్ సుక్కు డార్లింగ్ అంటూ బన్నీ రాసుకోచ్చాడు. దీనితో పాటు 'పుష్ప: ది రైజ్' సెట్స్ నుంచి ఒక చిత్రాన్ని పంచుకున్నాడు. ప్రస్తుతం సుకుమార్ పుష్ప సీక్వెల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా వస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన హీరోయిన్ గా నటిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.



జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
12 జనవరి 2024

# ప్రజాసమస్యలపై నిరంతరం గళమెత్తే 'జనంసాక్షి'

- అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం



**ఎల్బీనగర్ జనవరి 11(జనంసాక్షి) :** నిజాన్ని నిర్భయంగా వ్రాసి సమస్యలను పరిష్కరించే దిశగా జనం కోసం జనం సాక్షి పత్రిక పనిచేస్తుందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు. గురువారం నాడు హైదరాబాదులోని బి.యన్ రెడ్డి నగర్ సాగర్ కాంప్లెక్స్ లోని తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జనం సాక్షి దినపత్రిక తయారు చేసిన ఆంగ్ల నూతన సంవత్సరం- 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కు కౌలే జగన్నాథం ముఖ్యఅతిథిగా హాజరై సంఘ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలే జగన్నాథం మాట్లాడుతూ దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉండి పని చేయాలని అన్నారు. పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలిచి ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం కృషి చేస్తాయని ఆయన తెలిపారు. పత్రికలు ప్రజా సమస్యలతో పాటు కుల సంఘాల సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం లో కీలక పాత్ర పోషించాలని కోరారు. జనం సాక్షి పత్రిక ప్రజలకు ఎంతో చేరువైందని పత్రికా రంగంలో నూతన ఉరవడికి శ్రీకారం చూపెట్టి పత్రికలో వస్తున్న కథనాలు అందరిని చదివించేలా కృషి చేస్తున్నాయన్నారు. రానున్న రోజులలో జనం సాక్షి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్మాస్గూడ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కుమారస్వామి, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల ఆవశ్యకత ఎంతో ఉంది

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ఎల్బీనగర్, జనవరి 11 (జనంసాక్షి) :** కాంక్రీట్ జంగల్ గా మారుతున్న పట్టణ ప్రాంతాల్లో పార్కుల ఆవశ్యకత ఎంతో ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం నాడు జల్ పల్లి మునిసిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అర్బన్ ఫారెస్ట్ పార్కును సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతో మాట్లాడారు. సౌకర్యాలపై అరా తీశారు. మంత్రిగా ఉన్నప్పుడు దూరదృష్టితో పార్కులో ఏర్పాటు చేసిన క్రీడా పరికరాలు,వాకింగ్ ట్రాక్ లాంటి వాటిని నేడు నిత్యం వందలాదిమంది ఉపయోగించుకుంటున్నారని అక్కడకు వచ్చిన వారు తెలిపారు. పచ్చని ఆహ్లాదక రమైన వాతావ రణంలో చిన్న పెద్దలు సేద దిరాటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని, ఈ సందర్భంగా వారు సబితమ్మకు ధన్యవా దాలు తెలిపారు. రోజురోజుకు రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్తులో మరింతగా పార్కును విస్తరించటానికి కృషి చేస్తానన్నారు. ఇప్పటికే నియోజకవర్గములోని అర్బన్ పార్కులను ప్రజలకోసం తీర్చిదిద్దినట్లు తెలిపారు. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వెంట మునిసిపల్ చైర్మన్ అబ్దుల్లా సాధి ,నాయకులు యూసుఫ్ పటేల్ ,కౌన్సిలర్ శంషోద్దీన్ నాయకులు ఉన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో జిహెచ్ఎంసికి జాతీయస్థాయి క్లీన్ సిటీ అవార్డు



**హైదరాబాద్, జనవరి 11 (జనంసాక్షి) :** లక్ష జనాభా పైబడిన నగరాల్లో ఆల్ ఇండియా క్లీన్ సిటీ 9వ ర్యాంకు సాధించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షణ్-2023 సంవత్సరానికి గాను ఫైవ్ స్టార్ రేటింగ్ లో అవార్డు జిహెచ్ఎంసి అందుకుంది. ఢిల్లీలో భారత మండపం వేదికగా జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి చేతుల మీదుగా అవార్డు ను జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, శానిటేషన్ అడిషనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ సోమ భరత్, సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్ మంజుల అందుకున్నారు.

**స్వచ్ఛ సర్వేక్షణ్-2023 కింద హైదరాబాద్ నగరానికి 5 అవార్డులు లభించాయి**

1. భారతదేశంలో 9వ క్లీన్ సిటీ
2. భారతదేశంలో 5 స్టార్ రేటింగ్ పొందిన చెత్త రహిత నగరం
3. తెలంగాణలో స్వచ్ఛ నగరం
4. తెలంగాణలో మొదటి 5 స్టార్ రేటింగ్ పొందిన నగరం (జనాభా-లక్ష)
5. వాటర్ం సిటీగా మళ్లీ ధృవీకరించబడింది.

### ప్రతిఏటా జిహెచ్ఎంసికి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

జిహెచ్ఎంసి స్వచ్ఛ సర్వేక్షణ్ కింద 2015 నుండి 2022 వరకు 10 లక్షల జనాభా కంటే ఎక్కువ సిటీ జాబితాలో ర్యాంకింగ్ సాధించింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018 లో గ్రేటర్ హైదరాబాద్ కు బెస్ట్ స్టేట్ క్యాపిటల్ అవార్డు పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కింది. ఇదే సంవత్సరంలో ఓ.డి.ఎఫ్ంం పొందింది. 2019 సంవత్సరంలో జిహెచ్ఎంసి స్వచ్ఛత ఎక్సలెన్సీ అవార్డు ను పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్-2020 లో బెస్ట్ మెగా సిటీ, ఇన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ అవార్డు పొందింది. 2021 సంవత్సరంలో బెస్ట్ సెల్ఫ్ సస్టైనబుల్ మెగా సిటీ అవార్డు ను పొందడం ద్వారా త్రీ స్టార్ హోదాను పొందింది. ఇదే సంవత్సరంలో వాటర్ ప్లస్ సర్టిఫికెట్ ను మినిస్ట్రీ ఆఫ్ అర్బన్ అఫైర్స్, హౌసింగ్ ద్వారా పొందింది. 2022 సంవత్సరం లో గార్బేజ్ ఫ్రీ సిటీ కింద త్రీ స్టార్ హోదా ను పొందింది. తిరిగి ఈ సంవత్సరం కూడా రీ-సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకుంది. జాతీయ స్థాయి లో జిహెచ్ఎంసి కి అవార్డు రావడం మరింత బాధ్యత పెరిగిందని, జాతీయ స్థాయిలో గ్రేటర్ కు అవార్డు దక్కడంలో విశేష కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సంద్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు పాఠశాల దశ నుండి ఏకాగ్రతతో చదవాలి

- సెల్ ఫోను వాడకం తగ్గించి పుస్తకాలు చదవడంపై శ్రద్ధ పెట్టాలి
- 72 మంది విజేతలకు సర్టిఫికెట్, బుక్ మెమొంటో అందజేత
- ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్



**తాండూరు, జనవరి 11 (జనంసాక్షి) :** విద్యార్థులు పాఠశాల దశ నుండి ఏకాగ్రతతో చదువుకోని ఉన్నతశిఖరాలను అదిరోహించాలని ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ పేర్కొన్నారు. శ్రీ రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి జనవరి 12 జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని కళాశాల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గురువారం పట్టణంలో ని విశ్వవేద పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ తాండూర్ కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ శాస్త్రవేత్త పాల్గొని మాట్లాడుతూ దేశంలోయువత లో మార్పు రావాలన్నారు. విద్యార్థులు పాఠశాల దశ నుండి ఏకాగ్రతతో చదివి స్కిల్ డెవలప్మెంట్ ఈ మక్కువ పెంచుకోవాలని సూచించారు. సెల్ ఫోను వాడకం తగ్గించి పుస్తకాలు చదవడం పై శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవ సమితి అధ్యక్షులు బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆలోచించాలి ఇప్పుడు మార్కులు కాదు సమాజంలో మార్పు రావాలన్నారు. దేశానికి కావలసిన మానవ వనరులుగా ఎదగాలన్నారు. స్వామి వివేకానందుని ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలనీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ వేద చిన్నారులు స్వామి వివేకానందుని వేషధారణతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవేధ, కృష్ణవేణి టాలెంట్, ప్రభుత్వ నెంబర్ 2 , తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల్ పెద్దెముల్ , తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల తాండూరు, శ్రీ సరస్వతి శిశు మందిర్, సెయింట్ మేరీ పాఠశాల శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సిద్ధార్థ జూనియర్ కళాశాల లకు చెందిన విద్యార్థుల కు 72 మంది విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధాన శాస్త్రవేత్త సుధాకర్ తో పాటు రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు కమిటీ మెంబర్స్ చేతుల మీదగా అందేశారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి కమిటీ మెంబర్స్ గాజుల బస్వరాజ్, శ్రీనివాస్ రెడ్డి మోహన్ రెడ్డి ప్రోగం కన్వీనర్ కే.వి.ఎం వెంకట్, విశ్వవేదా ప్రిన్సిపల్ వెంకటేష్, డైరెక్టర్స్ గణేష్ కుమార్, సుజాత,మల్లేశం. చంద్రకాంత్ రెడ్డి, వెంకటయ్య, రాములు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- ఓం శ్రీ మాత్రే నమః మహిళా సంఘం రెండవ వార్షికోత్సవంలో పాల్గొన్న ఉప్పల

**ఎల్బీనగర్ జనవరి 11 (జనంసాక్షి) :** నేడు సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట శ్వేతా గార్డెన్లో మంజుల అధ్యక్షతన జరిగిన ఓం శ్రీ మాత్రే నమః మహిళా సంఘం రెండవ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చాలామంది మహిళలు పాల్గొన్నారు. సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ, స్త్రీ లేనిది ప్రపంచమే లేదు మగవాళ్లకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంటున్నారు రాజకీయంలో సామాజికంగా వ్యాపార పరంగా ఉద్యోగ పరంగా పురుషులకు దీటుగా మహిళలు ముందున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మంజుల చకిలంస్వప్న కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా చైతన్యపురి కార్పొరేటర్ నరసింహ యాక్టర్ శ్రీనివాస్ , ఎల్బీ కుమార్ బాలరాజు గుప్తా జయప్రకాష్ రావు పాల్గొన్నారు .



# కరడుగట్టిన దొంగ అరెస్ట్

- 16 లక్షల రూపాయల సొత్తు రికవరీ





**శేరిలింగంపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :** జల్సాలకు అలవాటు పడి దొంగతనాన్ని ప్రవృత్తిగా మార్చుకున్న ఓ కరుడుగట్టిన దొంగను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని గురువారం రిమాండ్ తరలించారు. ఈ మేరకు గురువారం మాదాపూర్ జోన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళానికి చెందిన బబ్బడి అభిలాష్ (27) బ్రతుకు దెరువు నిమిత్తం నగరానికి వచ్చి కెపిహెచ్బి పరిధి శాతవాహన నగర్ లో నివాసం ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో దొంగతనాలకు మియాపూర్, చందానగర్, గచ్చిబౌలి తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 20 దొంగతనాలకు పాల్పడ్డాడు. విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ జోన్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని విచరించగా తాను చేసిన నేరాలను ఒప్పుకోవడం జరిగింది. మియాపూర్, చందానగర్ పీఎస్ ల పరిధిలో ఏడేసి దొంగతనాలు చొప్పున, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో 4, కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలకు పాల్పడినట్టు అభిలాష్ అంగీకరించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అభిలాష్ వద్ద నుండి 29తులాల బంగారు ఆభరణాలు, 3 వందల గ్రాముల వెండి, రెండు ద్విచక్ర వాహనాలను కలిపి మొత్తం 16 లక్షల రూపాయల విలువచేసే సొత్తులు సీజ్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్, మాదాపూర్ ఇన్స్పెక్టర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిపన్నులు సకాలంలో వసూళ్లు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి

- నిర్దేశించి టార్గెట్‌ను అధిగమించాలి
- అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్



**జనగామ బ్యూరో (జనంసాక్షి ):** మున్సిపల్ పరిధిలోని 17.18.19.26.28 వార్డులలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను మున్సిపల్ చైర్పర్సన్ పోకల జమున, ఇంచార్జి కమీషనర్ చంద్రమౌళి లతో కలిసి అదనపు కలెక్టర్ పర్మార్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వార్డులలో కలియతిరి గి , కాలనీ వాసులను పారిశుద్ధ్య పనుల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. విధులకు సమయానికి హాజరు కావాలని, చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేరు వేరు గా చేయాలని సూచించారు. పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలన్నారు. విధులు నిర్వహించు సిబ్బందితో చర్చించి దిశనిర్దేశము చేశారు. వార్డులలో శానిటేషన్ పనులకు సంబందించి ఫిర్యాదుల రిజిష్టరును తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ఇంటి పన్ను వసూళ్ళలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు , వార్డులలో శానిటేషన్ పనులలో ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆయన తెలిపారు. వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వహణను మరోమారు ఆకస్మికంగా తనిఖీ చేస్తానని అదనపు కలెక్టర్ తెలిపారు.మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు

- జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**శేరిలింగంపల్లి, జనవరి 11 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక ప్రత్యేకతను సంతరించుకుందని... నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖామంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వాళిదాసు జగదీశ్వర్ గౌడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినందుకు మంత్రికి వాళిదాసు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శేరిలింగంపల్లి బౌగోళిక నైసర్గిక స్వరూపాన్ని మంత్రికి వివరించారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మరింత ప్రగతిని సాధించడానికి కావలసిన ప్రణాళికను, నిధుల విషయమై జగదీశ్వర్ గౌడ్ ఆయనతో చర్చించారు. అనంతరం శేరిలింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాళిదాసు మాట్లాడుతూ శేరిలింగంపల్లి భౌగోళికంగా, రాజకీయంగా, సామాజిక స్థితిగతులపరంగా ఎంతో ప్రత్యేకతను సంతరించుకుందని, ఇదే సమయంలో నియోజకవర్గ అభివృద్ధి, భవిష్యత్తు కార్యాచరణ పై మంత్రి శ్రీధర్ బాబుతో చర్చించడం జరిగిందన్నారు. ఆయన పూర్తి సానుకూలంగా ఉన్నారని, తప్పకుండా శేర్లింగంపల్లి అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించడంతోపాటు పకడ్బందీ ప్రణాళికను రూపొందించి అభివృద్ధి విషయంలో నియోజకవర్గానికి పెద్దపీట వేస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, జగదీశ్వర్ గౌడ్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందించాలి

- అంగన్వాడీ కేంద్రాలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- అధికారులతో సమీక్ష సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 11 (జనంసాక్షి) :** అంగన్ వాడి కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం అందేలా, ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోని, అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖపై ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులు, గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం నుంచి వచ్చే పౌష్టికాహారాన్ని తప్పకుండా అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు తదితర అంశాలపై కలెక్టర్ గౌతమ్ అధికారులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. దీంతో పాటు జిల్లాలో డే కేర్ సెంటర్ల నిర్వహణ, సెక్టార్ల వారీగా వివరాలు, ఎక్కడైనా కొత్త అంగన్వాడీ కేంద్రాలు అవసరమున్నాయనే వివరాలను జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డితో పాటు సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లను కలెక్టర్ వివరాలను తెలుసుకున్నారు. ఈ విషయంలో అంగన్వాడీ కేంద్రాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని... ప్రతి ఒక్కరికీ అన్ని రకాల సదుపాయాలు అందించేలా చూడాల్సిన బాధ్యత, అధికారులు, అంగన్వాడీ టీచర్లపై ఉందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలు ఎలా నడుస్తున్నాయి, ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను కలెక్టర్ ఆయా సూపర్వైజర్లను ప్రత్యేకంగా అడిగారు. అంగన్వాడీ కేంద్రాల్లో నూనె, పప్పులు, పాలు, కోడిగుడ్లు తదితరాలు ఎంత స్టాక్ ఉంది. బరువు తక్కువ ఉన్న వారి వివరాలతో పాటు బాలామృతం అందచేస్తున్నారా ? అనే వివరాలను అధికారుల ద్వారా కలెక్టర్ గౌతమ్ తెలుసుకున్నారు. ఈ విషయంలో అధికారులు చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సూచించారు. జిల్లాలో మోడల్ అంగన్వాడీ కేంద్రాలు ఇతర కేంద్రాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని... అందుకు అవసరైమన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రాన్ని సూపర్వైజర్లు, సీడీపీవోలు ఎప్పటికప్పుడు అంగన్వాడీ కేంద్రాలకు క్షేత్రస్థాయిలో వెళ్ళి పరిశీలనలు, తనిఖీలు చేపట్టాలని అంగన్వాడీ టీచర్లు విధిగా తమ సమయపాలన పాటించాలని అదే విధంగా రిజిస్ట్రర్లు, ఆన్లైన్లో వివరాలను ఏ రోజుకారోజు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ గౌతమ్ సమీక్ష సమావేశంలో ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా సంక్షేమ అధికారి (డీడబ్ల్యువో) కృష్ణారెడ్డి, జిల్లాలోని ఐసీడీఎస్, సీడీపీవోలు, సూపర్వైజర్లు, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105